అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సోమవారం 15-1-2024
సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 10 సంచిక : 15 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 14 పేజీలు వెల : 6.50

రాహుల్ యాత్ర 2.0 షురూ



మణిపూర్ టు ముంబయి



రాహుల్‌కు జాతీయపతాకం అందజేస్తున్న ఖర్గే

- 15 రాష్ట్రాలు...67 రోజులు...100 లోక్‌సభ స్థానాలు
- హిందీ రాష్ట్రాలపైనే ఫోకస్

ఇంఫాల్ : లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ ప్రారంభమవుతున్న సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించారు. ముందుగా నిర్ణయించినట్టు మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో కాకుండా తౌబాల్ జిల్లాలోని ఓ ప్రయివేటు మైదానం నుంచి యాత్ర ప్రారంభమైంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు. రాజ్యాంగ పీఠికను పరిరక్షించేందుకే యాత్రను చేపట్టినట్లు ఖర్గే చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఓట్లు అడిగేందుకే తప్ప ప్రజల బాధలు తెలుసుకునేందుకు మణిపూర్‌కు రారని ఆయన విమర్శించారు. యాత్ర ప్రారంభానికి ముందు రాహుల్ ఖాంగ్‌జామ్ వార్ మెమోరియల్ వద్ద అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1891లో ఆంగ్లో-మణిపూర్ యుద్ధంలో చనిపోయిన వారి జ్ఞాపకార్థం దీనిని నిర్మించారు. పదిహేను రాష్ట్రాలలో 67 రోజుల పాటు జరిగే ఈ యాత్రలో ఆయన వంద లోక్‌సభ నియోజకవర్గాలను చుట్టివస్తారు. మణిపూర్ నుండి ముంబయి వరకూ 6,713 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా హిందీ రాష్ట్రాల పైనే దృష్టి సారించి ఈ యాత్రను చేపడుతోంది. ఒక్క హిందీ బెల్ట్‌లోనే రాహుల్ 58 లోక్‌సభ స్థానాల్లో పర్యటిస్తారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల మీదుగా ఈ యాత్ర సాగుతుంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ పార్టీ పరాజయాన్ని మూటకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రాల్లో తిరిగి పూర్వ వైభవం ...3లో

మణిపూర్ భారతదేశంలో భాగం కాదా?

- మోడీ, బీజేపీ,ఆర్ఎస్ఎస్ అలా భావిస్తున్నట్టు లేదు...
- ప్రధానిపై రాహుల్, ఖర్గే తీవ్ర విమర్శలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"మణిపూర్‌ను భారతదేశంలో ఒక భాగంగా మోడీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు భావించడం లేదు. అక్కడ కొన్ని నెలలుగా హింసాకాండ చెలరేగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. లక్షలాది మంది ప్రజలు కష్టాలు అనుభవిస్తున్నారు. వారి చేయిపట్టుకొని, కన్నీళ్లు తుడవడానికి ప్రధానమంత్రి మోడీ ఇక్కడకు రాలేదు. బహుశా మోడీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ దృష్టిలో మణిపూర్ భారతదేశంలో భాగం కాదేమో" అని రాహుల్‌గాంధీ సందేహం వ్యక్తం చేశారు. 'మణిపూర్ ప్రజల బాధను అర్థం ...3లో

హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో పరిహారం పెంచండి

- కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ: హిట్ అండ్ రన్ (ఢీ కొట్టి పారిపోవటం) ప్రమాదాల్లో మరణాలు, తీవ్ర గాయాలు జరిగితే పరిహారం మొత్తాన్ని ఏటా పెంచవచ్చో లేదో పరిశీలించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఎనిమిది వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. తదుపరి విచారణను న్యాయస్థానం ఏప్రిల్ 22కి వాయిదా ...13లో

వైద్య కళాశాలల్లో సిబ్బంది కొరత

- ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానంతో బహిర్గతం



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పలు వైద్య కళాశాల్లో తీవ్ర సిబ్బంది కొరత ఉన్నది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానంతో ఈ విషయం వెల్లడైంది. ఫ్యాకల్టీ సభ్యుల 75 శాతం హాజరును నిర్వహించటంలో విఫలమైనందుకు గానూ నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గత నెలలో భారత్‌లోని దాదాపు సగం వైద్య కళాశాలలకు ...13లో



భారీ పెట్టుబడులే లక్ష్యం

దావోస్‌లో అంతర్జాతీయ స్థాయి కంపెనీల సీఈఓలతో భేటీ

- కీలక రంగాల్లో పెట్టుబడులపై సంతకాలు చేసే అవకాశం: మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రానికి భారీఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా తమ దావోస్ పర్యటన సాగుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పెట్టుబడులు పెట్టడానికి ఉన్న ...13లో

హత్యా రాజకీయాలు మానుకోవాలి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

- బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

'గ్రామాలలో పలు సమస్యలు ఎదురవుతూ ఉంటాయని వాటిని శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. హత్యా రాజకీయాలు చేయకూడదు. ఇది ప్రజాస్వామానికే విరుద్ధం. హత్యా రాజకీయాలు మానుకోవాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యర్థి పార్టీలకు ...13లో

'కైట్ ఫెస్టివల్' సందడి



సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన 'కైట్ ఫెస్టివల్' ఆకర్షిస్తోంది. విభిన్న రూపాలుగా తయారు చేసిన పతంగులను ఎగుర వేశారు. పెద్దలు,పిల్లలూ ఆనందంగా తిలకిస్తున్నారు.



(ఫైల్)


ప్రాణాలు తీసిన పతంగులు

- మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడు మృతి
- భవనంపై నుంచి పడి మరో యువకుడు దుర్మరణం

హైదరాబాద్-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో దారుణ ఘటనలు చోటు చేసుకున్నాయి. సంక్రాంతి పండుగ వేళ ఎగుర వేస్తున్న పతంగులతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడు మృతి చెందారు. గాలిపటం ఎగరేస్తూ భవనంపై నుంచి పడి యువకుడు దుర్మరణం చెందాడు. సైన్యంలో సేవలందిస్తున్న కోటేశ్వరరావు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. విధులు ముగించుకొని ఆయన ఇంటికి వెళ్తున్న సమయంలో లంగర్‌హౌస్‌పై వద్ద మెడకు ...13లో









పీఎంఎఫ్‌బీవై గరిష్టస్థాయికి

- 2021-22తో పోలిస్తే

కొత్తగా రుణం పొందిన ప్రాంతం 70 శాతం ఎక్కువ : కేంద్రం గణాంకాలు

న్యూఢిల్లీ : ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) కింద రుణం పొందని రైతుల బీమా చేయబడిన స్థూల పంట విస్తీర్ణం కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నది. ఇది కేంద్రం పంట బీమా పథకానికి పెరుగుతున్న అంగీకారాన్ని సూచిస్తున్నదని కేంద్ర గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ వద్ద అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. రుణాలు పొందని ప్రాంతం (అంటే రైతులు బ్యాంకు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుంచి ఎటువంటి రుణం తీసుకోని స్థూల పంట ప్రాంతం)పీఎంఎఫ్‌బీవై కింద 2022-23 పంట సంవత్సరంలో 180 లక్షల హెక్టార్లకు పెరిగింది. ఇది 2021-22లో 106 లక్షల హెక్టార్లతో పోలిస్తే 70 శాతం ఎక్కువ. వాస్తవానికి 2022-23లో పీఎంఎఫ్‌బీవై కింద మొత్తం బీమా చేయబడిన ప్రాంతంలో బీమా చేయబడిన రుణాలు పొందని ప్రాంతం 36.07 శాతంగా ఉన్నది. ఇది గత ఐదేండ్లలో అత్యధికం. పీఎంఎఫ్‌బీవై కింద మొత్తం బీమా చేయబడిన ప్రాంతంలో రుణం పొందని ప్రాంతం నిష్పత్తి గత ఐదేండ్లలో దాదాపు 24 శాతంగా ఉన్నది. 2021-22లో ఇది 23.93 శాతం, 2020-21లో 24.52 శాతం, 2019-20లో 22.38 శాతం, 2018-19లో 24.3 శాతంగా ఉన్నది.

గత ఐదేండ్లలో బీమా చేయబడిన రుణం పొందని ప్రాంతం పెరగగా.. 2019-20లో 444 లక్షల హెక్టార్ల నుంచి రుణగ్రహీత ప్రాంతం 2020-21లో 354కు, 2021-22లో 336 లక్షల హెక్టార్లకు, 2022-23లో 320 లక్షల హెక్టార్లకు తగ్గుతూ వచ్చింది. 2018-19లో రుణగ్రహీత ప్రాంతం 406 లక్షల హెక్టార్లుగా ఉన్నది.

తైవాన్ ఎన్నికలపై అమెరికా ప్రకటనను ఖండించిన చైనా



బీజింగ్ : తైవాన్ ఎన్నికలపై అమెరికా చేసిన ప్రకటనను చైనా తీవ్రంగా ఖండించింది. తైవాన్ అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డీడీపీ)కి చెందిన లాయ్ చింగ్-టె విజయం సాధించడాన్ని తైవాన్ స్వాతంత్ర్యానికి మొగ్గు చూపిస్తున్నట్లుగా వర్ణిస్తూ శనివారం అమెరికా అభినందనలు తెలిపింది. అమెరికా ప్రకటనపై ఆదివారం చైనా విచారం వ్యక్తం చేసింది. తైవాన్ ఎప్పటికీ చైనాలో అంతర్భాగమేనని స్పష్టం చేసింది. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 'అమెరికా ప్రకటన తైవాన్‌లోని వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాన్ని పంపుతుంది' అని పేర్కొన్నారు. అమెరికా ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం, గట్టిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, అమెరికా ప్రకటన 'ఒకే చైనా సూత్రం'ను ఉల్లంఘిస్తుందని, తైవాన్‌తో కేవలం అనధికార సంబంధాలను మాత్రమే కొనసాగించాలని అమెరికాకు చైనా విజ్ఞప్తి చేసింది.

తైవాన్‌తో అధికారిక జోక్యాన్ని నిలిపివేయాలని, తైవాన్‌లో వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాలను ఇవ్వడం మానుకోవాలని అమెరికాను గట్టిగా హెచ్చరించారు.

మహిళా కానిస్టేబుల్‌కు ఎస్‌ఐ అసభ్యకర సందేశాలు



లక్నో: మహిళా కానిస్టేబుల్‌కు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌ఐ) అసభ్యకర సందేశాలు పంపాడు. మెసేజ్‌లతో ఆమెను వేధించాడు. దీంతో ఆ మహిళా కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఎస్‌ఐను సస్పెండ్ చేశారు.ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌ఐ) చంద్రపాల్ సింగ్ తన పట్ల దురుసుగా, అనుచితంగా ప్రవర్తించాడని, తన మొబైల్ ఫోన్‌కు అసభ్యకర సందేశాలు పంపి వేధిస్తున్నాడని మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు చేసింది. బరేలీ ఎస్పీ ఘులే సుశీల్ చంద్రభాన్ ఈ ఫిర్యాదుపై స్పందించారు. దర్యాప్తు చేయాలని సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశించారు.

కాగా, ఎస్‌ఐ చంద్రపాల్ సింగ్ మహిళా కానిస్టేబుల్‌తో అనుచితంగా ప్రవర్తించినట్లు స్టేషన్ హెడ్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) రిపోర్ట్‌లో పేర్కొన్నారు. వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు పంపడంతోపాటు అధికారిక బాధ్యతలకు విరుద్ధంగా ప్రవర్తించి పోలీస్ ప్రతిష్టను దిగజార్చినట్లు ఆరోపించారు. విధుల్లో నిర్లక్ష్యం, క్రమశిక్షణా రాహిత్యాన్ని తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఐ చంద్రపాల్ సింగ్‌ను సస్పెండ్ చేశారు. అలాగే ఆయనపై డిపార్ట్‌మెంటల్ దర్యాప్తు జరపాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

అమెరికాలో తుఫాను అలజడి..

- అంధకారంలో లక్షలాది కుటుంబాలు
- వేలాది విమానాల రద్దు..ఆలస్యం



చికాగో: అమెరికాలో శీతాకాలపు తుఫాను అలజడి సృష్టించింది. మిడ్‌వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో ఈ తుఫాను కారణంగా శుక్రవారం రెండు వేలకు పైగా విమానాలు రద్దవ్వగా, 5,604 సర్వీసులు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. పలు విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌ను నిలిపివేశారు. వందలాది మంది ప్రయాణికులు గంటల తరబడి విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. గత ఏడాది జూలై తర్వాత ఇంత భారీ స్థాయిలో విమానాలు రద్దు కావడం ఇదే ప్రథమం.

తుఫాను వల్ల గ్రేట్ లేక్స్, దక్షిణ ప్రాంతంలో సుమారు 2.5 లక్షల కుటుంబాలు అంధకారంలో చిక్కున్నాయి. అమెరికా తూర్పు ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మధ్య పశ్చిమ ప్రాంతంలో మంచు తుఫాను ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చలిగాలుల తీవ్రత కారణంగా 1.5 కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

రేపు ఎస్కేఎం జాతీయ సదస్సు

- డిమాండ్ల సాధన కోసం జలంధర్‌లో నిర్వహణ
- ఇప్పటికే ఇంటింటి ప్రచారం ప్రారంభం
- 12 కోట్ల కుటుంబాలతో నిమగ్నమవ్వాలని లక్ష్యం



న్యూఢిల్లీ : డిమాండ్ల సాధన కోసం, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఈనెల 16న జలంధర్‌లో తన జాతీయ సమావేశాన్ని నిర్వహించనున్నది. ఈ సమావేశానికి సంబంధించిన ప్రాథమిక అజెండాలో కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) కోసం పోరాటానికి తదుపరి దశలను ప్లాన్ చేయటం, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుంచి ఒకేసారి రుణమాఫీ, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రయివేటీకరణను వ్యతిరేకించటం వంటివి ఉన్నాయి.

లఖింపూర్ ఖేరీలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్య కేసులో హస్తమున్న తన కుమారుడు ఆశిష్ మిశ్రాను రక్షించటంలో పాత్ర పోషించినందుకు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి అజయ్ మిశ్రాను సస్పెండ్ చేయాలని ఎస్కేఎం డిమాండ్ చేసింది. రైతుల డిమాండ్లపై ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు దాదాపు 12 కోట్ల కుటుంబాలతో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో ఎస్కేఎం ఇప్పటికే ఇంటింటికి చేరుకునే ప్రచారాన్ని ప్రారంభించింది.

ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించేందుకు కమిటీ ఏర్పాటుపై ప్రభుత్వం, రైతు సంఘాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. ఇప్పుడు రద్దు చేయబడిన వ్యవసాయ చట్టాలను సమర్థించిన మార్కెట్ అనుకూల నిపుణులను చేర్చిన తర్వాత ప్యానెల్‌లో భాగం కావటానికి వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని సంఘాలు గతంలో తిరస్కరించాయి.

2021, డిసెంబర్ 9న మోడీ ప్రభుత్వ లిఖితపూర్వక హామీతో.. 2021 నవంబర్ 26న ఢిల్లీ సరిహద్దుల్లో 735 మంది రైతులు అమరులైన 13 నెలల చారిత్రక రైతాంగ పోరాటాన్ని రైతులు ఆపేశారని ఎస్కేఎం వివరించింది. "పూర్తి రెండు సంవత్సరాలు గడిచాయి. అయితే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టేందుకు 'మోడీ కా గ్యారంటీ' అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రధానికి ఎంఎస్‌పీతో సహా రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయనందున కేంద్రానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఎమ్ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన చట్టపరమైన హామీతో అన్ని పంటలకు, రైతులు, రైతు కార్మికుల రుణాలను మాఫీ చేయాలి. విద్యుత్ ప్రయివేటీకరణను, పొలాలు, రైతుల ఇండ్లకు స్మార్ట్ మీటర్లను పెట్టడం ఆపాలి" అని పేర్కొన్నది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కార్పొరేట్ లాభాదాయకత కోసమేనని వివరించింది.

నేటి నుంచి కేరళలో మెగా సైన్స్ పండుగ

- ప్రారంభించనున్న పినరయి
- వైజ్ఞానిక ప్రయోగాలు, సృజనాత్మక ఆవిష్కరణలు
- ప్రముఖులతో చర్చా గోష్టులు
- నెల రోజుల పాటు కొనసాగనున్న గ్లోబల్ ఫెస్టివల్







తిరువనంతపురం : కేరళ రాజధాని తిరువనంతపురంలో సోమవారం నుంచి అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్ ప్రారంభం కాబోతోంది. శాస్త్రీయ అన్వేషణలు, ప్రకాశవంతమైన కళాత్మకతల మేళవింపుగా ఈ మెగా ఫెస్టివల్ జరగబోతోంది. రాజధాని శివారులోని బయో 360 లైఫ్‌సైన్స్ పార్కులో సాయంత్రం ఆరు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి, సైన్స్ ఫెస్టివల్ చైర్మన్ కేఎన్ బాలగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మూఢనమ్మకాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకున్నదని చెప్పారు. దేశమంతటా శాస్త్రీయ దృక్పథాన్ని వ్యాపింపజేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. వైజ్ఞానిక ప్రయోగాలు, సృజనాత్మక ఆవిష్కరణలతో నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ వార్షిక జాతీయ కార్యక్రమ నిర్వహణ కోసం ఐదు కోట్ల రూపాయలు అందించేందుకు సైన్స్ కాంగ్రెస్ నిరాకరించిందని చెప్పారు.

రెండున్నర లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్వహిస్తున్న ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ఆసియాలోనే అసాధారణ కార్యక్రమం. శాస్త్ర సాంకేతిక శాఖ, శాస్త్ర సాంకేతిక పర్యావరణ రాష్ట్ర మండలి, ప్రభుత్వేతర స్వచ్ఛంద ట్రస్ట్ అమ్యూజియమ్ ఆర్ట్ సైన్స్ సంయుక్తంగా ఈ మహా ఈవెంట్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ సంస్థలు, విభాగాలు 'లైఫ్ సైన్స్' థీమ్‌తో సందర్శకులకు మంచి అనుభవాన్ని అందించబోతున్నాయి.

ఈ ఉత్సవ నిర్వహణ కోసం అమెరికా కాన్సులేట్ జనరల్, బ్రిటీష్ కౌన్సిల్, జర్మన్ కాన్సులేట్, అలయన్స్ ఫ్రాంఛైజ్, తిరువనంతపురంలోని ఐఐఎస్ఈఆర్, సీఎస్ఐఆర్-ఎన్ఐఐఎస్‌టీ, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం వంటివి విరాళాలు అందజేశాయి. బిటన్‌కు చెందిన ఇన్‌స్టలేషన్ కళాకారుడు రూపొందించిన 'మ్యూజియం ఆఫ్ మూన్', 'మార్స్', మెల్‌బోర్న్ యానిమేటర్ డ్రా బెర్రీ రూపొందించిన 'మాలెక్యులర్ యానిమేషన్', డాక్టర్ డగ్లస్ హెర్మన్ రూపొందించిన 'వాటర్ మ్యాటర్స్', బెంగళూరుకు చెందిన విశ్వేశ్వ రయ్య మ్యూజియం రూపొందించిన సీడ్స్ కల్చర్' వం టివి ఈ ఉత్సవానికి ప్రధాన ఆక ర్షణ గా నిలుస్తాయి.

సైన్స్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించే చర్చా గోష్టుల్లో నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మార్టన్ పి. మెల్డల్, చెన్నయ్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్, డాక్టర్ మధులిక గుహతాకుర్తా, డెనైస్ హిల్ (నాసా), డాక్టర్ రాబర్ట్ పోట్స్ (మాంచెస్టర్ మెట్రొపాలిటన్ యూనివర్శిటీ), ప్రొఫెసర్ మైకెల్ విల్సన్ (లౌబరో యూనివర్శిటీ), డాక్టర్ సురేష్ సి పిళ్లై (అట్లాంటిక్ టెక్నలాజికల్ యూనివర్శిటీ), డాక్టర్ రాజీవ్ పట్టాభిల్ (రూథర్‌ఫర్డ్ యాపిల్టన్ లేబొరేటరీ), కనిమొళి (ఎంపీ), డాక్టర్ రాజేంద్ర సింగ్ (మెగసెసే అవార్డు గ్రహీత), మాలినీ వి శంకర్ (ఇండియన్ మారీటైమ్ యూనివర్శిటీ) తదితరులు పాల్గొంటారు.

సింహాసనాన్ని వీడిన డెన్మార్క్ రాణి..

- కొత్త రాజుగా 'ఫ్రెడెరిక్



కోపన్‌హెగన్: డెన్మార్క్ రాణి మార్గరెట్-2 సింహాసనం వీడారు. రాజధాని కోపన్‌హెగన్‌లోని క్రిస్టియన్స్‌బోర్గ్ ప్యాలెస్‌లో సంబంధిత దస్త్రాలపై ఆదివారం ఆమె సంతకం చేశారు. రాజు 'ఎరిక్ 3 లామ్' అనంతరం దాదాపు తొమ్మిది శతాబ్దాల తర్వాత సింహాసనాన్ని స్వచ్ఛందంగా వదులుకున్న మొదటి వ్యక్తిగా నిలిచారు. నేటి (జనవరి 14)తో ఆమె రాణిగా అధికారం చేపట్టి సరిగ్గా 52 ఏళ్లు.

మార్గరెట్-2 పెద్ద కుమారుడు, క్రౌన్ ప్రిన్స్ ఫ్రెడెరిక్-10 ను దేశ ప్రధాన మంత్రి మెట్టె ఫ్రెడరిక్‌సెన్ రాజు గా ప్రకటించారు. ఇక నుంచి ఆయన డెన్మార్క్ రాజుగా, గ్రీన్‌ల్యాండ్, ఫారోయి దీవులకు దేశాధినేతగా ఉండనున్నారు. ఆయన భార్య మేరీ రాణిగా, పెద్ద కుమారుడు క్రిస్టియన్ క్రౌన్ ప్రిన్స్, రాజ వారసుడిగా మారారు. మార్గరెట్-2కు 'రాణి' బిరుదు కొనసాగనుంది.

పెద్దఎత్తున ప్రజల సమక్షంలో, రాజప్రాసాదాల వీధుల గుండా డానిష్ రాజకుటుంబ నివాసమైన అమాలియన్‌బోర్గ్ నుంచి క్రిస్టియన్స్‌బోర్గ్ ప్యాలెస్‌కు రాణి మార్గరెట్-2 (83) బంగారు బగ్గీలో చేరుకున్నారు. 1972లో డెన్మార్క్ రాజు ఫ్రెడెరిక్-9 మరణానంతరం ఆమె రాణిగా కిరీటం ధరించారు. దివంగత బ్రిటన్ రాణి ఎలిజిబెత్-2 తర్వాత ఐరోపాలో అత్యధిక కాలం (52 ఏండ్లు) సింహాసనం అధిష్ఠించిన రాణిగా కీర్తి గడించారు.

గతేడాది మార్గరెట్-2కు వెన్నెముక శస్త్రచికిత్స జరిగింది. ఇది తన భవిష్యత్తు గురించి ఆలోచించేలా చేసిందని పేర్కొన్న ఆమె.. తర్వాతి తరానికి బాధ్యతలు అప్పగించనున్నట్లు కొత్త సంవత్సరం వేళ అనూహ్య ప్రకటన చేశారు. ఆదివారం బాధ్యతల నుంచి వైదొలిగారు. డెన్మార్క్‌లో అధికారం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది. కానీ, రాచరిక వ్యవస్థ ఉండటంతో రాజు లేదా రాణి సామ్రాజ్యాధినేతగా ఉంటారు.

వైసీపీకి కౌంట్‌డౌన్

- మళ్లీ ఈ ప్రభుత్వం వస్తే రాష్ట్ర భవిష్యత్ మర్చిపోవడమే
- భోగి వేడుకల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్



గుంటూరు .'ఎన్నికలకు కేవలం 87 రోజులే గడువు ఉంది. వైసీపీ దుష్టపాలనకు అమరావతి నుంచే కౌంట్‌డౌన్ మొదలైంది' అని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి వేడుకలు మందడంలోనే జరుపుకుంటామని చెప్పారు. రాజధాని ప్రాంతం మందడంలోని గోల్డెన్ రూల్ స్కూల్ ఆవరణలో ఆదివారం 'తెలుగు జాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' పేరుతో జరిగిన భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అమరావతి రాజధాని వ్యతిరేక ఉత్తర్వుల ప్రతులను భోగి మంటల్లో వారు దహనం చేశారు. సంప్రదాయ దుస్తులు పంచె కట్టుకొని చంద్రబాబు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతిని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత టీడీపీ-జనసేన పార్టీ పొత్తుతో అమరావతే రాజధానిగా పాలన సాగనుందన్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం వృథా కావని, ఏ ఉద్దేశంతో రాజధాని నిర్మాణానికి భూములిచ్చారో ఆ ఉద్దేశం నెరవేరనుందని పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు ఇవ్వగా ఇంకా 8 వేల నుంచి పది వేల ఎకరాల భూములు ప్రభుత్వం వద్ద ఉన్నాయని, వాటిని అమ్మితే సుమారు రూ.మూడు లక్షల కోట్ల సంపద సమకూరేదని తెలిపారు. వైసిపి పాలనలో భవన నిర్మాణ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత ఇలా.... ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ తీరు మారాలన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలకు చీకటి తప్ప వెలుగు లేదని విమర్శించారు. అంగన్‌వాడీలు 34 రోజులుగా సమ్మె చేస్తూ రోడ్లపై ఉంటే ప్రభుత్వం పట్టించుకోవడం దారుణమన్నారు. తాము అధికారంలోకి వస్తే విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి పూర్వ వైభవం తీసుకొస్తామని, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిర పాలన కోసం టీడీపీ, జనసేన పార్టీ కృషి చేస్తున్నాయన్నారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తే రాష్ట్ర భవిష్యత్ మర్చిపోవడమేనని అన్నారు. రాజధాని రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులు కౌలు కోసం ముళ్ల కంచెలు దాటుకొని వచ్చి అమరావతిలో ఆందోళన చేశామని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు పట్టించుకోలేదని విమర్శించారు. కౌలు రైతుల కుటుంబాలకు తమ పార్టీ ఆధ్వర్యంలో రూ.లక్ష చొప్పున అందజే శామని గుర్తు చేశారు. అమరావతి సమస్య రాష్ట్ర ప్రజలందరి సమస్యని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, వర్ల రామయ్య, జనసేన పార్టీ పీఏసీ చైర్మెన్ నాదెండ్ల మనోహర్, బోనబోయిన శ్రీనివాస యాదవ్, గాదె వెంకటేశ్వరరావు,

గాజాలో అమానవీయతకు 100 రోజులు

- యుద్ధం మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించింది
- లెబనాన్, ఇరాన్, యెమెన్లలో దాడులు
- ఎర్ర సముద్రం కూడా రణరంగంగా మారింది



గాజాలో ప్రతి గంటకు 10 మంది చనిపోతున్నారు.లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు గాజా సామూహిక సమాధిగా మారి ఆదివారానికి సరిగ్గా100 రోజులు. ఇది ఈ శతాబ్దపు అత్యంత అమానవీయ చర్య. ఈ వంద రోజుల్లో 24వేల మంది దాకా పాలస్తీనీయులు చనిపోయారు. మరో 60,000 మంది దాకా క్షతగాత్రులయ్యారు. చనిపోయినవారిలో ఎక్కువ భాగం అభం శుభం తెలియని పిల్లలు, మహిళలే. ఆసుపత్రులు, క్రైస్తవ, ముస్లిం ప్రార్థనా స్థలాలను ధ్వంసం చేస్తూ యుద్ధ నేరాలకు పాల్పడుతున్న ఇజ్రాయెల్.. తాము గాజా నుంచి ఉపసంహరించుకునేందుకు సిద్ధంగా లేమని అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుట చెప్పింది. అక్టోబర్ 7న హమాస్ దాడిని సాకుగా చూపి ఇజ్రాయెల్ ఏకపక్షంగా చేపట్టిన దురాక్రమణపూరిత దాడులు సాగిస్తోంది. గాజాలో రక్తపుటేరులు పారిస్తోంది. యూదు ఉన్మాది నెతన్యాహు ఈ యుద్ధాన్ని ఆత్మ రక్షణ చర్యగా పేర్కొన్నారు. ఇజ్రాయిల్ ను యుద్ధ నేరస్తునిగా ప్రకటించాలని దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. 76 ఏళ్లుగా పాలస్తీనా ప్రజలు ఇజ్రాయిల్ దాష్టీకాలకు, దురాక్రమణలకు గురవుతూనే ఉన్నారని దక్షిణాఫ్రికా ఆ పిటిషన్‌లో పేర్కొంది. 21వ శతాబ్దపు అత్యంత దారుణమైన మారణహోమానికి గాజా నగరం ప్రత్యక్ష సాక్షిగా నిలిచింది. జియోనిస్ట్ రాబందులు రక్తదాహంతో తిరుగుతున్నాయి. అ మెరికా ఈ రాబందులకు అన్ని రకాల మద్దతు ఇస్తున్నది. పశ్చిమ దేశాలు అండ చూసుకునే ఇజ్రాయిల్ ఇష్టానుసారంగా చెలరేగిపోతోంది. రాక్షస దాడులను యథేచ్ఛగా సాగిస్తోంది.. గాజాలో కాల్పుల విరమణకు అంతర్జాతీయ సమాజం ముక్త కంఠంతో చేస్తున్న డిమాండ్‌ను యుద్ధోన్మాది నెతన్యాహు బేఖాతరు చేస్తున్నాడు. ప్రపంచం భయపడుతున్నట్టే ఈ యుద్ధం మధ్యప్రాచ్యం అంతటికీ విస్తరిస్తోంది. లెబనాన్, ఇరాన్, యెమెన్‌లపై సామ్రాజ్యవాద అమెరికా, బ్రిటన్ తాజాగా వైమానిక దాడులకు దిగాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఎర్ర సముద్రం , హిందూ మహాసముద్రం కూడా రణరంగంగా మారాయి. ఇరాన్ మద్దతుతో యెమెన్ హౌతీలు ఎర్ర సముద్రంలో ఇజ్రాయెల్ అనుబంధ నౌకలపై దాడి చేశారు. యెమెన్‌లోని హౌతీ స్థావరాలపై అమెరికా, బ్రిటన్ శుక్రవారం పెద్దయెత్తున వైమానిక దాడులు ప్రారంభించాయి.ఇది ముందు ఎటువంటి మలుపు తీసుకుంటుందో వేచి చూడాలి.

ఏపీ సీఎం క్యాంప్ కార్యాలయంలో సంక్రాంతి వేడుకలు

- గ్రామీణ వాతావరణం ఉట్టి పడేలా ప్రత్యేక సెట్టింగ్స్



అమరావతి: సంక్రాంతి పండుగ సందర్భంగా తాడేపల్లి లోని ఏపీ సీఎం క్యాంపు కార్యాలయంలో బోగి పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాల వద్ద వైభవంగా సంక్రాంతి సంబరాలతోపాటు గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా, పూర్తిగా పల్లె వాతావరణం ఉండేలా ప్రత్యేక సెట్టింగ్‌లు వేశారు. వందేండ్ల క్రితం తిరుమల ఉన్న తరహాలో సెట్టింగ్‌లు కూడా వేశారు. బోగి పండుగ సందర్భంగా ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా వేడుకల్లో పాల్గొనగా, వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేడుకల్లో భాగంగా గంగిరెద్దులకు సారె సమర్పించడం, భోగిమంటలు, గోశాలలోని గోవులకు ప్రత్యేక పూజలు, హరిదాసుల కీర్తనలు, పిండివంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులతో సంక్రాంతి నృత్యాలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సిఎమ్‌లు కొట్టు సత్యనారాయణ, నారాయణస్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్, వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపీ నందిగామ సురేష్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
మిడ్ కార్పొరేట్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500001.

అనుబంధం-4 (రూల్-8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ, మా మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, హైదరాబాద్‌లో ఖాతాను కలిగియున్న రుణగ్రహీత 1) మెసర్స్ విదూర్ హ్యాచరీజ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు డైరెక్టర్లు/హామీదారులు/తాకట్టుదారులు: 2) శ్రీ శిష్ట్లా రామక్రిష్ణన్ (డైరెక్టర్ & హామీదారు), 3) శ్రీమతి శిష్ట్లా ప్రభావతి (డైరెక్టర్ & హామీదారు), 4) శ్రీమతి తన్నీరు సుజాత (డైరెక్టర్/ హామీదారు), 5) శ్రీ.బండ్ల విజయ భాస్కర్ (డైరెక్టర్/ హామీదారు) వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి మొత్తం రూ.15,82,90,075/- (రూపాయలు పదిహేను కోట్ల ఎనభైరెండు లక్షల తొంభైవేల డెబ్బైఐదు మాత్రమే)లను తిరిగి చెల్లించమని కోరుతూ తేది:31.10.2023నాటి డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న వివిధ తేదీలలో స్వాధీనం చేసుకొన్నారు.

ప్రధానంగా రుణగ్రహీత మరియుసాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ఇండియన్ బ్యాంక్ వారికి రూ.15,82,90,075/- (రూపాయలు పదిహేను కోట్ల ఎనభైరెండు లక్షల తొంభైవేల డెబ్బైఐదు మాత్రమే) ఇంకా దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(8) మరియు అందులో పేర్కొన్న నియమాలతో సెక్యూరిటీలపై గల విమోచన మీ హక్కులతో లావాదేవీల క్రింద రూల్స్‌లోని అనుసరించి మేము మీ శ్రద్ధను కోరుతున్నాం.

స్థిరాస్తుల యొక్క వివరణ:

క్ర. సం	ఆస్తి వివరాలు	స్వాధీనతా తేది
1	1) ప్లాట్ నెం.3ఏ, సర్వే నెం.542, బయోటెక్ పార్క్ ఫేజ్ 2, జీనోమ్ వ్యాలీ, కొల్తూరు గ్రామం, శామీర్‌పేట్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల నిర్మించడానికి నిర్మాణంలో ఉన్న 10.00 ఎకరాల విస్తీర్ణపు ఇండస్ట్రియల్ ల్యాండ్. సరిహద్దులు: ఉత్తరం: బయోటెక్ పార్క్ యొక్క ప్లాట్ నెం.3, దక్షిణం: బయోటెక్ పార్క్ యొక్క ప్లాట్ నెం.4, తూర్పు: బయోటెక్ పార్క్ ఇంటర్నల్ రోడ్డు మరియు పడమర: బయోటెక్ పార్క్ యొక్క ప్లాట్ నెం.1.	9.01.2024
2	ప్రస్తుత మరియు భవిష్యత్‌తో కంపెనీ యొక్క ప్లాంట్ & మెషినరీ మరియు ఇతర చరా స్థిరాస్తులు	9.01.2024
3	మహేశ్వరం గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల శ్రీమతి శిష్ట్లా ప్రభావతి వారి పేరునగల 558చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.319/పి & 320/పి లోని గోల్డెన్ పామ్స్ లేఅవుట్ ప్లాట్ నెం.23& 23. సరిహద్దులు: ఉత్తరం: 40' రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.21, తూర్పు: ప్లాట్ నెం.24 & 25 మరియు పడమర: 33' వెడల్పు రోడ్డు.	9.01.2024
4	మహేశ్వరం గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల శ్రీమతి శిష్ట్లా ప్రభావతి వారి పేరునగల 400చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.319/పి & 320/పి లోని గోల్డెన్ పామ్స్ లేఅవుట్ ప్లాట్ నెం.20& 21. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.22,దక్షిణం: ప్లాట్ నెం.19, తూర్పు: ప్లాట్ నెం.26 & 27 మరియు పడమర: 33' వెడల్పు రోడ్డు.	9.01.2024
5	బుద్వేల్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల శ్రీమతి శిష్ట్లా ప్రభావతి వారి పేరునగల 444చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.488 & 489/ఏ లోని ప్లాట్ నెం.151& 152. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.150, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.లు 142&141 మరియు పడమర: 40' వెడల్పు రోడ్డు.	9.01.2024
6	ఆదిభట్ల (ఆదిత్యనగర్) గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల శ్రీమతి తన్నీరు సుజాత వారి పేరునగల 371 చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.641 పార్ట్ మరియు 642 పార్ట్‌లోని ప్లాట్ నెం.51. సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.55, తూర్పు: 120' వెడల్పు రోడ్డు మరియు పడమర: ప్లాట్ నెం.52.	9.01.2024
7	కూకట్‌పల్లి, బాలానగర్ మండలం, హైదరాబాద్-500072 వద్దగల శ్రీమతి శిష్ట్లా ప్రభావతి వారి పేరునగల 315 చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.86ఏ, 88& 89ఏ, ఇ.నెం.5-3-422/6. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇ.నెం.2-63/20/2ఏ, తూర్పు: 20' వెడల్పు రోడ్డు మరియు పడమర: ఇ.నెం.2-63/21/1.	9.01.2024
8	అంగిరెడ్డిపాలెం గ్రామం మరియు పల్లపాడు సబ్ డివిజన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వద్దగల శ్రీమతి తన్నీరు సుజాత వారి పేరునగల ఎక 6.00 సెంట్ల విస్తీర్ణపు సర్వే నెం.90, ప్లాట్ నెం.4 & 5. సరిహద్దులు: తూర్పు: 33అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: మమిడాల శేషయ్య నాయుడు ప్లాట్ నెం.6, పడమర: దేవగిరి నాగమల్లేశ్వరమ్మ స్థలం మరియు ఉత్తరం: అవ్వరూ సత్యనారాయణ ప్లాట్ నెం.3	10.01.2024

తేది: 10-01-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

రాహుల్ యాత్ర 2.0 షురూ

(మొదటిపేజీ తరువాయి)

సాధించేందుకు ఈ యాత్ర దోహదపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది.

యూపీ పైనే దృష్టి

ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే రాహుల్ 28 లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. వాటిలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసితో పాటు రాయబరేలి, అమేథీ, అలహాబాద్, ఫల్‌పర్, లక్నో కూడా ఉన్నాయి. అయితే ఇండియా కూటమి భాగస్వామ్య పక్షమైన సమాజ్‌వాదీ పార్టీకి మంచి పట్టున్న కన్నౌజ్, ఆజాంఘర్, ఎటావా, మెయిన్‌పురి, ఫిరోజాబాద్ స్థానాలలో రాహుల్ పర్యటన లేకపోవడం గమనార్హం. యూపీలో బీజేపీని ఎదుర్కోవడానికి సమాజ్‌వాదీ బలం సరిపోతుందని కాంగ్రెస్ అంచనా. సమాజ్‌వాదీ పార్టీ ప్రాబల్యం ఉన్న రాంపూర్, సంబల్, బదౌన్ స్థానాల మీదుగా మాత్రం రాహుల్ యాత్ర సాగుతుంది.

ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే రాహుల్ 11 రోజుల పాటు పర్యటిస్తారు. ఈ రాష్ట్రంలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండడంతో దీనిని కీలకమైనదిగా కాంగ్రెస్ భావిస్తోంది. అయితే గత రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఆ పార్టీ యూపీపై దృష్టి కేంద్రీకరించింది. చందౌలీ, వారణాసి, మచ్లీషహర్, ఫల్‌పర్, అలహాబాద్, భడోహీ, ప్రతాప్‌ఘర్, అమేథీ, రాయబరేలీ, లక్నో, మోహన్‌లాల్‌గంజ్, హర్దోయ్, సీతాపూర్, ధౌరాహ్రా, షాజహాన్‌పూర్, ఓన్లా, బరేలీ, మొరాదాబాద్, రాంపూర్, సంబల్, అమ్రోహా, అలీఘర్, బదౌన్, బులంద్‌షహర్, హత్రాస్, ఆగ్రా నియోజకవర్గాల మీదుగా రాహుల్ యాత్ర సాగుతుంది.

మణిపూర్ భారతదేశంలో భాగం కాదా?

చేసుకున్నాం. ఈ రాష్ట్రానికి సామరస్యాన్ని, శాంతి, ఆప్యాయతలను తిరిగి తీసుకుని వస్తాం' అని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ 'ఓట్లు అడగడానికి మాత్రమే ప్రధాని మోడీ ఈ రాష్ట్రానికి వచ్చారు. రాష్ట్ర ప్రజలు బాధలో ఉన్నప్పుడు దు:ఖాన్ని పంచుకోవడానికి మాత్రం రాలేదు' అని విమర్శించారు. 'దేశ ప్రధానికి సముద్రం వద్ద నడవడానికి, సముద్రంలో స్నానం చేయడానికి సమయం ఉంది. కానీ మణిపూర్‌కు రావడానికి లేదు. మోడీ 'రామ్, రామ్' అని జపిస్తూ ఉంటారు. కానీ ఓట్ల కోసం అలా చేయడం తగదు. మతాన్ని, రాజకీయాలను బీజేపీ మిళితం చేస్తుంది. ప్రజలను రెచ్చగొడుతుంది' అని చెప్పారు. 'సామాజిక న్యాయం, లౌకిక వాదం, సమానత్వానికి కాంగ్రెస్ అండగా ఉంటుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తూ, ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపడుతున్నారు' అని ఖర్గే తెలిపారు.



భారత్ జోడో న్యాయ్ యాత్రలో సీ.ఎం రేవంత్ ఇతర నేతలు

ఎస్సీ, ఎస్టీ స్థానాలపై కూడా...

యూపీ తర్వాత యాత్ర బెంగాల్, మహారాష్ట్రల్లోని ఎక్కువ నియోజకవర్గాల్లో కొనసాగుతుంది. మహారాష్ట్రలో పది నియోజకవర్గాల్లో యాత్ర జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై కూడా కాంగ్రెస్ దృష్టి కేంద్రీకరిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 13 ఎస్సీ, 17 ఎస్టీ స్థానాల్లో (మొత్తం 30 స్థానాలు) యాత్ర కొనసాగుతుంది. మణిపూర్, నాగాలాండ్ తర్వాత రాహుల్ యాత్ర అస్సాంలో ప్రవేశిస్తుంది. బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న నాలుగు నియోజకవర్గాల్లో రాహుల్ పర్యటిస్తారు.

బీహార్‌లో కొన్ని సిట్టింగ్ స్థానాల మీదుగా రాహుల్ యాత్రను నిర్వహిస్తారు. జార్ఖండ్‌లో బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడు స్థానాల మీదుగా రాహుల్ యాత్ర సాగుతుంది. ఛత్తీస్‌గఢ్‌లో కేవలం నాలుగు స్థానాల్లో మాత్రమే రాహుల్ పర్యటిస్తారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్, కేంద్ర మంత్రి, ఒకప్పటి కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియాలకు కంచు కోటలుగా ఉన్న స్థానాల మీదుగా యాత్ర కొనసాగుతుంది. ఇది రాజకీయ యాత్ర కాదని, సైద్ధాంతిక యాత్ర అని కాంగ్రెస్ అంటోంది. హైబ్రిడ్ పద్ధతిలో చాలా వరకూ బస్సులో, కొంత దూరం నడుస్తూ రాహుల్ ఈ యాత్రను సాగిస్తారు. మొత్తంగా 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు, 337 అసెంబ్లీ స్థానాలు, 100 లోక్‌సభ స్థానాల్లో 67 రోజుల పాటు రాహుల్ యాత్ర సాగుతుంది.

మిత్రపక్షాలు కలిసివస్తాయా?

ఇప్పటికీ కాంగ్రెస్‌కు కొద్దో గొప్పో బలమున్న స్థానాల్లోనే రాహుల్ యాత్ర కొనసాగుతుంది. మహారాష్ట్రలో కాంగ్రెస్ బలంగా ఉన్న స్థానాలతో పాటు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేనకు పట్టున్న చోట్ల కూడా రాహుల్ పర్యటిస్తారు. పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, యూపీ, మహారాష్ట్ర మీదుగా యాత్ర జరిగేటప్పుడు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఏ మేరకు ్న ప్రశ్న కాంగ్రెస్‌ను వెంటాడుతోంది. 'ఇప్పటి వరకూ మేము ఫైవ్ స్టార్ హోటళ్లలో, జూమ్ మీటింగుల ద్వారా సమావేశమయ్యాం. అయితే క్షేత్ర స్థాయిలో మేమంతా కలుస్తామా లేదా అన్నదే ఇప్పుడు ప్రశ్న. ఈ ఐదు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలు యాత్రలో కలిస్తే అది ఓటర్లపై తప్పక ప్రభావం చూపుతుంది' అని కాంగ్రెస్ నేత ఒకరు చెప్పారు. బెంగాల్ మీదుగా యాత్ర జరిగేటప్పుడు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భాగస్వామి అవుతారా లేదా అన్నది ఇంకా తెలియడం లేదు. బెంగాల్‌లోని పది లోక్‌సభ స్థానాల్లో...కూచ్‌బీహార్, అలీపూర్‌దార్స్, జల్పాయిగురి, డార్జిలింగ్, మాల్దా ఉత్తరం, మాల్దా దక్షిణం, జాంగీపూర్, ముర్షీదాబాద్, బహరాంపూర్, బిర్‌భూమ్...యాత్ర జరుగుతుంది. సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్, తృణమూల్ మధ్య ఒప్పందం కుదరడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మాల్దా దక్షిణం, బహరాంపూర్ స్థానాలను మాత్రం ఆ పార్టీకి వదిలేస్తామని తృణమూల్ అంటోంది.

అందరి చూపు మల్కాజిగిరి వైపు

- బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఫోకస్
- బీఆర్ఎస్ నుంచి బరిలో మల్లారెడ్డి ఫ్యామిలీ..!
- కాంగ్రెస్ నుంచి తెరపైకి మైనంపల్లి లేదా సుధీర్‌రెడ్డి పేర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అందరి చూపు మల్కాజిగిరి లోక్‌సభ సెగ్మెంట్ పైనే పడింది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నుంచి బరిలో దిగేందుకు స్థానికులతోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు, మాజీ మంత్రులు సైతం సుముఖంగా ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే ఆశావహులు ఎవరికి వారే టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ లోక్‌సభ స్థానం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజవర్గాలతోపాటు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ఒక్కొక్క నియోజకవర్గంతో ముడిపడి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సెగ్మెంట్ పరిధిలోని మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఎల్బీనగర్, కంటోన్మెంట్ నియోజవకర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 2018 ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నా.. ఎమ్మెల్యేలందరూ బీఆర్ఎస్ వారే ఉన్నా.. కాంగ్రెస్ తరుపున ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలుపొంది పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. ఈసారి కూడా అలాగే ఉంటుందా..? లేక మారుతుందా..? అనే చర్చ జరుగుతోంది.

అగ్రనేతల ఆసక్తి..

ఈ స్థానం నుంచి బీఆర్ఎస్ తరుపున మాజీ మంత్రి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పోటీలో ఉంటారని జిల్లాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇక వారం రోజుల క్రితం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కేటీఆర్‌ను కలిసిన తర్వాత ఆసక్తి వ్యాఖ్యలు చేశారు. తాను మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేస్తానని, గతంలో ఇక్కడి నుంచి గెలుపొందానని, ఈ సెగ్మెంట్ పరిధిలో అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నట్టు చెప్పారు. దీన్ని బట్టి చూస్తే ఇద్దరు మాజీ మంత్రులు మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిపై చర్చించినట్టు సమాచారం. గత అనుభవంతోపాటు జిల్లాలో బలమైన నేతగా ఉన్న మల్లారెడ్డి కుటుంబం నుంచే ఒకరిని పోటీలో నిలబెడతారని సమాచారం. ఇక బీజేపీ నుంచి ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మురళీధర్‌రావు, ఈటల రాజేందర్ టికెట్‌ను ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఇద్దరూ బహిరంగంగానే ప్రకటించారు. అధికార కాంగ్రెస్ నుంచి ఆశావహులు పెద్దగా బయట పడకపోయినా.. మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఒకనికి పార్లమెంట్, మరొకరికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కట్టబెడతారని చర్చ జరుగుతోంది. సిట్టింగ్ స్థానం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి చరిష్మా కలిసొస్తుందని కాంగ్రెస్ నాయకులు భావిస్తుండగా..




అందరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండటం కలిసి వస్తుందని బీఆర్ఎస్ నేతలు ధీమాతో ఉన్నారు.

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్లు ఇలా..

పార్టీ	మేడ్చల్	మల్కాజిగిరి	కూకట్‌పల్లి	కుత్బుల్లాపూర్	ఉప్పల్	ఎల్బీనగర్
బీఆర్ఎస్	1,86,017	1,25,049	1,35,635	1,87,999	1,32,927	1,11,380
కాంగ్రెస్	1,52,598	75,519	65,248	1,01,554	83,897	83,273
బీజేపీ	50,535	55,427	39,830	1,02,423	47,332	89,075

పర్యాటకులతో కిటకిటలాడిన లక్నవరం

సెల్ఫీలతో హడావిడి





నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం పర్యాటక కేంద్రం ఆదివారం పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుండి సాయంత్రం వరకు పర్యాటకులు వేలాదిగా తరలివచ్చి లక్నవరం పర్యాటక కేంద్రంలో అందాలను వీక్షించారు. రామప్ప మేడారం సందర్శించిన పర్యాటకులు కూడా పెద్ద సంఖ్యలో లక్నవరం పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. బోటు షికారు, స్పీడ్ బోటు, వేలాడే వంతెనపై నడుస్తూ సెల్ఫీలు దిగుతూ ఆహ్లాదకరంగా కాలక్షేపం చేశారు. హైదరాబాద్, ఇతర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పర్యాటకులు లక్నవరం పర్యాటక కేంద్రాన్ని సందర్శించినట్టు మేనేజర్ శంకర్ తెలిపారు. వరుసగా సెలవులు ఉండటం వల్ల పర్యాటకుల సంఖ్య పెరిగిందని పెరిగిన పర్యాటకులకు తగినట్టుగా సదుపాయాల ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్లు కిలోమీటర్ల పొడవునా నిలిచిపోయాయి. చిన్నపిల్లలు, వృద్ధులు పేషెంట్లు ఉన్నందున భోజన సదుపాయం లేకపోవడంతో ఇబ్బంది పడ్డామని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బుసాపురంలో భోజనం చేయాల్సి వస్తోందని పర్యాటకులు తెలిపారు. వెంటనే క్యాంటీన్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

నరమేధం ఆపండి

గాజా కోసం మార్చ్‌లో ప్రదర్శనకారుల డిమాండ్..



వాషింగ్టన్‌లోని ఫ్రీడమ్ ప్లాజాలో గాజా కోసం భారీ ప్రదర్శన నిర్వహించారు. బైడెన్,నెతన్యాహుల యుద్ధ దాహానికి అమాయకులు బలవుతున్నారని , దీన్ని సత్వరమే అపలని ప్రదర్శనకారులు డిమాండ్ చేశారు.

శివసేనలో మిలింద్ దేవ్‌రా

ముంబయి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న వేళ కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా కాంగ్రెస్ పార్టీని వీడిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఈ విషయాన్ని ప్రకటించిన కొన్ని గంటలకే ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన లో చేరారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక నివాసం 'వర్షా'లో శిందేతో భేటీ అయిన దేవ్‌రా.. ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. అంతకుముందు తన నివాసం దగ్గర మీడియాతో మిలింద్ మాట్లాడుతూ.. అభివృద్ధి పథంలో నడిచేందుకు వెళ్తున్నానని చెప్పారు.



మహారాష్ట్రలో కాంగ్రెస్-శివసేన (యూబీటీ) కూటమిలో భాగంగా దక్షిణ ముంబయి లోక్‌సభ స్థానంపై చర్చలు జరుగుతున్నాయి. ఇక్కడ ఉద్ధవ్ వర్గానికి సీటు కేటాయిస్తే టికెట్ దక్కడం కష్టమనే భయాలు మిలింద్‌లో నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌ను వీడి శివసేనలో చేరతారనే ప్రచారం జరిగింది. ఇదే విషయంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ దక్షిణ ముంబయి లోక్‌సభ స్థానం విషయంలో వెనక్కి తగ్గే అవకాశం లేదన్నారు. ఠాక్రే వర్గానికి చెందిన అరవింద్ సావంత్ అక్కడినుంచే రెండుసార్లు ఎన్నికయ్యారని.. మూడోసారి పోటీ చేయడంలో తప్పేంటని ప్రశ్నించారు. బీజేపీకి సొంత బలం లేదంటూ ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే విమర్శలు గుప్పించారు.

ఢిల్లీలో తీవ్రంగా వాయుకాలుష్యం

- అత్యవసరం కాని నిర్మాణ పనులు, కాలుష్య కారక వాహనాలపై నిషేధం



న్యూఢిల్లీ : ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాల్లో గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతాల్లో అత్యవసరం కాని నిర్మాణ పనులు, బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డిజిల్ నాలుగు చక్రాల వాహనాలపై నిషేధం విధించింది. ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ వివరాల ప్రకారం ఢిల్లీ యొక్క ఎక్యూఐ ఉదయం 10 గంటలకు 458 పాయింట్లు, 11 గంటలకు 457 పాయింట్లు ఉంది. మరికొంత కాలం పాటు గాలినాణ్యత ఇదే విధంగా ఉంటుందని కమిషన్ అంచనా వేసింది. గాలి నాణ్యత మరింత క్షీణించకుండా ఉండటానికి

గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) స్టేజ్-3ను అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా జాతీయ భద్రత లేదా రక్షణ, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులు, ఆరోగ్య సంరక్షణ, రైల్వేలు, మెట్రో రైలు, విమానాశ్రయాలు, అంతర్ రాష్ట్ర బస్ టెర్మినల్స్, హైవేలు, రోడ్లు, ఫ్లై ఓవర్లు, ఓవర్‌బ్రిడ్జిలు, విద్యుత్ ప్రసారం- పైప్‌లైన్లు, పారిశుద్ధ్యం, నీటి సరఫరాకు సంబంధించిన నిర్మాణ పనులు కూడా మిగిలిన అన్ని అత్యవసరం కాని నిర్మాణ పనులు, కాలుష్య కారక వాహనాలపై నిషేధం విధించింది.

తమిళనాడులో రెక్లా రేసులు..

- రెక్లా రేసు అనేది ఒక సాంప్రదాయ క్రీడ.
- వందల ఏండ్ల నుంచి ఆనవాయితీగా క్రీడ



చెన్నై: రెక్లా రేసు అనేది ఒక సాంప్రదాయ క్రీడ. తమిళనాడులో వందల ఏండ్ల క్రితం నుంచి ఈ క్రీడలు జరిపించడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి ఏడాది పొంగల్ సందర్భంగా మూడు రోజులపాటు ఈ రేసులు నిర్వహిస్తారు. బోగీ, సంక్రాంతి, కనుమ రోజుల్లో ఈ రేసులు జరుగుతాయి. తాజాగా ఈ పొంగల్ సందర్భంగా కూడా తమిళనాడు వ్యాప్తంగా ఘనంగా రెక్లా రేసులు నిర్వహిస్తున్నారు. ఈ రేసులో ఎద్దుల బండ్లను కాకుండా చిన్న పరిమాణంలో తేలికగా ఉండే చక్రాల బండ్లను వినియోగిస్తారు. ఈ బండ్లనే రెక్లాలు అంటారు. ఒక ఎద్దు బండ్లతోగానీ, రెండు ఎద్దుల బండ్లతోగానీ ఎలాగైనా ఈ రేసును నిర్వహించుకోవచ్చు. ఈ రేసులో గెలిచిన వారికి జల్లికట్టు క్రీడలో మాదిరిగానే బహుమతులను ప్రదానం చేస్తారు.

పొంగల్‌ను పురస్కరించుకుని దిండిగుల్ జిల్లాలోని వట్టలగుండు పట్టణంలో రెక్లా రేసుకు సంబంధించిన దృశ్యాలు హల్‌చల్ చేస్తున్నాయి..

భోగి మంటల్లో ఎస్మా ప్రతులు

- సమ్మె శిబిరాల్లో పిండివంటలతో నిరసనలు
- కొనసాగిన కోటి సంతకాల సేకరణ
- ఏపీలో 34వ రోజూ అంగన్‌వాడీల సమ్మె
- పోరాటానికి ఏపీ యూటీఎఫ్ సంఘీభావ నిధి



విజయవాడ : వేతనాలు పెంపు, గ్రాట్యుటీ అమలు కోసం పోరాడుతున్న అంగన్‌వాడీలపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా విధించి సంజాయిషీ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సమ్మె శిబిరాల్లో భోగి మంటలు వేసి ఆ ప్రతులను దహనం చేశారు. పిండివంటలు చేసి తమ నిరసనను కొనసాగించారు. అలాగే కోటి సంతకాల కార్యక్రమాన్ని కొనసాగించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐదుసార్లు అంగన్‌వాడీ యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి పాతపాటే పాడారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటానికి ఏపీ యూటీఎఫ్ నాయకులు సంఘీభావ నిధిని అందించారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట భోగి మంటలు వేసి ఎస్మా జిఒ-2 ప్రతులను దహనం చేశారు. తాడికొండ, తుళ్లూరు శిబిరాలను ఐద్వా ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి సందర్శించి మాట్లాడారు. ఎస్మా జిఒలను భోగిమంటల్లో వేశారు. రమాదేవి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇస్తున్న నోటీసులు తాటాకు చప్పుళ్లతో సమానమని, వాటికి బెదిరిపోవడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయడం చేతగాని రాష్ట్ర ప్రభుత్వం ఆ నెపాన్ని అంగన్‌వాడీలపై వేస్తోందని మండిపడ్డారు. డిమాండ్లను అంగీకరించకుంటే నిరవధిక దీక్షలకూ వెనకాడబోరని హెచ్చరించారు. చేబ్రోలులో సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ నాయకులు సందర్శించి పోరాట సంఘీభావ నిధికి రూ.మూడు వేలు అందించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సమ్మె శిబిరం వద్ద కోటి సంతకాల సేకరణ చేపట్టారు. అంగన్‌వాడీలకు మద్దతుగా కరపత్రాలను ముద్రించి కౌలు రైతు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఖాళీ గిన్నెలు, కంచాలతో మోత మోగిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విశాఖ, అల్లూరి, అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, మండపేట, ముమ్మిడివరం, మామిడికుదురు, కాకినాడ జిల్లా కేంద్రమైన కాకినాడతోపాటు, పెద్దాపురం, జగ్గంపేట రూరల్, కిర్లంపూడి, కరప మండలాల్లోని సమ్మె శిబిరాల వద్ద భోగి మంటలు వేసి ఎస్మా ప్రతులను దగ్ధం చేశారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో హరిదాసు వేషధారణతో నిరసన తెలిపారు.

కర్నూలు ధర్నా చౌక్‌లో నోటికి రిబ్బన్లు కట్టుకుని నిరసన దీక్షలు చేపట్టారు. నంద్యాలలో ముఖ్యమంత్రి, మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల చిత్రపటాలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేసి నిరసన తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టరేట్ల ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఒంగోలు కలెక్టరేట్ వద్ద, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వ్యాప్తంగా ఎస్మా ప్రతులను భోగి మంటల్లో వేశారు.

చిత్తూరు జిల్లాలోని కుప్పం, నగరి, కార్వేటినగరం, పలమనేరు, శాంతిపురం, బైరెడ్డిపల్లిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నోటీసులను దహనం చేసి నిరసన తెలిపారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పుత్తూరులో మట్టి తింటూ నిరసన తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షల్లో నగర పరిధిలోని కార్యకర్తలు, హెల్పర్స్ కూర్చున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా బోగి మంటల్లో ఎస్మా ప్రతులను వేసి దగ్ధం చేశారు. పొందూరు, కోటబొమ్మాళిలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు.

నవతెలంగాణ దర్వాజ 4
సోమవారం 15-1-2024 || హైదరాబాద్

విశేషణం చితికిపోయింది

అప్పుడే అంకురించిన ఓ పసి మొక్కను గాంచి
అటుగా అరుదెంచిన అరవై దాటిన అక్షరజ్ఞుడొకడు
అందంగా అందరికీ అందేలా అన్నాడు
'ఓహ్! నువ్వు మహాద్భుత వృక్షానివి' అని!

అంతే! స్వస్వరూపాన్ని మరిచి మొక్క
అతని మాంత్రిక ప్రశంసా వాక్యంలో తడిసి
ఉప్పొంగి ఉబ్బిపోయింది

ఆకాశం ఎక్కడో కాదు తన చిగురుటాకు కొసనే
వున్నట్లు వూగిపోయింది
వొంటిని సొంతంగా వొంచి దండం పెట్టింది
తనను నిలబెట్టిన నేలతల్లికి కాదు
తనను మైమరిపించిన ఆ అక్షరజ్ఞునికి!

దగ్గర్లోనే దృఢంగా అనుభవ కాంతితో
ఎదిగిన మహావృక్షమొకటి
మోకరిల్లిన ఆ పసిమొక్కను చూసి జాలి పడింది
ఇక అది ఎప్పటికీ నిటారుగా లేవలేదని!
అటు ఆకాశాన్ని ఎట్లాగూ అందుకోలేదు సరి కదా



ఇటు నేలకూ దూరమై పోయింది కదా అని!
వాత్సల్య పూర్వకంగా చెబుదామనుకుంది కానీ
వినే సోయిలో మొక్క లేదని దానికి చూపులోనే
తెలిసిపోయింది, కనుక చెప్పలేదు

ఆ అక్షరజ్ఞుడు విలాసంగా వెళ్లిపోయాడు
తన వాక్యం మెరుపుకు మరీ మరీ మురిసిపోతూ
తన కిరీటాన్ని సగర్వంగా సవరించుకుంటూ

వాక్యంలోంచి విశేషణం మాత్రం రాలి
సిగ్గుతో చితికిపోయింది
మొక్క వొంగి మోకరిల్లిన చోటునే!

– దర్భశయనం శ్రీనివాసాచార్య, 9440419039

దారి

దారిలో
నడిచే పాదాలు
అలవాటు పడ్డాయి.
మెదళ్ళని,
కొన్ని ప్రశ్నలను వదిలేసి
లోకంతోనే సర్దుకొని పోతున్నాయి.

అందరూ నడుస్తున్నారు
ముందుకెళ్లాలని!
కొందరిని నెట్టేస్తూ, కొందరిని తొక్కేస్తూ

ఇంతకీ ఈ దారి
గమ్యం ఎంత వరకు
ఈ గమనం దేని కొరకు



దారికిరువైపుల
మూగబోయిన హృదయాలు
వారు నిస్సహాయ బాధితులు.
నిత్యం అసహనంగా
కన్నీళ్ళపాట పాడుకుంటారు.
కానీ వినే వారే లేరు.

ఈ దారి
ఒకప్పుడు ముళ్ళ దారి
నేడు గతుకుల దారి
ఇక్కడ ముందుకెళ్లే వారే కానీ
రేపటి తరాన్ని కదిలించి
నడిపించే వారెక్కడా!

ఏ దారుల్లో
రాజ్యం వెళ్తుందో
గమనించు ..
నేడు కనుగొని
కనీసం కొన్ని పాదాలను కదిలించు.

– రామ్ పెరుమాండ్ల, 9542265831

ప్రకృతి చెప్తుంది

ఆకు రాలుతూ చెప్తుంది..
ఈ జీవితం శాశ్వతం కాదని
పువ్వు వికసిస్తూ చెప్తుంది..
జీవించేది ఒక్క రోజైన గౌరవంగా జీవించమని
మేఘం వర్షిస్తూ చెప్తుంది..
చేదును గ్రహిస్తూ మంచిని పంచమని
మెరుపు మెరుస్తూ చెప్తుంది..
ఉండేది ఒక్క క్షణమైనా ఉజ్వలంగా ఉండమని
కొవ్వొత్తి కరిగిపోతూ చెప్తుంది..
చివరి క్షణం వరకు పరులకు సాయపడమని
వృక్షం చల్లని నీడనిస్తూ చెప్తుంది..
తను కష్టాల్లో ఉన్నా ఇతరులకు సుఖాన్ని ఇవ్వాలని
ఏరు జలజలా పారుతూ చెప్తుంది..
తనలాగే కష్ట సుఖాల్లో చలించకుండా సాగమని
జాబిల్లి వెలుగుతూ చెప్తుంది..
తనలాగే ఎదుటి వారిలో వెలుగులు నింపమని.

– పొన్నం రవిచంద్ర, 9440077499

శీలా సుభద్రా దేవి కవిత్వం- అభ్యుదయ దృక్పథం



– డా॥ సాగర్ల సత్తయ్య, 7989117415

నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేస్తున్న విశిష్ట సాహితీవేత్త శీలా సుభద్రాదేవి. సునిశిత దృష్టితో సమాజాన్ని పరిశీలిస్తూ సామాజిక బాధ్యతతో కవిత్వం రాస్తున్నట్లుగా వీరి సాహిత్యాన్ని చదివితే అవగతమవుతుంది. ఆకలి నృత్యం, మోళీ, తెగిన పేగు, ఆవిష్కారం, ఒప్పులకుప్ప, యుద్ధం ఒక గుండె కోత, ఏకాంత సమూహాలు, బతుకు బాటలో అస్తిత్వరాగం ఇత్యాది కవిత్వ సంపుటాలు వెలువరించి స్త్రీవాదిగా, అభ్యుదయ వాదిగా హేతువాదిగా తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేస్తున్నారు.

సుభద్రాదేవి ప్రగతి కాముకత కలిగిన సాహితీవేత్త. సామాజిక అంతరాల పట్ల నిరసన, సమసమానత్వ భావన, సాంఘిక ఆర్థిక సమానత్వకాంక్ష వీరి కవిత్వంలో అడుగడుగునా కనిపిస్తున్నది.


"నా పేరు జనం/ నా వాద సోషలిజం" అని ఎలుగెత్తి చాటిన రచయిత్రి సుభద్రాదేవి.

ఉప్పెన అనే కవితలో మురికివాడల్లో నివసిస్తున్న దీనుల వెతలను ఏకరువు పెట్టడమే కాక, ఎప్పటికైనా వాళ్ల తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరికను కూడా చేసింది.

"ఆ నిరాశతోనే ఆ బాధలతోనే/ ఆ రొచ్చు లోనే ఆదుర్గంధంలోనే/ అక్కడి బురదలోని పందులతో సహజీవనం చేస్తూ/ తరాలుగా తరతరాలుగా చీకటిలోనే బతికేస్తున్నారు వాళ్ళు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే వాళ్ళ జీవితాల్లో వెలుగు తొంగి చూస్తోందని, వాళ్ల మనసుల్లో చైతన్యం కలుగుతుందని ఆశావాహ దృక్పథాన్ని ప్రకటించారు. పరాన్న జీవి అనే కవితలో బలహీనుణ్ణి శ్రమదోపిడి చేసి బలవంతుడు బతుకుతున్న వైనాన్ని ఎత్తి చూపారు.

"ఎర్రని ఎండలో తమ కండల సిమెంటుని/ స్వేద జలంతో కలిపి నీకో భవంతి నిర్మించి/ తమ ఎముకల సున్నంతో వెల్లవేస్తున్నారు/ తమకో గూడు లేని బిక్కవాళ్లు/ ఏమిటి/ పని జరుగుతున్నంతకాలం నీ చేత నెత్తిమీద అక్షింతలు/ చేతిలోకి నాలుగు కూలి గింజలు/ ఆ తర్వాత రెండూ ఉండవు.." అంటూ శ్రమజీవుల దు:ఖాన్ని అద్భుతంగా అక్షరీకరించారు. రాజకీయాలు వ్యాపారంగా మారుతున్న ఈ రోజుల్లో అబద్ధపు హామీలతో అందలానికి ఎక్కి పేదలను మరింత పేదలుగా మారుస్తున్న వైనాన్ని చందాల వాళ్ళు అనే కవితలో చూపించారు.

సుభద్రా దేవి కవితలో మధ్యతరగతి జీవితాలు చక్కగా చిత్రించబడ్డాయి. మధ్యతరగతి జీవి అనే కవితలో నిరుద్యోగిగా ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు, వివాహమైన తరువాత సంసార సాగరాన్ని ఈదడానికి పడే ఇబ్బందులు, పిల్లలయిన తర్వాత వారి చదువుల కోసం, ఉద్యోగాల కోసం, ఆడపిల్ల పెళ్లి కోసం పడే తిప్పలు, ఇంతలోనే రిటైర్మెంట్.. కట్న కానుకల కోసం వేధించే అల్లుళ్ళు, ఏమి సంపాదించలేదని దెప్పి పొడిచే కోడళ్ళు... మొదలైన సమస్యలన్నీ కవిత్వీకరించారు. ప్రపంచీకరణ ఫలితంగా మారుతున్న నగర దృశ్యాలను, ఉరుకులు పరుగుల జీవితాలను నగర కోకిల కవితలో వ్యక్తీకరించారు. అందాల మన నగరం అనే మరో కవితలోనూ ఇటువంటి ఆవేదన కనిపిస్తున్నది.



"సమాజంలో హక్కుల కోసం జీవించే మార్గం కోసం అలమటించే వ్యథార్తులు ఇన్నాళ్ళకి తమకు కావలసిన దానికోసం పిడికిలి బిగించి తిరగబడతారని, మిరపకాయ కారంతో ఒళ్ళు చిరచిరలాడింపజేసిన అల్లూరి సీతారామరాజులు" కాగలరని ఆశావహ దృక్పథాన్ని ప్రకటించారు. ప్రకృతి దృష్టిలో అందరూ సమానులే. పంచభూతాలు ఏ ఒక్కరి సొత్తు కాదు అని నమ్మే ఈ కవయిత్రి ఈ ప్రకృతి శక్తులు కూడా గతి లేని వాడి మీదనే నిరసన ప్రకటిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు వరదలా పొంగి పేదల గుడిసెలను ముంచెత్తుతున్నదని, పెనుగాలులు గుడిసెల తాటాకులను ఎగురవేసుకుపోతున్నాయని, నిప్పు కూడా గుడిసెలపైనే తాండవమాడుతున్నదని, ఇక ఆకాశపు అందాలను చూసే తీరిక కూడా పేదలకు ఉండదని, నేల పూర్తిగా ఉన్నవాడి బానిస అని పంచభూతాలు పేదలకు అందదం లేదని ఆవేదన చక్కగా కవిత్వీకరించారు. దౌర్జన్యం పై అవసరమైనప్పుడు తిరుగుబాటు తప్పదని హెచ్చరిక సుభద్రాదేవి కవిత్వంలో కనిపిస్తుంది.

"బడ్జెట్ గాలి వేస్తున్నప్పుడు/ వస్తువులన్నీ అంటుకుంటాయి/ ఐక్యమత్యంతో మండిపోతాయి/ ఫలానా వస్తువు మండిపోవడం తప్పదని/ అమ్మకపు దారులకు ఎట్లా తెలుస్తుందో మరి..." అంటూ వ్యాపారుల బ్లాక్ మార్కెట్ రాజకీయాలను బట్టబయలు చేశారు.

భారతదేశపు గొప్పదనాన్ని పదేపదే చాటే దేశభక్తులు ఉన్న ఈ దేశంలో ఇదే దేశంలోని చీకటి కోణాలను చూపించి ఈ దేశం నందనవనం ఎలా అవుతుంది అని ప్రశ్నించారు కవయిత్రి.

"దుర్మార్గపు గాలి వాటుకి చిక్కుకున్న/ చిరిగిన గాలిపటాల లాంటి కన్నెపిల్లలు/ పూలవంటి జీవితాలను నలిపేస్తున్న రాక్షసులు/ పెంట కుప్పల దగ్గర ఉకలుకలాడుతున్న భావి భారత పౌరులు/ మూఢవిశ్వాసాల దుర్గంధంలోని జీవచ్ఛావాలు/ నేలలోని సారం అందక గడస బారిపోయిన బతుకులు/ మోడు వారిన మనుషులు ఉన్నంతకాలం దేశం నందనవనం ఎలా అవుతుంది?" అనే రచయిత్రి ప్రశ్న సహేతుకమైనదే.

నాలుగు రోడ్ల కూడలిలో రెండు కర్రలు నిలిపి వాటి మధ్య సన్నని తీగ గట్టి దానిపై నడుస్తూ ప్రదర్శించే కళ మోళీ... సాధారణంగా ఈ కల ప్రదర్శించేటప్పుడు అందరూ చప్పట్లు చరుస్తారు కానీ రచయిత్రి ఈ కళ వెనుక వారి బతుకుల చీకట్లను దర్శించింది.

"కూటి కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి/ నాలుగు రోడ్ల కూడలిలో మోళీలు కట్టే దరిద్ర నారాయణులకి/ ఇంత చేస్తే చేతిలో రాలేవి రోజుకి ఐదో పదో రూపాయలు/ ఆ చిరు మొత్తానికి ఆడతారు వారు/ తమ ప్రాణాలతో తామే చెలగాటం...." అని ఆ పేదలు పొట్టకూటి కోసం చేస్తున్న సాహసాన్ని చక్కగా వ్యక్తీకరించారు. ఈ రచయిత్రికి ఆశావహ దృక్పథం మెండు. తప్పకుండా సమాజంలో మార్పు వచ్చి తీరుతుందని నమ్ముతారు. ఆరోజు వస్తుంది అనే కవితలో

"సమాజంలో హక్కుల కోసం జీవించే మార్గం కోసం అలమటించే వ్యథార్తులు ఇన్నాళ్ళకి తమకు కావలసిన దానికోసం పిడికిలి బిగించి తిరగబడతారని, మిరపకాయ కారంతో ఒళ్ళు చిరచిరలాడింపజేసిన అల్లూరి సీతారామరాజులు" కాగలరని ఆశావహ దృక్పథాన్ని ప్రకటించారు. ప్రకృతి దృష్టిలో అందరూ సమానులే. పంచభూతాలు ఏ ఒక్కరి సొత్తు కాదు అని నమ్మే ఈ కవయిత్రి ఈ ప్రకృతి శక్తులు కూడా గతి లేని వాడి మీదనే నిరసన ప్రకటిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు వరదలా పొంగి పేదల గుడిసెలను ముంచెత్తుతున్నదని, పెనుగాలులు గుడిసెల తాటాకులను ఎగురవేసుకుపోతున్నాయని, నిప్పు కూడా గుడిసెలపైనే తాండవమాడుతున్నదని, ఇక ఆకాశపు అందాలను చూసే తీరిక కూడా పేదలకు ఉండదని, నేల పూర్తిగా ఉన్నవాడి బానిస అని పంచభూతాలు పేదలకు అందదం లేదని ఆవేదన చక్కగా కవిత్వీకరించారు. దౌర్జన్యం పై అవసరమైనప్పుడు తిరుగుబాటు తప్పదని హెచ్చరిక సుభద్రాదేవి కవిత్వంలో కనిపిస్తుంది.

కవి తాను కవితా వస్తువుగా స్వీకరిస్తున్న జీవితాలతో సహానుభూతి చెందగలగాలి. లేనట్లయితే ఆ కవిత్వం వ్యర్థం అంటారు సుభద్రాదేవి. దగాకోరు రచన అనే కవితలో...

"తన చుట్టూ కుప్పలు తెప్పలుగా ఉన్న నిర్భాగ్యులు ప్రతిరోజు/ ఎన్నెన్ని బాధల రుచులతో కడుపు నింపుకుంటున్నారో/ గమనించకుండానే చెమట రుచి ఉప్పును ఎరగకుండానే" శ్రామిక జనం పై కవితలల్లే కవి వట్టి దగాకోరు అని తీర్పునిచ్చారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మనిషి ఆలోచనలు మాత్రం ఇంకా రాతియుగంలోనే ఉన్నాయని, ఈ ఆలోచన విధానం మారాల్సిన అవసరం ఉందని సుభద్ర దేవి తన కవిత్వం ద్వారా తెలియజేశారు. మానవత్వంలో దైవాన్ని దర్శించనంత కాలం రాతియుగమైనా, రోబో యుగమైనా ఒకటే అంటారు. సుభద్రాదేవి వృత్తిరీత్యా ఉపాధ్యాయిని. అందుకే బాల్యం, బాల కార్మికులు వారి కవిత్వంలో వస్తువులు అయ్యాయి. చెమట గులాబీ అనే కవితలో తాను గులాబీని ఎందుకు ఇష్టపడుతున్నానో చెప్పడానికి చెప్పిన కారణాలు వైవిధ్యభరితంగా కనిపిస్తాయి.

తల్లి మనసు అనే కవితలో నక్సలైట్ ఉద్యమంలోకి వెళ్లిన తన కొడుకు ఏమైపోతాడో అని ఆవేదన చెందే తల్లి దు:ఖాన్ని ఆర్ద్రంగా కవిత్వీకరించారు.

"ఏ అర్థరాత్రో అపరాత్రో/ ఏ కారడవులలో ఏ కొండల మాటుననో/ తుపాకులు నిప్పులు కక్కాయని విని/ తల్లడిల్లిపోయాను కదరా/ ఉదయం శవాన్ని కప్పిన బట్టలా దినపత్రికను చూసి/ ఎక్కడ దానికి నీ రక్తం అంటిందోనని/ నా గుండెల్లో గుబులు ముసురుకుంటుంది రా కన్నా.." అనే కవిత పాషాణ హృదయులనైనా కన్నీరు పెట్టించక మానదు.

సుభద్రా దేవి స్పష్టమైన రాజకీయ దృక్పథం కలిగిన రచయిత్రి. బడుగు, బలహీనుల పట్ల సహానుభూతితో కవిత్వం రాశారు. ఈ దేశంలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి, అరాచకం రాజ్యమేలినంతకాలం సుభద్రాదేవి కవిత్వానికి ప్రాసంగికత ఉంటూనే ఉంటుంది.


అద్దంలా పగిలిన కవిత్వ హృదయం



– శ్రీరామ్ పుప్పాల, 9963482597

నీటి దీపం (2019), ఇన్బాక్స్ (2020) తరువాత తండా హరీష్ గౌడ్ ఈ 'గాలిలేని చోట' ప్రచురించాడు. కవిత్వ కృషిలో నిరంతరాయత కలిగి ఉన్న కవి హరీష్. అతన్ని క్రమంగా చదివిన వాళ్ళకి అతని కవిత్వంలో వచ్చిన మార్పు స్పష్టంగా తెలుస్తుంది. ఈ పుస్తకంలోని 'పద్యం నా లైలా, పద్యం నా అనార్కలి, పద్యమే నా ప్రేయసి' లాంటి కవితా వాక్యాలు గత పుస్తకాల్లో కనబడవు. కవిలో మెరుగైన కళాత్మక లక్షణానికీ పుస్తకం చేర్పునిచ్చింది. హరీష్ కవిత్వంతో బాటు వ్యాసమూ రాస్తున్నాడు గానీ, కవిత్వంలో సౌందర్య వివేచనకి ప్రాధాన్యతని పెంపొందించాడు. హరీష్ కవిత్వం వస్తునిర్ణాయకంగా ఉంటుంది. పెరిగిన రూప పరమైన శ్రద్ధ, అవగాహన క్రితం కంటే ఈ కవిత్వాన్ని భిన్నం చేస్తాయి. పునరుక్తులు చాలా స్వల్పం. కవితలన్నీ భావ శబ్దలతతో పరమ సరళంగా ఉంటాయి. హరీష్ కవితా వస్తువుల్ని ఎంచుకోవడంలో నిస్సంకోచంతో బాటు నిర్దిష్టత నిర్వహిస్తాడు. మానవ స్వభావాల్ని, అందులో వచ్చే అనేక మార్పుల్ని కరోనా నేపథ్యంలో 'స్విచ్చాఫ్' లాంటి కవితల్లో తెలియజెబుతాడు కవి. అసలు పుస్తకం శీర్షికే 'ఆక్సిజన్ నా ఖరీదు పెరిగిపోతుందని గల్లా ఎగరేస్తుంద'నే గాలి లేని చోట బ్రతుకుతున్న మనుషుల గురించి ఆలోచన కలిగిస్తుంది. ఆ మేరకు వ్యవస్థలో అనేక రూపాలుగా ఊపిరాడని తనం ఎలా పెరిగిపోతున్నదో కవి ఈ పుస్తకంలో కవితలుగా మన ముందుకు తీసుకు వస్తాడు. వివక్షకు గురై మరణించిన దళిత మరియమ్మ గురించి (ఆమె ఏం చేసిందని), రెజ్లర్ల సమస్య మీద (హెచ్చరిక), హిజాబ్ గురించి (అస్తిత్వ పతాక)... ఇలా అనేక వర్తమాన సామాజిక విషయాల పట్ల కవి గమనింపు ప్రశంసార్హమైనది. ఆఫ్గన్ యుద్ధ సమస్యలు, బిల్కిస్ బానో సంఘటన, సందర్భవశాత్తుగా గమనించే దేశపు కుళ్ళు రాజకీయాలపై కూడా కవితలుంటాయి. హరీష్ కవిత్వ వస్తువు ప్రగతిశీల దృక్పథానికి కట్టుబడి ఉంది. తన వయుక్తిక భావనల మూలంలో కూడా సజీవమైన ఒక జీవితాన్వేషణ ఉంది. ఆ జమిలీనే మనల్ని కవి నూతన భావజాల లక్ష్యానికి గురిచేస్తున్న భ్రమని కలిగిస్తుంది.

వస్తు సమగ్రత గురించి ఆలోచిస్తే విశాలమైన దళిత బహుజన స్పృహ ఉన్నప్పటికీ, కవి సామాజిక అవగాహన విషయంలో ఉపరితల విన్యాసమే ఎక్కువగా కనిపిస్తుంది గాని, తగు లోతుల్లోకి మరింతగా వెళ్ళవలసి ఉంది. అసమానతల్ని పెంచి పోషించే ఆర్థిక సాంఘిక పర్యవసానాల పట్ల వర్తమాన కవుల వెలుగు చాలా విలువైనది. అవసరం కూడా. పాలకవర్గ సంకీర్ణ స్వభావాల్ని సరిగ్గా అంచనా వేయగలిగిన కవి కనుకనే ప్రజాస్వామిక కాలం కోసం తహ తహ లాడుతాడు హరీష్. స్త్రీ కేంద్రకంగా రాసిన కవిత్వంలో చెప్పలేనంత స్వేచ్ఛా పిపాస ఉంటుంది.



కవిలోని కవిత్వ చైతన్యానికి అనుపమానమైన నిజాయితీ కారణం కావడం చేత ప్రతి కవితకూ చదివించే లక్షణం చక్కగా అమరింది. హరీష్ కి పెరిగిన అలంకారిక శ్రద్ధ, అతని ఊహలకి సరికొత్త అల్లికని సమకూర్చి పెట్టింది. ప్రతీకలు బాగుంటాయి. చెప్పదలుచుకున్న విషయానికి న్యాయం చేసిన ప్రతీకలు ఎక్కువ. 'జ్ఞాపకాల చేప పిల్లలు, తిరోగమనం, మచ్చల పెట్ట, కవి' లాంటి కవితలు అతని భావుకతకి అద్దం పడతాయి. బహుతక్కువ అన్వయ దోషాలుంటాయి (నాలుగోరకం మనిషి). నైరూప్యం లేకపోయినప్పటికీ కొన్ని కవిత్వ సంకేతాల ప్రయోగం కవిలోని చమత్కారశీలతని తెలియజేస్తాయి. అన్నీ గంభీరమే. లేశమాత్రం కూడా ఇమడని రస ప్రయోగం ఉండదు. అపహాస్యమూ, ఎగతాళీ లాంటివి కనబడవు. కానీ అతని కోపాన్ని, విస్పష్ట వ్యంగ్యాన్నీ 'నేర్చుకోవాలిక' 'ఇంతకీ తప్పిపోయింది' 'సోకంటే' 'వాళ్ళకంతే తెలుసు' లాంటి కవితల్లో తెలుసుకోవచ్చు. ఈ కవిత్వంలో ఉన్న కథనశైలి కి 'అమ్మమ్మ ప్రేమ కన్న' 'ఒక్కప్పుడు అడవి ఉండేది' సాక్ష్యాలుగా నిలబడతాయి. విలువైన బాల్యాన్ని, అమాయకమైన పిల్లల కోసం కవి పడ్డ తపనని మనం ఎంతో సున్నితంగా ఆలోచిస్తే తప్ప ఆయా కవితల్ని అర్థం చేసుకోలేం. 'న్యూటైం టేబిల్' 'ఉచ్చు' కవితలు ఆ కోవలోవే.

'దిష్టి చుక్కలు, మూలుగు రాగం, మరో చెట్టు పుట్టుక, ఎర్రని పెదాల వెనుక' కవితలు కవి తన కవిత్వ మనుగడను శాసించిన విధంగా ఉంటాయి. ఇటువంటివి మరిన్ని రాయవలసి ఉంది. చెల్లె గురించి రాసిన 'పండగెల్లైతది' తల్లితండ్రుల గురించిన 'అమ్మ కావ్యం' 'దిక్సూచి' కవితల్లోని కుటుంబ సంబంధాల విలువలు మన హృదయాల్ని కదిలిస్తాయి. కవి మానవ సంబంధ హేతువులన్నింటినీ ప్రకృతి ప్రేమలో ఎందుకు వెతుక్కోవాలో ఒడుపుగా గుర్తిస్తాడు ('నదితో మాట్లాడాలి). మొత్తంగా హరీష్ ఈ కవితలన్నింటిలో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించడం చాలా నచ్చుతుంది. ఎంత శిల్ప వ్యామోహాన్ని ప్రదర్శించినప్పటికీ అతనిలో ఉండే సహజమైన నిరాడంబర శైలి వల్ల ఈ కవితల్ని మనం గుండెలకు హత్తుకుంటాం. మన తాదాత్మ్యతలో అంతర్గతంగా తన సులభ శైలీ విన్యాసం ఉంటుంది. కవితలో వినిపించే సౌందర్య స్వరం పరమ లౌకికమైనదిగా ఉండటం చేత హరీష్ బాధ్యత తెలిసిన కవి. నేల విడువని కవిత్వ ప్రేమికుడు. వదిలేసుకోవడంలో అనేక సూక్ష్మాలు తెలిసిన ఆరిందాలా మాటాడతాడు హరీష్ గౌడ్. కానీ తన కవిత్వాన్ని ఎవరూ అంత తేలిగ్గా వదల్లేని తనంలోకి మాత్రం మనల్ని తప్పక నెట్టివేస్తాడు.

మాయాబజార్

నువ్వు భూగోళానికి అవతలి వైపు
నేను భూమికి ఈవలి వైపు
దేశాలు వేరు ప్రాంతాలు వేరు
నేల వేరు భాష వేరు
ఎక్కడోళ్లం అక్కడే ఉంటాం
ముఖ పుస్తకం మనల్ని కలుపుతుంది
వాట్సప్ కాల్ మనల్ని
ముఖాముఖిగా నిలబెడుతుంది

సంభాషణ ఉంటుంది స్పర్శ ఉండదు
కదలిక ఉంటుంది కనికరం ఉండదు

సుఖ తీరాలను ఒకటి చేస్తుంది
మార్కెట్లో వస్తువు ఉంటుంది
జేబులో రొక్కం నిండుకుంటుంది
ఒకే ఒక్క పాస్వర్డ్ ముందు
లోకమంతా మోకరిల్లుతుంది

సెల్ ఫోన్ ఉంటే చాలు
పిడికిట్లో సకల సౌకర్యాలు
నీ ముందు పరేడ్ చేస్తాయి
ఎక్కడో యుద్ధం జరుగుతుంది
ఒకే ఒక్క రిమోట్ కంట్రోల్ తో
లక్ష్యాలను ఛేదిస్తావు, అదుపు చేస్తావు

మారణ హోమాన్ని సృష్టించేటోడే
యుద్ధాలు తయారు చేస్తాడు

మంచి చెడ్డల ప్రసక్తి లేదు
ధర్మాధర్మాల మాట లేదు

జపాన్ లో భూకంపం వస్తుంది
ప్రపంచ స్టాక్ మార్కెట్లు
నిలువునా కుప్పకూలుతాయి
బంధాల సంబంధాలు తెలిసేసరికి
దుకాణం తెరిచి మూతపడుతుంది

ఎప్పుడో ఒకప్పుడు
ప్రపంచ కోర్టులో దేశాలు
ఐ.పి.పెడతాయి

– జూకంటి జగన్నాథం, 9441078097

'విభజిత' ఆవిష్కరణ

విజయ భండారు కథా సంపుటి 'విభజిత' ఆవిష్కరణ సభ ఈ నెల 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి కాన్ఫెరెన్స్ హాల్లో జరుగుతుంది. ఈ సభకు ఓల్గా, శీలా సుభద్రాదేవి, డా॥మామిడి హరికృష్ణ, వి.సంధ్య, మానస ఎండ్లూరి, డా॥నందిగాం నిర్మల, భండారు విజయ పాల్గొంటారు.

పిల్లల కోసం సైన్స్ ఫిక్షన్ కథలు, నవలల పోటీ!

లీలావతి దనే - సైన్స్ ఫిక్షన్ కథల పోటీ, విఠాల లలిత కౌమార బాలల సైన్స్ ఫిక్షన్ నవలల పోటీ నిర్వహిస్తున్నారు. కథల పోటీలో 18 ఏళ్ళ లోపు వారు పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ ధృకరణ పత్రం జతచేసి రెండు కథలకు మించకుండా పంపాలి. విఠాల లలిత కౌమార బాలల సైన్స్ ఫిక్షన్ నవలల పోటీకి పిల్లలూ, పెద్దలూ ఆసక్తిగా చదివేలా వుండే నవలలను ఏ 4 సైజులో టైపులో 50- 60 పేజీలకు మించకుండా ఏ వయసు వారైనా రాయొచ్చు. కథల పోటీలో మొదటి రెండు బహుమతులు వరుసగా 2500/-, 2000/-, మరో మూడు ప్రత్యేక బహుమతులుంటాయి. నవలల పోటీలో మొదటి రెండు బహుమతులు వరుసగా 5000/-, 3000/-, మరో రెండు ప్రత్యేక బహుమతులుంటాయి. కథలను జనవరి 26 లోపు, నవలలను ఫిబ్రవరి 10, 2024 లోపు డా॥ వి.ఆర్.శర్మ, 304, ఎండికోస్ కౌంటి అపార్ట్మెంట్, జెక్ కాలని, వీధి నెంబీ 2, సనత్ నగర్ - 500018 చిరునామాకు పోస్ట్/ కొరియర్ ద్వారా మాత్రమే పంపాలి. వివరాలకు: వి.ఆర్. శర్మ- 9177887749, గరిపెల్లి అశోక్- 984964 9101

పాలమూరు సాహితి అవార్డు - 2023కు కవితా సంపుటాల ఆహ్వానం

ఈ సంవత్సరం పాలమూరు సాహితి అవార్డు పురస్కారం కోసం 2023 సంవత్సరంలో ముద్రితమైన వచన కవితా సంపుటాలను మూడేసి ప్రతులను పంపించాల్సిందిగా కోరుతున్నారు. కవులు తమ ప్రతులను డా॥ భీంపల్లి శ్రీకాంత్, ఇ.నం. 8-5-38, టీచర్స్ కాలని, మహబూబ్ నగర్ - 509001, తెలంగాణ చిరునామాకు జనవరి 31 లోపున పంపాలి. బహుమతి పొందిన ఉత్తమ వచన కవితా సంపుటికి రూ.5,116/- నగదు, జ్ఞాపికను అందజేస్తారు. **- డా॥ భీంపల్లి శ్రీకాంత్, 9032844017**

ఉగాది కవితలపోటీ

శ్రీకార్తీక డెవలపర్స్, సాహితీకిరణం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర జాతీయ స్థాయి ఉగాది కవితలపోటీలు. మొదటి మూడు బహుమతులు వరుసగా 2500/-, 2000/-, 1500/-, రెండు ప్రత్యేక బహుమతులు (ఒక్కొక్కటి రూ॥1000/-). కవిత 20 - 30 లైన్లకు మించరాదు. ఫిబ్రవరి 29 లోపు ఎడిటర్, సాహితీకిరణం, ఇం.నెం.11-13-154, అలకాపురి, రోడ్‌నెం.3,హైదరాబాద్- 500102 చిరునామాకు పంపాలి. వివరాలకు : 94907 51681

విశాఖలో జీవీఎల్ సంక్రాంతి దందా!

ప్రభుత్వ రంగ సంస్థలపై చందాల భారం

ఎస్‌బీఐ లక్షలాది రూపాయలు స్పాన్సర్ షిప్

ఆయన ఇక్కడ నుంచి ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయలేదు. కేంద్ర, రాష్ట్రాల్లో ఏ సభకూ విశాఖ నుంచి గెలవలేదు. కనీసం నామినేట్ చేయబడలేదు. బిజెపి నాయకునిగా విశాఖ కేంద్రంగా గడిచిన రెండేళ్ల నుంచీ హడావుడి చేస్తూ సొంతంగా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఆయనే జివిఎల్ నరసింహారావు. విశాఖపట్నంపై దృష్టి సారించి రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ విశాఖ పార్లమెంట్ పరిధిలో పర్యటనలు చేస్తున్నారు. సంక్రాంతి మహా సంబరాల పేరుతో విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రూ.కోట్లు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్షలాది రూపాయలు ఇచ్చినట్లు సమాచారం.





విశాఖ: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు నిలయమైన విశాఖలో పరిశ్రమల అధిపతులతో నిత్యం సమావేశాలు, భేటీలు నిర్వహిస్తూ 'కేంద్రం తనను ఏపీకి దూతగా పంపింది' అంటూ జివిఎల్ ప్రచారం చేసుకుంటున్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికులు సుమారు రెండేండ్లుగా కేంద్రంపై పోరాడుతుంటే ఆ ఉద్యమంపై నీరుజల్లేందుకు ఆయన తప్పుడు ప్రకటనలకు పాల్పడుతున్నారు. 'ప్రయివేటీకరణ ఆగిపోయిందని ఒకసారి, కేంద్ర స్టీల్ మంత్రితో చర్చించానని, అమిత్ షా హామీ ఇచ్చారని మరోసారి ప్రకటనలు ఇస్తూ, తప్పుదారి పట్టించే యత్నం చేశారు. చైతన్యవంతమైన స్టీల్ కార్మికవర్గం జీవీఎల్ ఎత్తులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలు, కార్మికుల ముందు ఉంచుతోంది. కేంద్రంలోని బీజేపీ హోంమంత్రి అమిత్ షా పేరు చెప్పుకుంటూ జివిఎల్ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఆయన 'సంక్రాంతి' సంబరాలు నిర్వహించడం పెద్ద చర్చనీయాంశమైంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ద్వారా లక్షలాది రూపాయలు స్పాన్సర్ షిప్ చేయించుకున్నట్లు సమాచారం. ఎస్‌బీఐపైనే కాకుండా మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలపైనా ఒత్తిడి తెచ్చి లక్షలాది రూపాయలు చందాల రూపంలో వసూలు చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కాలంలో హెచ్‌పిసిఎల్, హిందుస్థాన్ షిప్‌యార్డు, నేవల్ కమాండ్, స్టీల్‌ప్లాంట్, ఎన్‌టీపీసీ సీఎండీలు, ఎమ్‌డీలతో జీవీఎల్ పలు దఫాలు చర్చలు జరపడంపైనా విమర్శలు వస్తున్నాయి.

12 నుంచి 15 వరకూ మహా సంక్రాంతి సంబరాలు

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మహా సంక్రాంతి సంబరాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలపై ఆర్థిక భారాన్ని రుద్దినట్లు ఆ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బీచ్ రోడ్డులో ఒక ఇంట్లో జివిఎల్ ఉంటూ పిఆర్ఒల వ్యవస్థ ద్వారా పలు కార్యకలాపాలు చేపడుతున్నారు. 2024 ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి బీజేపీ తరఫున బరిలో దిగుతున్నట్లు ఇప్పటికే తనకు తానే ప్రకటించుకున్నారు. అయితే, పలువురు బీజేపీ సీనియర్ నాయకులు జివిఎల్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

సెట్టింగులకు రూ.60 లక్షలు పైనే...

సంక్రాంతి సంబరాలకు అయ్యే సెట్టింగుల ఖర్చే రూ.60 లక్షల మేరకు ఉంటుందని తెలుస్తోంది. రోజూ కల్చరల్ కార్యక్రమాల పేర జబర్దస్త్ టీముల సందడి, పల్సర్ బైక్ ఝూన్సీ ఆటలు, సినీ తారలను 14న తీసుకొచ్చి ఆటా పాట ఏర్పాటు చేశారు. వీటి ఖర్చంతా ఎస్‌బీఐపై రుద్దినట్లు సమాచారం.

జీవిఎల్ అక్రమ చర్యలకు సీపీఐ(ఎం) ఖండన

ఎస్‌బీఐ సొమ్ముతో బీజేపీ ఎంపీ జీవిఎల్ నరసింహారావు సంక్రాంతి సంబరాలు నిర్వహించడాన్ని సీపీఐ(ఎం) విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తీవ్రంగా ఖండించారు. దీనిపై ఎస్‌బీఐ అధికారులు తక్షణమే ప్రజలకు సమాధానం చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. తన రాజకీయ లబ్ది కోసం ఎస్‌బీఐ సీఎస్‌ఆర్ నిధులను సంక్రాంతి సంబరాల పేరుతో జీవీఎల్ దుర్వినియోగం చేశారని విమర్శించారు.



గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- 75 తెగలను ఆదివాసీలుగా గుర్తించాం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉందనీ, 75 తెగలను ఆదివాసీలుగా గుర్తించామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశాలు నిర్వహించారు. వాటిలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీ, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ మంత్రి రవీంద్రనాయక్, దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రధాని అయ్యాకే గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతి అయిందని తెలిపారు. తమ ప్రభుత్వం గతేడాది గిరిజన సంక్షేమం కోసం లక్షా పదిహేడు వేల కోట్ల రూపాయలను కేటాయించిందని వివరించారు. సోమవారం నుంచి ప్రధాని ఆదివాసీల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం ప్రారంభం కాబోతున్నదని తెలిపారు. అర్హులైన ఆదివాసీలకు సొంత ఇండ్ల పట్టాలు ఇవ్వబోతున్నామన్నారు. వంద ఆదివాసీ హాస్టళ్లు కట్టించబోతున్నామని చెప్పారు. పలు ఆదివాసీ గ్రామాల్లో కరెంటు వెలుగులు అందించబోతున్నామనీ, 72 వేల ఆధార్ కార్డులు, 83 వేల ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులు, 49 వేలకు పైగా క్యాస్ట్ సర్టిఫికెట్స్, 32 వేలకుపైగా రేషన్‌కార్డులు అందించబోతున్నామని వివరించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ పాఠశాలల ద్వారా మూడు లక్షల ఆదివాసీ విద్యార్థులకు చదువు అందించబోతున్నామని చెప్పారు. తెలంగాణకు ట్రైబల్ యూనివర్సిటీ ఇచ్చామనీ, తాత్కాలిక



యూనివర్సిటీ ద్వారా విద్య అందిస్తామని తెలిపారు. ట్రైబల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో భూపాలపల్లి, ఆసిఫాబాద్, భద్రాచలం ప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలు గుర్తించామనీ, అక్కడ ట్రైబల్ టూరిజం అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. సోమవారం వర్చువల్ గా 18 రాష్ట్రాల గిరిజనులతో ప్రధాని మాట్లాడుతారని చెప్పారు. మోడీ ప్రధాని అయ్యాక దేశంలోనూ, తెలంగాణలోనూ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించామన్నారు. ఐఎస్ఐ ద్వారా మతకలహాలను ప్రేరేపించి భారత్‌ను తన గుప్పిట్లో పెట్టుకోవాలన్న పాకిస్తాన్ ఎత్తుగడను తిప్పికొట్టామన్నారు. ఇండియన్ కరెన్సీని పాకిస్థాన్‌లో నకిలీ కరెన్సీ గా ముద్రించి,ఒక ప్రత్యేకమైన ఆర్థిక వ్యవస్థను పాకిస్థాన్ నడిపడాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టామని చెప్పారు. నేడు పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నదనీ, ఒకరినొకరు చంపు కుంటున్నారని చెప్పారు.ప్రజలు శాంతియుతంగా ఉండటం కొన్ని పార్టీలకు నచ్చడం లేదని విమ ర్శించారు. కొందరు కావాలనే రామమందిరాన్ని వ్యతిరేకిస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకునే పరిస్థితిలో లేదని తెలిపారు. గతంలో గెలిచిన ఎంపీ సీట్లను కూడా ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలవదని నొక్కిచెప్పారు. రాహుల్‌గాంధీ ఏడాదిలో రెండు నెలలు విదేశాల్లో విహారం చేస్తారని విమర్శించారు.

సంక్రాంతి అంటే సనాతన క్రాంతి

- కైట్ ఫెస్టివల్‌లో కేంద్ర మంత్రి : కిషన్‌రెడ్డి

సంక్రాంతి అంటే సనాతన క్రాంతి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్‌లోని ప్లీపుల్స్ ప్లాజాలో కైట్ ఫెస్టివల్‌లో ఆయనతో పాటు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ బొమ్మతో కూడిన పతంగిని కిషన్‌రెడ్డి ఎగరవేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రజలు తమ సంప్ర దాయాలకు అనుకూలంగా అత్యంత వైభవంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు.సనాతన క్రాంతిలోనే ఈ నెల 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరగబోతున్నదన్నారు.మోడీ పదేండ్ల పాలనలో మతఘర్షణలు లేవన్నారు.లక్ష్మణ్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ప్రకృతితో ముడిపడినదన్నారు.రాముడి ప్రాణ ప్రతిష్ఠ కోసం మోడీ పదకొండు రోజులు నిష్ఠతో కూడిన దీక్ష చేపట్టారన్నారు.500 ఏండ్ల పోరాట స్ఫూర్తికి నిదర్శనమే రామ ప్రాణ ప్రతిష్ఠ అన్నారు.

చెన్నై, బెంగళూరుల్లో దట్టమైన పొగ మంచు

- అనేక విమానాలు రద్దు, దారి మళ్లింపు



న్యూఢిల్లీ : చెన్నై, బెంగళూరు నగరాలను ఆదివారం ఉదయం నుంచి దట్టమైన పొగ మంచు కమ్మేసింది. దీంతో రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ముఖ్యంగా విమానయానానికి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ రెండు విమానాశ్రయాల నుంచి అనేక విమానాలను రద్దు చేయగా, మరికొన్నింటిని దారి మళ్లించారు. చెన్నై విమానశ్రయం నుంచి 14 విమాన సర్వీసులను రద్దు చేశామని, ఐదు విమానాలను దారి మళ్లించామని, మరో 17 విమానాలు ఆలస్యంగా నడిచాయని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 4:30 గంటల నుంచి 7:50 గంటల వరకూ పూర్తిగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకున్నాయని, దృశ్యమానత 100 మీటర్ల లోపునకు దిగజారిందని అధికారులు వెల్లడించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కూడా అనేక విమానాలు రద్దు చేయడం లేదా దారి మళ్లించడం చేశారు. ఢిల్లీకి వెళ్లవలసిన ఏడు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. చెన్నైకు వెళ్లవలసిన ఒక విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. పొగమంచు కారణంగా ఆదివారం 44 విమానాలు ఆలస్యంగా నడిచాయని అధికారులు తెలిపారు.

భూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం

- ప్రతి గ్రామంలోనూ భూ న్యాయ శిబిరం నిర్వహణ : యాచారంలో పైలెట్ ప్రాజెక్టు అంకురార్పణలో లీఫ్స్ సంస్థ అధ్యక్షులు భూమి సునీల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా, భూ చట్టాలను రైతులకు చుట్టాలుగా మార్చడమే ధ్యేయంగా యాచారం మండలంలో పైలెట్ ప్రాజెక్టుకు అంకురార్పరణ చేస్తున్నామని లీఫ్స్ సంస్థ అధ్యక్షులు, ధరణి కమిటీ సభ్యులు, భూ చట్టాల నిపుణులు భూమి సునీల్ తెలిపారు. క్షేత్రస్థాయిలోని భూ సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను అన్వేషించాలనే సంకల్పంతో భూ న్యాయ శిబిరాలకు శ్రీకారం చుట్టామన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ (సీఎంఆర్ఓ) వి.లచ్చిరెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డితో కలిసి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. భూ సమస్యల వివరాల నమోదుకు సంబంధించిన దరఖాస్తు ఫారాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. వ్యవసాయ భూమి కలిగిన ప్రతివారు ఒక్కసారైనా ఈ భూ హక్కుల పరీక్ష చేయించుకోవాలని పిలుపునిచ్చారు. తమ భూ హక్కులను కాపాడుకోవడంతో పాటు భూ సమస్యల నుంచి బయటపడే మార్గం తెలుస్తుందన్నారు. సమస్యేంటి? చట్టప్రకారం సమస్యకు పరిష్కార మార్గమేంటి? ఎవరిని సంప్రదించాలి? లాంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ఈ భూ న్యాయ శిబిరానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా యాచారం మండల పరిధిలోని 21 గ్రామాల్లో భూ న్యాయ శిబిరాలు నిర్వహిస్తామనీ, అందులో గుర్తించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఎవరైనా రైతులు ఫోన్ చేస్తే భూ సమస్యల పరిష్కారానికి ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్నామన్నారు. సీసీఎల్ఏ ధరణి ప్రాజెక్టు డైరెక్టర్ (సీఎంఆర్ఓ) వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఈ క్రమంలోనే రైతులకు సంబంధించిన అంశాలపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని చెప్పారు. భూ న్యాయ శిబిరం కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోదండరెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో సమస్యలు, సవరణలపై అధ్యయనం చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. భూ న్యాయ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో లీఫ్స్ సంస్థ ఉపాధ్యక్షులు జీవన్‌రెడ్డి, న్యాయవాదులు మల్లేశం, ప్రవీణ్, శ్రీకాంత్, సలహాదారు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బీఆర్ఎస్ చీలిక

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముట్టుకునే ధైర్యం ఉందా? : బండిసంజయ్‌కి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ త్వరలోనే రెండుగా చీలిపోతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఒక పార్టీకి సంబంధించిన సమాచారం మరో పార్టీకి తెలుసునని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారంటూ బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలను పొన్నం తిప్పికొట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముట్టుకునే దమ్ముందా? అని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఏమీ లేదని స్పష్టం చేశారు. 'బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అంటే ఇన్నాళ్లు కొందరు నమ్మలేదు కానీ బండి సంజయ్ వ్యాఖ్యల వల్ల ఇప్పుడు అందరూ నమ్ముతున్నారు' అని వ్యాఖ్యానించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్, బోయినపల్లి వినోద్‌కుమార్, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. ఈ అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'బండి సంజయ్ ఏమైనా జ్యోతిష్యం చదివారా? మా పార్టీ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారో మీకెందుకు?. ఇక్కడ కాంగ్రెస్ ఉంది. కేంద్రంలోనూ కాంగ్రెస్ రావాలి' అని ఆశాభావం వ్యక్తం చేశారు.

కుట్రలు చేస్తే నామరూపాలు లేకుండా చేస్తారు : అద్దంకి దయాకర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తే ఏ పార్టీ అయినా ప్రజలే నామరూపాలు లేకుండా చేస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ హెచ్చరించారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బీజేపీ, టీఆర్ఎస్‌కు మధ్య ఉన్న మైత్రిని మరొకసారి బయటపెట్టాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అనైతిక రాజకీయంపై తమ పార్టీకి స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. ఆ పార్టీలకు మించి తమ పార్టీ రాజకీయం చేయగలదని గుర్తు చేశారు. ఇది ప్రజల ప్రభుత్వమనీ, ప్రజలే అన్ని విధాలుగా కాపాడుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైపు కన్నెత్తి చూసినా, హాని చేయాలని తలపించిన ప్రజలే సమాధానం చెప్తారని హెచ్చరించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఖండించారు.

శాసనసభ వ్యవహారాల సలహాదారుగా సూర్యదేవర ప్రసన్నకుమార్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసనసభ వ్యవహారాల సలహాదారుగా సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో సేవలు అందించారు. ఐదేండ్లపాటు లోక్‌సభ స్పీకర్ ఓఎస్‌డీగా విధులు నిర్వహించారు. ఢిల్లీ శాసనసభకు సేవలు అందించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆయన వివిధ ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించారు.

ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ కార్యదర్శిగా సదానందంగౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శిగా జి.సదానందం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఈ మేరకు ఎస్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పర్వత్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో జరిగిన ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ సమావేశాల్లో ఈ ఎన్నిక జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సదానందం గౌడ్ ఎస్‌టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాలానుగుణంగా విద్యలో, బోధనలో వస్తున్న మార్పులపైనా, తరగతి గదుల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపైనా ఏఐఎస్‌టీఎఫ్ విస్తృతంగా పరిశోధనలు చేసి ఆ పత్రాలను ప్రభుత్వాలకు అందజేస్తున్నదని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ రంగ సమస్యలపైనా అధ్యయనం చేస్తూ అనేక పోరాటాలను చేస్తున్నదని పేర్కొన్నారు. అలాంటి కీలకమైన ఏఐఎస్‌టీఎఫ్‌లో మూడు దశాబ్దాల కిందట తెలుగు రాష్ట్రాల నుంచి శ్యాంసుందర్‌రావు ఈ పదవి చేపట్టారనీ, ప్రస్తుతం ఆ పదవి సదానందం గౌడ్‌ను వరించిందని తెలిపారు. ఇది ఎస్‌టీయూకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. సదానందంగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

గుండె పోటుతో ఆటోడ్రైవర్ మృతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని మీదికొండలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన వేముల సత్యనారాయణ (55) ఆటో నడుపుకుంటూ, భార్య, ముగ్గురు కూతుళ్లను పోషిస్తున్నాడు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తేవడంతో, ఆటో నడవక, పూట గడవక, పండుగ వేళ సైతం గిరాకీ లేకపోవడంతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మరణించినట్టు తెలిపారు. ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు గుర్రం మధు మోహన్, జయపాల్ ఆటో యూనియన్ కార్మికులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి 20లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూనియన్ అధ్యక్షులు మంద ఎల్లస్వామి, కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్, గట్టుమల్లు, పొన్నం మధు, రాజు, ఆకుల చంద్రమౌళి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు బస్సులో రూ. 13 లక్షల చోరీ

- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఓ ప్రైవేట్ బస్సులో గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డ ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సారంగాపూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ప్రయివేటు బస్సులో భారీ చోరీ జరగడంతో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. వివరాలిలా ఉన్నాయి.. ఆదివారం ఉదయం 6 గంటలకు ఓ ప్రయివేట్ బస్సు ముంబయి నుంచి జగిత్యాల వెళ్తోంది. అయితే ఆ బస్సులో హనుమంతు అనే వ్యక్తి సుమారు రూ.13 లక్షలు తీసుకొని జగిత్యాలకు ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో సారంగాపూర్ డైరీ ఫార్మ్ వద్ద ప్రయాణికులు చాయి తాగేందుకు బస్సు దిగారు. ఇదే అదునుగా భావించిన దుండగుడు హనుమంతు బ్యాగును అపహరించుకుపోయాడు. దీంతో బాధితుడు ఆరవ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రయివేట్ బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. బస్సులో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించారు. గుర్తుతెలియని దుండగుడు సీసీ కెమెరాకు చెయ్యి అడ్డు పెట్టి దొంగతనానికి పాల్పడినట్టుగా పోలీసులు నిర్ధారించారు. సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

మధుసుధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి నారపాక సురేందర్ ఫిర్యాదు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ విధుల్లో ఉంటూ...ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఎన్నికల కోడ్‌ను ఉల్లఘించిన రంగారెడ్డి సరూర్‌నగర్ ప్రభుత్వ కళాశాల జూనియర్ లెక్చరర్ మధుసూధన్‌రెడ్డి (సస్పెండ్)తోపాటు మరో తొమ్మిది మంది ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది నారపాక సురేందర్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల ముఖ్యఅధికారి వికాస్‌రాజ్‌కు లిఖిత పూర్వకంగా ఆయన ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్‌ను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశించారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలంటూ వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించినట్టు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 16న తీర్పు



న్యూఢిల్లీ : అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-ఎ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా తనపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసును కొట్టేయాలంటూ ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 16న తీర్పు వెలువరించనుంది. ఈ కేసును జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించి అక్టోబరు 17న తీర్పు వాయిదా వేసింది.

ఈ అంశంతో ముడిపడిన రెండు కేసుల విచారణ (ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన కేసు, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఏపీ ప్రభుత్వం వేసిన కేసు) ఈ నెల 17, 19వ తేదీల్లో విచారణకు రానున్నందున సుప్రీంకోర్టు వాటికంటే ముందు 17-ఎపై నిర్ణయాన్ని వెలువరించనుంది. రెండు కేసులనూ అక్టోబరు 17కి వాయిదా వేసింది. దసరా, దీపావళి, శీతాకాల సెలవుల వల్ల తీర్పు వాయిదా పడుతూ వచ్చి ఎట్టకేలకు ఈనెల 16న వెలువడనుంది.

ఛత్తీస్‌గఢ్‌లో డ్రోన్లతో దాడులు..!



- మావోయిస్టుల ఆరోపణ..

బీజాపూర్ : కేంద్రం వైమానిక దాడులకు పాల్పడుతోందని మావోయిస్టులు ఆరోపించారు. సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని మెట్టగూడ, ఎరన్‌పల్లి, బొట్టేటాంగ్‌లలో డ్రోన్‌తో బాంబు దాడి జరిపినట్లు సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ అధికార ప్రతినిధి సమ్మ ఓ లేఖలో ఆరోపించారు. ఈ నెల 13న ప్రజలు సంక్రాంతి జరుపుకుంటుండగా.. బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలోని పొలాలు, అటవీ ప్రాంతంలో డ్రోన్ నుంచి బాంబు పడ్డాయని ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో ఆర్ఎస్ఎస్-బీజేపీ బుల్డోజర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేలాది మంది పోలీసులను మోహరించి కొత్త క్యాంపులు నిర్వహిస్తున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

వందలాది బుల్ డోజర్లు, పొక్లెయిన్లు, వాహనాలు వినియోగించి అడవులను ధ్వంసం చేసి క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారని.. వాటి కోసం కల్వర్టులు, రోడ్లు, టవర్లు నిర్మిస్తున్నారన్నారు. గిరిజన ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ఆదేశాల మేరకే ఇదంతా జరుగుతోందని.. కార్పొరేట్ కంపెనీల కోసమే సీఎం గిజన ముసుగు వేసుకున్నారని సమ్మ విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ విధానమే కార్పొరేట విధానమని.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఆదివాసీల ప్రాబల్యం ఉన్న, అపారమైన ఖనిజ నిల్వలు అపారంగా ఉన్నాయని.. ఈ నిల్వలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా ప్రయత్నాలు చేస్తుందని మావోయిస్టులు ఆరోపించారు. అభివృద్ధి అంటూ ఢంకా బజాయించేది ఇందుకేనంటూ విమర్శించింది.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

సంక్రాంతి కోడీ సై..!

హద్దులు దాటుతున్న పందెం కోళ్లు

కోర్టులు వద్దన్నా...పోలీసులు అడ్డుకున్నా ఆగని పందేలు



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సంక్రాంతి అంటే భోగి మంటలు, ముగ్గులు, వివిధ రకాల వంటకాలే కాదు. కోడి పందేలూ ప్రధానభాగమయ్యాయి. ఏటా మాదిరిగానే ఈ సారి కూడా కోడి పందేల జోరు ఊపందుకుంది. భోగి రోజే కోడి పందేలు షురూ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌తో పాటు సరిహద్దు ప్రాంతాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిలాల నుంచి కూడా కోడి పందేలకు హాజరవుతున్నారు. చంకన పుంజులు పెట్టుకుని పందెం రాయుళ్ల పరుగులు పెడుతున్నారు. కోర్టులు వద్దన్నా...నిషేధాజ్ఞలు ఉన్నా...పోలీసులు అడ్డుకున్నా కోడి పందేలు జోరు ఆగడం లేదు. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బరుల్లో పుంజులు బరిలోకి దిగుతూనే ఉన్నాయి. కత్తులు కట్టి కొందరు...కత్తులు లేకుండా మరికొందరు పందేలు వేస్తున్నారు. అడ్డంకులెన్నున్నా అధిగమించి పామాయిల్, జీడిమామిడి తోటల్లో పందేలు నిర్వహిస్తున్నారు. పోలీసుల కంటపడకుండా గుట్టుచప్పుడు పనికానిస్తున్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి కోడి పందేలకు సంపన్నుల పిల్లలు, పలువురు రాజకీయ, వాణిజ్య ప్రముఖులు సైతం కార్లలో వెళ్లి మరీ చేతి చమురు వదిలించుకుంటుండటం గమనార్హం. కోట్లలోనే ఈ పందేలు సాగుతున్నాయి. ఒకప్పుడు దసరా నుంచి సంక్రాంతి వరకు కొనసాగిన కోడిపందేలను కోర్టులు, ప్రభుత్వాలు నియంత్రించడంతో ప్రస్తుతం చాలావరకు తగ్గాయి.

బరుల్లోకి దిగేందుకు భారీగా సన్నద్ధం

పందెం కోళ్లకు కత్తులు కట్టడంలో నిపుణులను పోలీసులు బైండోవర్ చేసినా... ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూనే ఉన్నారు. ఈ కత్తులను కూడా ప్రత్యేకంగా తయారు చేయిస్తారు. జాతి కోడి పుంజులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి కయ్యానికి కాలు దువ్వేలా సిద్ధం చేశారు. అశ్వారావుపేట, పెనుబల్లి, సత్తుపల్లి, దమ్మపేట మండలాల్లోని పలుచోట్ల పందెం కోళ్ల పారాలు నిర్వహిస్తున్నారు. తమిళనాడులోని సేలం జిల్లా నుంచి ప్రత్యేకంగా కోడిగుడ్లను తీసుకొచ్చి పొదిగించి... స్థానికంగా మేలుజాతి కోళ్లతో బ్రీడ్ చేసి వాటి పిల్లలను ప్రత్యేకంగా పెంచుతున్నారు. కర్నూలు జొన్నలు, జీడిపప్పు, పిస్తా, బాదంపప్పు తదితర బలవర్ధక ఆహారంతో ప్రత్యేకంగా పుంజులను పెంచి పందేనికి సిద్ధం చేశారు. కొందరు ఆంధ్రాలోని గోదావరి, నెల్లూరు జిల్లాల నుంచి కూడా పుంజులు తీసుకు వస్తుండటం గమనార్హం.

సై..సై...

పందెంరాయుళ్లు సై..సై అంటూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. ఉమ్మడి జిల్లా సరిహద్దులో బరులు చేసుకున్నారు. అశ్వారావుపేట, వినాయకపురం, నారంవారిగూడెం, తిరుమలకుంట, జమ్మిగూడెం, దమ్మపేట, నాగుపల్లి, పట్వారీగూడెం, పెద్దగొల్లగూడెం, వడ్లగూడెం, సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లోని మేడిశెట్టివారిపాలెం, ముత్తగూడెం, చంద్రుగొండ, ములకలపల్లి మండలాల్లో పలుచోట్ల పందేలు నిర్వహిస్తున్నారు. ఇటు అశ్వారావుపేట మండల సరిహద్దు ఆంధ్రప్రదేశ్‌లోని జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, దమ్మపేట సరిహద్దులోని రాఘవపురం, చింతంపల్లి, సీతానగరం, పట్టాయిగూడెంలో పందేలు జోరుగా సాగుతున్నాయి. ఏటా సంక్రాంతి మూడురోజులు రోజుకు రూ.కోటి చొప్పున మూడు, నాలుగు కోట్లు చేతులు మారుతాయి. పెద్దబరుల్లోనే కాకుండా పైపందేలు సైతం రూ.వేలల్లో కాస్తుంటారు.

కుక్కుటశాస్త్రం ఆధారంగా...


కుక్కుటశాస్త్రం ఆధారంగా పందేలు నిర్వహిస్తారు. నల్లని ఈకల కాకి, ఎర్రని ఈకల డేగ, పసుపు ఈకల నెమలి, నలుపు, ఎరుపు ఈకల కౌజు, తెల్లని ఈకల సేతువ, ఎరుపు, బూడిదరంగు మైల, ముంగిస, అబ్రాసు, పచ్చకాకి, నలుపు, ఎరుపు కాకిడేగ ఇలా రకరకాల పుంజులను కుక్కుటశాస్త్రం ఆధారంగా బరుల్లో దించుతారు. సమయాన్ని బట్టి ఏ కోళ్లు గెలుస్తాయో వాటిని ప్రవేశపెడతారు. ముసుగు పందెం, కత్తి పందెం, విడికాళ్లు, జోడి పందెం, చూపుడు పందెం ఇలా పలు రకాలుగా పందేలు వేస్తారు. పుంజు తీరును బట్టి వాటిపై పందెం ఉంటుంది. బరుల్లో ఉండి కొందరు, బరి బయట మరికొందరు పందేలు కాస్తారు.

ఆధ్యాత్మిక రంగాల్లో రాజకీయ జోక్యం తగదు

- పూరి శంకరాచార్య



న్యూఢిల్లీ : మతపరమైన, ఆధ్యాత్మిక రంగాల్లో రాజకీయ జోక్యం ఆమోదయోగ్యం కాదని, రాజ్యాంగం కూడా ఈ విధానాన్ని అనుమతించదని పూరి శంకరాచార్య స్వామి నిశ్చలానంద సరస్వతి వ్యాఖ్యానించారు. జనవరి 22న అయోధ్యలో నిర్వహించే ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి తాను హాజరుకానని మరోసారి స్పష్టం చేశారు. శనివారం పశ్చిమబెంగాల్‌లోని గంగాసాగర్ మేళాలో మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాల్లో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా పూరీ శంకరాచార్య మీడియాతో మాట్లాడారు. పీఠాధిపతిగా తాను ఎక్కడికి వెళ్లాలి, ఏ విషయంలో జోక్యం చేసుకోవాలి. ఏమి తినాలి అనే విషయాల్లో కొన్ని పరిమితులు ఉంటాయని చెప్పారు. " రాజకీయ నేతలకు పరిమితులు ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం వారికి నిర్దిష్టమైన బాధ్యతలు ఉంటాయి. మతపరమైన, ఆధ్యాత్మిక రంగాలకు కూడా నియమాలు, పరిమితులు ఉన్నాయి. వాటిని అనుసరించాల్సి వుంటుంది. రాజకీయ నేతలు ప్రతి రంగంలోనూ జోక్యం చేసుకోవడం పిచ్చితనం. రాజ్యాంగం ప్రకారం ఇది క్రూరమైన నేరం" అని అన్నారు. విగ్రహ ప్రతిష్టకు సంబంధించినంతవరకు గ్రంధాల ప్రకారం కొన్ని నిర్దిష్ట నియమాలు ఉన్నాయని, దేశాధ్యక్షుడైనా, ప్రధాని అయినా సరే వాటిని పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రచారం కోసం ఈ నిబంధనలను అతిక్రమించడం తిరుగుబాటు చర్య అవుతుందని అన్నారు. ఆగస్ట్ 22న జరగనున్న రామమందిర ప్రారంభోత్సవానికి హాజరయ్యే విషయంలో నలుగురు శంకరా చార్యుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఆ కార్యక్రమానికి హాజరుకాకుండా తాను ఎవరినీ ఆపేది లేదని స్పష్టం చేశారు.



ఏపీలో అసైన్డ్ భూములపై త్రిసభ్య కమిటీ

- విస్తీర్ణం హెచ్చు తగ్గుల నిర్ధారణ కోసం నియామకం
- 20లోగా కమిటీకి నివేదించాలి

అమరావతి : ఏపీలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ (భూయాజమాన్యపు హక్కులు) కల్పించే ప్రక్రియలో భూవిస్తీర్ణంలో హెచ్చు తగ్గులు నివారించేందుకు ప్రభుత్వం తాజాగా జిల్లాల వారీగా త్రిసభ్య కమిటీని నియమించింది. ఆయా జిల్లాల్లో సంబంధిత జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్‌ఓ), జిల్లా రిజిస్ట్రార్ (డిఆర్) జిల్లా జాయింట్ రిజిస్ట్రార్ (ఆర్‌ఓ) ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు. జిల్లా కలెక్టర్లకు వచ్చే ఫిర్యాదులను కార్యాలయంలో రిజిస్టర్‌లో నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో నమోదైనా, కాకపోయినా రిజిస్టర్ డాక్యుమెంట్స్ ఆధారంగా నమోదు చేసి కమిటీకి నివేదించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు సంబంధించి ఈనెల 13న సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి త్రిసభ్యకమిటీని నియమిస్తూ విధి విధానాలు జారీ చేశారు. భూములకు యాజమాన్యపు హక్కుల కల్పించే ప్రక్రియను ఈనెల 18లోగా పూర్తి చేయాలని, 20కల్లా కలెక్టర్లకు వచ్చిన అభ్యంతరాలను పూర్తి చేసి కమిటీకి నివేదించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అసైన్డ్ భూముల పట్టాలు పొంది 20 సంవత్సరాలు దాటిన భూ యజమానులకు సంబంధించి సర్వే నెంబర్లను (నిషేధిత భూముల జాబితా నుంచి) తొలగింపు ప్రక్రియ జరుగుతోంది. రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి క్షేత్రస్థాయిలో భూముల విస్తీర్ణంలో తేడాలు వస్తున్నట్లు రైతుల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో రెవిన్యూ శాఖ అప్రమత్తమైంది. నిషేధిత జాబితా నుంచి తొలగింపు ప్రక్రియను సర్వే నెంబర్ల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కసరత్తు వేగవంతం చేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈనేపథ్యంలో ఆయా భూములకు సంబంధించి భూయాజమాన్యపు హక్కులు కల్పించేందుకు చివరిగా జిల్లా రిజిస్ట్రార్లకు పంపే జాబితాను మరొకసారి వెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. కమిటీలో వెబ్‌ల్యాండ్ స్థితిగతులను ఆన్‌లైన్‌లో ప్రస్తావించకుండా జిల్లా కలెక్టర్లు నుంచి తొలగించడానికి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా రిజిస్టర్ చేసే అధికారులందరూ పత్రాలను నమోదు చేయాలని తొలగించాలని ప్రభుత్వం పేర్కొంది. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా నీటి సంఘాల పరిధిలోని 11,266 ఎకరాల భూములకు సంబంధించి అసైన్డ్ పట్టాల విషయంలో పట్టాదారు కాలమ్ వద్ద ప్రభుత్వ భూమి, లేక గయాలు, మిగులుభూమి, పట్టాదారు పేరు లేకుండా ఖాళీగా ఉంచడం లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవంగా సాగు దారులు ఎవరున్నారో వారిని గుర్తించి ఆయా భూ యజమానుల పేర్లతో భూ యాజమాన్యపు హక్కులు కల్పించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.

జిల్లాల వారీగా జిల్లాసబ్ రిజిస్ట్రార్లకు పంపిన భూముల జాబితా ఇలా

రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు ప్రభుత్వాలు అర్హులైన పేదలకు 27.14లక్షల ఎకరాల భూములకు పట్టాలిచ్చింది. గతేడాది నవంబరు నెలలో నూజివీడు సభలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 1521లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగింపులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇది ఇలా ఉంటే రెవిన్యూ శాఖ రాష్ట్రవ్యాప్తంగా సరైన రికార్డులు, భూమి తనదేనని చూపే డాక్యుమెంట్లు చూపలేదనే కారణంతో 11.61 ఎకరాల భూములున్నట్లు గుర్తించింది. తాజాగా ఈనెల 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 7.60 వేల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు అన్ని అర్హతలున్నట్లు రెవిన్యూశాఖ గుర్తించింది. అందులో 4.42 లక్షల ఎకరాల జాబితాలను జిల్లా రిజిస్ట్రార్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు జాబితాలను పంపారు. మరో 3.21లక్షల ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి జాబితాను



సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్మానుష్యంగా మారిన హైదరాబాద్ ఫ్లైఓవర్లు...



సరిహద్దులో ఉద్రిక్తతల వేళ..

- ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం

సియోల్: ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. సరిహద్దుల్లో లైవ్ ఫైర్ డ్రిల్స్ నిర్వహించడం దీనికి కారణమైంది. ఈ పరిణామాల నడుమే కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం ఓ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. దాదాపు నెల రోజుల వ్యవధిలో ఇది మొదటి మిస్సైల్ ప్రయోగం. దక్షిణ కొరియా సైన్యం దీన్ని ధ్రువీకరించింది. జపాన్ రక్షణశాఖ సైతం ఈ విషయాన్ని వెల్లడించింది. చివరిసారి గతేడాది డిసెంబరు 18న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ని ఉత్తర కొరియా పరీక్షించింది.

అణ్వే శతఘ్ని గుండ్లు కాదు..శబ్దాలు సృష్టించాం

కిమ్ బలగాలు ఇటీవల పశ్చిమ తీరంలో పెద్దఎత్తున పేలుళ్లు జరుపుతూ సైనిక విన్యాసాలు నిర్వహించాయి. దీంతో కొరియా ద్వీపకల్పం వేడెక్కింది. దక్షిణ కొరియా సైతం దీటుగా సమాధానం చెప్పింది. వాషింగ్టన్, సియోల్‌లు కవ్విస్తే.. వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా కిమ్ జోంగ్ ఉన్ తన సైన్యానికి పిలుపునిచ్చారు. ఏప్రిల్‌లో దక్షిణ కొరియా పార్లమెంటు ఎన్నికలు, నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో ఉ.కొరియా మరిన్ని క్షిపణి ప్రయోగాలు చేపట్టే అవకాశం ఉందని సైనిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆదాయ పంపిణీలో అసమానతలు

దినసరి వేతనాల్లో భారీ వ్యత్యాసం | స్వయం ఉపాధిలోనూ అంతంతే




న్యూఢిల్లీ : దేశంలో మహిళా కార్మికుల కూర్పులో మార్పు చోటుచేసుకుంటోంది. వృద్ధులు, విద్యార్హతలు తక్కువగా ఉన్న వారు పనులకు దూరమవుతుంటే యువతులు, విద్యావంతులు కార్మిక శక్తిలో భాగస్వాములవుతున్నారు. 1983లో దేశంలో సుమారు 33% మంది గ్రామీణ మహిళలు జీతాలు తీసుకుంటూ ఉపాధి పొందారు. అయితే 2017 నాటికి ఇది 20%కి పడిపోయింది. అప్పటి నుండి గ్రామీణ భారతంలో ఉపాధి రేటు పెరుగుతోంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే మహిళల్లో దినసరి వేతన కార్మికుల సంఖ్య తగ్గిపోతుంటే స్థిరమైన వేతనాలు పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఫలితంగా పురుషులు, మహిళల మధ్య ఆదాయ వ్యత్యాసం తగ్గుతోంది.

2021-22లో స్థిరమైన జీతాలు తీసుకుంటున్న పురుషుల సగటు నెలసరి ఆదాయం రూ.17,910 కాగా మహిళల ఆదాయం రూ.13,666. అదే రోజువారీ వేతనాలు పొందే వారిలో ఈ వ్యత్యాసం బాగా అధికంగా ఉంది. పురుషులు సంపాదించే దానిలో కేవలం 60% మాత్రమే మహిళలు పొందుతున్నారు. ఉదాహరణకు మహిళలు రోజుకు రూ.230 మాత్రమే సంపాదిస్తుంటే పురుషులు మాత్రం రూ.358 పొందుతున్నారు. దురదృష్టవశాత్తూ సంస్కరణల అనంతర కాలంలో స్వయం ఉపాధి పొందిన మహిళల వాటా స్థిరంగా ఉంది. అయితే ఇది కోవిడ్, ఆ తర్వాత కాలంలో కొంత పెరిగింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే స్వయం ఉపాధి పొందుతున్న పురుషులు ఆర్జిస్తున్న మొత్తంలో కేవలం 40% మాత్రమే మహిళలు సంపాదించగలుగుతున్నారు. స్వయం ఉపాధి పొందుతున్న పురుషులు నెలకు సగటున 12,099 సంపాదిస్తుండగా మహిళలు మాత్రం కేవలం రూ.4,809 మాత్రమే ఆర్జిస్తున్నారు.

ఆదాయ పంపిణీలో ఈ అసమానతలకు కారణం ఏమిటి? స్వయం ఉపాధి పొందుతున్న వారు, స్థిరమైన జీతాలు పొందుతున్న వారు, రోజువారీ సంపాదనతో జీవిస్తున్న వారు...ఇలా ఈ మూడు తరగతులకు చెందిన పురుషులు, మహిళల ఆదాయాల మధ్య వ్యత్యాసాలు వేర్వేరుగా ఉంటున్నాయి. స్థిరమైన జీతాలు పొందుతున్న వారికి సంబంధించి పురుషులు సంపాదిస్తున్న దానిలో సగటున 90% వరకూ మహిళలు పొందుతున్నారు. అదే స్వయం ఉపాధి పొందుతున్న వారిలోనూ, రోజువారీ సంపాదన పొందే వారిలోనూ ఈ అంతరం అధికంగా ఉంటోంది.

ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే రెండవ, మూడవ త్రైమాసిక కాలాల్లో మాత్రం ఆదాయ అంతరాలు తగ్గుతున్నాయి. దీనికి రెండు కారణాలు ఉండవచ్చు. లేబర్ మార్కెట్‌లో లింగ వివక్ష తగ్గుతూ ఉండవచ్చు. యజమానులు పురుషులను, మహిళలను సమానంగానే చూస్తుంటారు. లేదా మహిళల పని స్వభావం మారుతూ ఉండవచ్చు. ఎందుకంటే విద్యావంతులు, వృత్తిపరమైన నైపుణ్యం ఉన్న వారు లేబర్ మార్కెట్‌లో ప్రవేశించారు. ఇతర రంగాలకు సంబంధించి వ్యవసాయంలో తక్కువ మంది, సేవల రంగంలో ఎక్కువ మంది మహిళలు పనిచేస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో భూకంపం ..



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ ఏరియాలో భూమి స్వల్పంగా కంపించింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.18 గంటల సమయంలో భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై తీవ్రత 3.1గా నమోదైందని సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలకు తెలియాల్సి వుందని అధికారులు తెలిపారు.

ఎంపీ లావుకు బుజ్జగింపు!

- నర్సరావుపేటలో పోటీపై మంతనాలు



గుంటూరు : నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మార్పుపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. గుంటూరుకు మారాలనే పార్టీ అధిష్టానం ప్రతిపాదనను ఆయన నిరాకరించారు. నర్సరావుపేట నుండి కాకుంటే పోటీ నుంచి విరమించుకుంటానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీకృష్ణదేవరాయులును టీడీపీలోకి తీసుకుని నర్సరావుపేట ఎంపీ టికెట్ ఇచ్చేందుకు ఆ పార్టీ నాయకులు ప్రయత్నించారు. ఇది తెలిసిన వైసీపీ అగ్రనాయకులు ఒక మెట్టు దిగారు. రాష్ట్రంలో ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు వైసీపీని వీడుతున్న వేళ శ్రీకృష్ణదేవరాయులు పార్టీ నుంచి వెళ్లిపోతే నష్టం జరిగే ప్రమాదం ఉండడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఆదివారం గుంటూరులోని ఎంపీ నివాసానికి వచ్చిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆయనతో విస్తృత మంతనాలు జరిపారు. పార్టీలోనే ఉండాలని, నర్సరావుపేట నుంచి పోటీకి ఏపీసీఎంను ఒప్పిస్తామని తెలిపారు. తాను నర్సరావుపేటలో ఎన్నో ప్రాజెక్టులు తెచ్చానని, రానున్న ఐదేళ్లలో ఈ పనులను పూర్తి చేసేందుకు మరోసారి ఇక్కడే పోటీ చేస్తే గెలిసే అవకాశం ఉంటుందని, ఇప్పుడు గుంటూరుకు మారిస్తే కష్టమని శ్రీకృష్ణదేవరాయులు వాదిస్తున్నారు. అయితే, గుంటూరులో పోటీ చేయకపోతే శ్రీకృష్ణదేవరాయులు స్థానంలో నర్సరావుపేటకు బీసీ అభ్యర్థిని నిలబెట్టాలని సీఎం జగన్ నిర్ణయించారు. అధిష్టానం మెత్తపడకపోవడంతో టీడీపీలోకి వెళ్లేందుకు శ్రీకృష్ణదేవరాయలు ప్రయత్నాలు ప్రారంభించారు. అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటనా రాకపోవడంతో ప్రతిష్టంభన కొనసాగుతోంది.

గబ్బిలాల నుంచి మానవులకు సోకే కొత్త వైరస్..!



జెనీవా : గబ్బిలాల నుంచి మానవులకు సోకే ప్రమాదం ఉన్న మరో కొత్త వైరస్‌ను థాయ్‌లాండ్‌లో గుర్తించినట్లు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న 'ఎకోహెల్త్ అలయన్స్' అనే పరిశోధనా సంస్థ తెలిపింది. దీన్ని ఇంతకు ముందెప్పుడూ చూడలేదని ఇటీవల జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ పీటర్ దస్జాక్ వెల్లడించారు.

డిసెంబర్‌లో 10 వేల కరోనా మరణాలు..!

గత నెలలో ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరిగిన సంగతి విదితమే. డిసెంబర్‌లో దాదాపు 10 వేల మరణాలు నమోదయ్యాయని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. కొత్త ఉపవేరియంట్ జెఎన్.1 వ్యాప్తితోపాటు సెలవుల నేపథ్యంలో ప్రజలు గుమిగూడటమే అందుకు కారణమని వివరించింది. ఈ నేపథ్యంలో సంస్థ నిర్వహించిన అత్యవసర సమావేశంలో పీటర్ కొత్త వైరస్ గురించి వెల్లడించారు.

కరోనా స్థాయిలో వ్యాపించే సామర్థ్యం

కరోనా స్థాయిలో వ్యాపించే సామర్థ్యం తాజాగా గుర్తించిన కొత్త వైరస్‌కూ ఉందని పీటర్ తెలిపారు. థాయ్‌లాండ్‌లో ఓ గుహలోని గబ్బిలాల్లో దీన్ని గుర్తించినట్లు చెప్పారు. స్థానిక రైతులు ఈ గుహ నుంచి గబ్బిలాల ఎరువును పంట పొలాల్లో ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఎరువులోనే ఆ వైరస్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మనుషులతో తరచూ కాంటాక్ట్‌లోకి వస్తున్న ఈ వైరస్ భవిష్యత్‌లో అత్యవసర పరిస్థితులను తీసుకొచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.

మరో బోయింగ్ విమానం అత్యవసర ల్యాండింగ్

- అద్దంలో పగుళ్లు రావటంతో...
- జపాన్‌లో ఆల్ నిప్పాన్ ఎయిర్‌వేస్ విమానం..



టోక్యో : ఆల్ నిప్పాన్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 737-800 కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు కనిపించడంతో పైలట్లు అత్యవసర ల్యాండింగ్ చేశారు. శనివారం జపాన్‌లో ఈ ఘటన జరిగింది. విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారని సంస్థ తెలిపింది. "సపోరో-న్యూ చిటోస్ నుంచి తొయామకు బయల్దేరిన ఫ్లైట్ 1182 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు కనిపించాయి. అప్రమత్తమైన పైలెట్లు విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 59 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ 9 శ్రేణిలోనిది కాదు" అని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికాలో గత వారం అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమాన డోర్ ప్లగ్ గగనతలంలో ఊడిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ చేసిన సంగతి తెలిసిందే.

కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారం ప్రభుత్వాలే నిర్వహించాలి

- డీఎస్ఎంఎం జాతీయ నాయకులు శ్రీనివాసరావు
- కేవీపీఎస్(ఏపీ) డైరీ ఆవిష్కరణ



అమరావతి : కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు ప్రచారం నిర్వహించాలని దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డీఎస్ఎంఎం) జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కేవీపీఎస్(ఏపీ) ఆధ్వర్యాన ముద్రించిన 2024 డైరీని విజయవాడలోని ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనులకు ఉన్న రక్షణ చట్టాలు కాలరాయబడుతున్నాయని, వారికి రక్షణ, భద్రత కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మనువాద మతోన్మాదుల పాలనలో దళిత, ఆదివాసీ మహిళలపై పెద్దఎత్తున దారుణమైన కులదుర హంకార దాడులు, లైంగిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడంలో పాలక పార్టీలు విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్దాయిలను కాపాడటంలో, వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని పేర్కొన్నారు. దళిత, గిరిజనులపై జరుగుతున్న నేరాల్లో తెలుగు రాష్ట్రాలు కూడా బీజేపీ పాలిత రాష్ట్రాల చెంత చేరాయని జాతీయ నేర పరిశోధన సంస్థ లెక్కల్లో అర్థమవుతుందన్నారు.



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పతంగిలను ఎగరవేశారు. నవతెలంగాణ-అంబర్‌పేట

చినతుండ్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-యాచారం



మండలం పరిధిలోని చిన్న తుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 విద్య సంవత్సర 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమ్మేళనంలో ఆనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. చిన్ననాటి ఆటలు పాటలు ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు విద్య బోధనలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బండ శ్రీనివాస్, డీ శ్రీకాంత్, ఎం ఎస్ శ్రీకాంత్, జి శివకుమార్, ఏ వెంకటేశ్, అర్ మహేందర్, జి మౌనిక, బీ భాగ్య కే మమత, మంగ, ఎం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

వంజరి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



- ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట వంజరి సంఘం కులస్తుల సంక్షేమ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు హర్షనీయ మని అంబర్‌పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేశ్ అన్నా రు. ఆదివారం అంబర్‌పేట వంజరి సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వంజరి కుల సంఘాల ఐక్యతకు కుల పెద్దలు ముందుకు రావడం హర్షణీయమని పేద విద్యార్థులకు కులసం ఘానికి వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటాన న్నారు.అనంతరం క్యాలెండర్‌ని అంబర్‌పేట కార్పొ రేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, వివిధ బీసీ కులాలు తమ కులస్తుల్లో ఐక్యత చైతన్యం తీసు కురా వడానికి డైరీలు క్యాలెండర్లు దోహదపడతాయని అంబర్ పేట వంజరి సంఘం సభ్యులు ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేష్ కోశాధికారి కాలేరు అమరేందర్ కార్యదర్శి లవంగ పెం టోజీలు అంబర్‌పేట వంజరి సంఘం అధ్యక్షులు లవంగు ఆంజనే యులు, ప్రధాన కార్యదర్శి దొరే గంగరాజు కోశాధికారి వారే బాలు వర్కింగ్ ప్రెసిడెంట్ వంజరి నాగరాజు పాల్గొన్నారు.

జీవీఆర్ కరాటే అకాడమీలో పతంగుల పంపిణీ



- డాక్టర్ జీఎస్.గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

జీవీఆర్ కరాటే అకాడమీలో సంక్రాంతి సందర్భంగా విద్యార్థులకు అకాడమీలో తల్లి దండ్రులతో పతంగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే భోగి మంటలు, రంగు రంగుల ముగ్గులు వాటి మధ్యలో గొబ్బెమ్మలు, పతంగులను గాల్లోకి ఎగిరివేయడం తెలుగు సాంప్రదాయాలకు ప్రతి రూపం సంక్రాంతి పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ లు అమృతరెడ్డి, ఘన సంతోషిణి, యోగిని, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకి అండగా ఉంటాం



- టిడిపి పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

టీడీపీ కార్యకర్తలకి నాయకు లకి కష్ట కాలంలో పార్టీని నమ్ముకొని ఉన్న వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని టీడీపీ పొలిటి బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ అధ్య క్షులు ఎడెల్లి భాను ప్రకాష్ జన్మదిననీ పురస్కరిం చుకొని కేక్ కటింగ్ చేయిం చి అనంతరం అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే పాంమెంట్ ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన నాయ కులు అరవింద్ కుమార్‌గౌడ్‌ని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు నల్లేల కిషోర్, సీనియర్ నాయకులు కిరణ్ కుమార్, ప్రదీప్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలి



- మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్ అన్నారు. శేరిగూడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల పట్ల శ్రద్ధ చూపాలన్నారు. కేవలం కాలక్షేపానికే పరిమితం కావద్దన్నారు. క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కాయితి మోహన్ రెడ్డి, ఉప్పరిగూడ సింగిల్ విండో వైస్ చైర్మన్ క్యామ శంకర్, విద్యాకమిటీ చైర్మన్ కంబాలపల్లి సురేందర్, తాటిపల్లి అంజయ్య, నిర్వాహకులు ఇప్ప నరేష్ టిల్లు, పవన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు కే మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు పొలినేని రామ్మోహన్ రావు, చేకూరి రఘు తదితర నాయకుల కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

-నవతెలంగాణ-అంబర్‌పేట

భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి

- భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల వేడుకలతో గ్రామీణ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి
- ఇంటింటా పిండి వంటలు ఘుమఘుమలాడుతున్నాయి
- గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాలు, తీరొక్క ముగ్గులతో చూడముచ్చటి ఇంటి వాకిళ్లు
- మైసిగండి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- భోగి వేడుకల్లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్



నవతెలంగాణ-ఆమనగల్

తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైన పండుగ సంక్రాంతి. ఈపండుగకు రైతన్న ఇంట్లో నవధాన్యాల సిరులు కళకళ్లాడుతాయి. సంక్రాంతి పండుగ భోగభాగ్యాలు అందించేది కావడంతో ఈపండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది ఆంగ్ల సంవత్సరంలో తొలి పండుగ సంక్రాంతి మూడు రోజుల పాటు జరుపుకుంటారు. ఈ పండుగ చలికాలంలో రావడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆదివారం భోగి పండుగ కావడంతో పిల్లలు పెద్దలు భోగి మంటలు వేశారు. భోగి సంక్రాంతి కనుమ పండుగలతో లోగిళ్లన్ని సందడిగా మారాయి. మూడు రోజుల వేడుకలతో గ్రామీణ ప్రాంతాలు కలకాలలాడుతున్నాయి ఇంటింటా పిండి వంటల ఘుమఘుమలు, వాకిళ్లలో ముత్యాల ముగ్గులు, కొత్త అల్లుళ్ల రాకతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. ఇంటి ముంగిట గొబ్బెమ్మలు, అక్కడక్కడ గంగిరెద్దుల ఆటలు, గాలిపటాలు ఇలా వివిధ రకాల కార్యక్రమాలతో సందడిగా మారాయి. ఆడపడుచులు ఇండ్ల వాకిళ్లలో ముత్యాల ముగ్గులు వేసి తీరొక్క రంగులతో నింపి చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. కాదా మొదటి రోజు భోగి రెండవ రోజు మకర సంక్రాంతి మూడవరోజు కనుమ పండుగను జరుపుకుంటారు.

ఇంటింటా పిండి వంటలు

పండుగకు వారం రోజుల ముందు నుంచి పిండి వంటలు తయారు చేస్తారు సకినాలు స్పెషల్ బియ్యం పిండి వాము ఉప్పుతో కలిపి సకినాలు తయారు చేస్తారు గారెలు పూస పిల్లలు అరిసెలు ఇలా పిండితో అనేక వంటకాలను ఇంటింటా చేస్తారు మాంసాహార ప్రియులు సజ్జలు నువ్వులతో చేసిన రొట్టెలను ఎంతో ఇష్టంగా నాటు కోడితో కలిపి తింటారు కొత్త అల్లుళ్ళు, బంధుమిత్రుల కలయికలతో సరదాగా గడుపుతారు.

ఇంటి ముంగిట గొబ్బెమ్మలు

ఇంటి ముంగిట్లో గొబ్బెమ్మలను పెట్టి అందులో నవధాన్యాలు పోస్తారు గొబ్బెమ్మకు గరకపోస గడ్డి, పువ్వు పసుపు కుంకుమలు పెట్టి అందంగా తయారు చేస్తారు. పండగ మూడు రోజులు ఇంటి ముంగిట తీరొక్క ముగ్గులతో ప్రత్యేకంగా అలంకరిస్తారు.

పిల్లల గాలిపటాలు..

సంక్రాంతి వచ్చిందంటే పిల్లలకు మహా సరదా, దసరా తర్వాత పిల్లలు ఎక్కువగా ఇష్టపడే పండుగ సంక్రాంతి. ఎక్కువ శాతం పిల్లలంతా తమ అమ్మమ్మ వాళ్ళ ఇండ్లలోకి వెళ్లి సరదాగా గడుపుతారు పట్టణాల్లో ఉన్న వారంతా పల్లెలకు చేరుకుంటారు. నిత్యం పుస్తకాలు, ఆన్లైన్ క్లాసులతో కుస్తీపట్టి అలసిన పసి హృదయాలు గాలిపటాలను ఎగురవేసి ఆనందిస్తారు. రంగురంగుల గాలిపటాలను పోటాపోటీగా ఎగురవేస్తూ కేరింతలు కొడతారు.

డూ డూ బసవన్న

అక్కడక్కడ కొన్ని గ్రామాలలో సన్నాయి పాటలతో గంగిరెద్దుల నృత్యాలతో డూ డూ బసవన్నలు ఇల్లిల్లు తిరుగుతూ ఇంటి యజమానులను ఆనందపరుస్తూ వారు ఇచ్చిన కానుకలను తీసుకుంటారు. మరి కొన్ని గ్రామాలలో హరిదాసు కీర్తనలు దర్శనమిస్తాయి. వారి వేషధారణ చూడముచ్చటగా ఉంటుంది. నడి నెత్తిపై చెంబు, తిరుమణి పట్టెలతో కాళ్ళకు కంచు గజ్జలు కట్టుకొని గళ్ళు గళ్ళు మని శబ్దం చేస్తూ ఇండ్ల వద్దకు వచ్చి చిరుతలు కొడుతూ ఆలపించే కీర్తనలను వృద్ధులు ఆసక్తిగా విని తమకు తోచిన విధంగా వారకి కానుకలు అందజేస్తారు.

భోగీ పండుగను పురస్కరించుకుని..



భోగి పండుగను పురస్కరించుకుని ఆదివారం టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలు అందరూ సుభిక్షంగా భోగ భాగ్యాలతో, పాడి పంటలతో, సుఖ శాంతులతో ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆమనగల్ మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని పేరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న గాలిపటాలు, స్వీట్ల పండగ రెండో రోజు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు నగర వాసులే కాకుండా ఇతర రాష్ట్రాల నలుమూలల నుంచి భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ గ్రామానికి చెందిన బత్తుల ఎల్లమ్మ మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆమె అంత్యక్రియల కోసం ఆదివారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేదలైన ఎల్లమ్మ అంత్య క్రియలకు ఆర్థిక సాయం చేయడం లో మృతురాలి కుటుంబ సభ్యులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డికి ధన్యవా దాలు తెలిపారు.

ఘనంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ఆదివారం మధుసూదన్ దంపతులు గోదాదేవి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి సీతారామచార్యులు, రామాలయం ధర్మకర్త బక్కోల రాణి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ చైర్మెన్ పెండం లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహ్మారెడ్డి, ఏల్లెంకి భారతమ్మ, స్థానికులు పట్నం యాదగిరి, రెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

85వ వారం మహనీయుల జ్ఞానమాల కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

మహాత్మ జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పూలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానమాల టీం సభ్యులు మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలు కొనసాగించాలంటే వారి అడుగుజాడల్లో నడుస్తూ సేవా భావంతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను భావితరాలకు తెలియపరిచేలా ముందుకు సాగాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఆదివారం కొనసాగుతున్న జ్ఞానమాల కార్యక్రమం 85వ వారానికి చేరడం శుభపరిణామం అన్నారు. అనంతరం బీజేవైఎం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా చల్లా ప్రభాకర్ మహనీయులకు పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌కు జమ్మిగడ్డ జ్ఞానమాల టీం భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మిగడ్డ జ్ఞానమాల టీం సభ్యులు తాడూరి గగన్ కుమార్, నరసింహ చారి, దయానంద్, రవి నాయక్, నరేందర్ రావు , వెంకటయ్య నాగేష్ , మెకానిక్ కొండల్ ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : బద్దం నర్సింహారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని బద్దం నరసింహారెడ్డి, కార్తీక్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అంకుషాపూర్ కె.ఆర్ క్రికెట్ మైదానంలో ఏసీఎల్ సీజన్2 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం బద్దం నరసింహారెడ్డి, కార్తీక్ రెడ్డిలు క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఆదివారం ఆడిన మ్యాచ్‌లో ఆల్ ఫ్రెండ్స్ టీంపై టైటాన్ టీం విజయం సాధించడంతో క్రీడాకారులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆట్ల లక్ష్మీనరసింహారెడ్డి, క్రీడాకారులు కెప్టెన్ మోర మల్లారెడ్డి, వైస్ కెప్టెన్ హరిత లింగారెడ్డి, సభ్యులు గోరుకంటి నరేష్, నానీ, కిరణ్, నాగరాజు, మధు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గోధుమకుంట గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కీసర

అంబేద్కర్ గోదుమకుంట గ్రామ కమిటీని అంబేద్కర్ సంఘం కీసర మండల అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బక్కని కుమార్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంచాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బంటు అరవింద్, ఉపాధ్యక్షులుగా మంచాల బాలయ్య, మేకల మహేష్, కోశాధికారి మంచాల అఖిల్, సంయుక్త కార్యదర్శులుగా బంటు సందీప్, మంచాల భారత్, ప్రవీణ్ కుమార్, మంచాల రాఘవేందర్‌ను గ్రామ పెద్దలు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బంటు శ్రీనివాస్, మంచాల వెంకటేష్, బంటు నర్సింగరావు, కట్ట నర్సింగరావు మండల సంయుక్త కార్యదర్శి మెరుగు నవీన్, కట్ట శంకరయ్య గంగి సుధాకర్, బత్తుల ఆంజనేయులు, కోశాధికారి శ్యామ్ కుమార్, మాజీ ఉపాధ్యక్షుడు గంగి ఆంజనేయులు, మేడ్చల్ జెర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, తిమ్మాయిపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ల కిరణ్, సీనియర్ నాయకులు మంచాల పెంటయ్య, మంచాల రాజలింగం, మంచాల శ్రీనివాస్, మంచాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కీసర

సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల వెంకట్ రెడ్డి బహుమతులను అందజేశారు. కీసర మండల కేంద్రంలోని శివాజీ నగర్, నందిని నగర్, యాదవ బస్తీ, ముదిరాజ్ బస్తీ, చాకలి బస్తీ, గ్రామపంచాయతీ పరిసరాల ప్రాంతం, రామలింగేశ్వర కాలనీ, సిద్ధార్థ పాఠశాల పరిసరాల ప్రాంతం, అరుంధతి పాఠశాల పరిసర ప్రాంతం, పుడమి పాఠశాల పరిసర ప్రాంతం, కుమ్మరి వాడ, కామునికాంత ప్రాంతం, ఇంటి వాకిట్లో ముగ్గులు వేసిన మహిళలకు 105 ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

ఘనంగా భోగి మంటలు



నవతెలంగాణ-శామీర్‌పేట

భోగి పండుగ సందర్భంగా ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాల వ్యాప్తంగా ప్రజలు భోగిమంటలు వేసుకొని భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి తమ ఇంటి ముందర వాకిళ్లలో రంగురంగుల రంగవల్లులు వేయగా, పిల్లలు, యువకులు, పెద్దలు గాలిపటాలను ఎగరవేసి ఆనందోత్సవంతో గడిపారు.

అన్నదానం.. మహాదానం : బాలకృష్ణాచారి



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఆదివారం విశ్వ కర్మ మండల అధ్యక్షుడు కొల్తూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్‌పేట రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు ఓం ప్రకాష్, బాలకృష్ణ, మహేష్, మహేందర్ చౌదరి, రవీందర్ లోహిత్, నితిన్‌రెడ్డి, తిరుపతి ప్రసాద్, ఆలయ వైస్ ప్రెసిడెంట్ మంచోజు విష్ణు చారీ, ప్రధాన కార్యదర్శి మహంకాళి జహంగీర్ చారీ, ఎగ్స్ క్యూటివ్ మెంబెర్ యోగిచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు



- కన్నుల పండుగగా శ్రీ గోదాదేవి కల్యాణం
- పాల్గొన్న సర్పంచ్ మంగ్యా నాయక్, ఎంపీటీసీ మాలోత్ అంకితారవి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఘనపూర్ గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ క్షేతగిరి వెంకటేశ్వర స్వామి వార్షిక జాతర మహోత్సవాలు నిర్వహించారు. ఆదివారం శ్రీగోదాదేవి కల్యాణం, కుంకుమార్చన నిర్వహించినట్లు గణపతి పంతులు తెలిపారు. ఈనెల 15న సోమవారం స్వామివారి కల్యాణం, విష్ణు సహస్రనామ పారాయణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు 16న మంగళవారం కనుమ పండుగ జాతర మహోత్సవం ఉంటుందని చెప్పారు. ఈ జాతర మహోత్సవాలకు మేడ్చల్, శామీర్ పేట, హైదరాబాద్, సిద్దిపేట్ నుంచి భక్తులు తరలి వస్తారని అన్నారు. ఈ సందర్భంగా రాజబొల్లారం తండా సర్పంచ్ మాంగ్య నాయక్, ఎంపీటీసీ మాలోత్ అంకితరవి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బాధిత కుటుంబానికి తోటి విద్యార్థుల ఆర్థిక సాయం



- 2010 బ్యాచ్ విద్యార్థులు రూ.50 వేలు అందజేత

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన బైకని శ్రీకాంత్ కొన్ని రోజుల కిందట మృతి చెందారు. మతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మీరాఖాన్‌పేట పాఠశాలలో చదువుకున్న 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆ బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఎల్లవేళలా మేము అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. ఆధైర్య పడవద్దని తోటి విద్యార్థులు ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మడ్డి సురేష్, బరపటి శ్యామ్, నీలం మహేందర్, ఢిల్లీ నరేష్, ఎడ్ల శ్రీకాంత్, మల్కాపురం భరత్, మొగిలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కీడలతోనే శారీరక దారుఢ్యం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

క్రీడలతోనే శారీరక దారుఢ్యం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డాక్యనాయక్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యెల్లారం రవీందర్ రెడ్డి, సిద్ధాపూర్ మాజీ సర్పంచ్ యెల్లారం నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసుల జంగయ్య ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గులు, స్లో బైక్ రేసింగ్ పోటీలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, జీఎంపీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం బోగి పండుగ సందర్భంగా ముగ్గులు, స్లో బైక్ రేసింగ్ పోటీలు నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత, జిల్లా కార్యదర్శి వినోదలు మాట్లాడుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గులు, స్లో బైక్ రేసింగ్ పోటీలలో మహిళలు, యువకుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి నిర్వహించామని తెలిపారు. యువత బైకులు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి ఎక్కాలదేవి కీర్తన, ద్వితీయ బహుమతి చుక్క రోజా, తృతీయ బహుమతి గుంటి కస్తూరి, నాలుగో బహుమతి గోపన శిరీష, ఐదో బహుమతి సుక్క భాగ్యలక్ష్మీలు గెలిచినట్లు తెలిపారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి పట్టు చీరలు, స్లో బైక్ రేసింగ్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రమేష్ రూ.2 వేలు హెల్మెట్, ద్వితీయ బహుమతి నర్సాపురం మనోజ్ రూ.1500 హెల్మెట్, తృతీయ బహుమతి వేయి రూపాయలు హెల్మెట్, నాలుగో బహుమతి బంటు, నవీన్‌లకు హెల్మెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు నరేష్, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి ఎక్కాలదేవి కొమరయ్య, ఎస్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్, ఐద్వా నాయకులు రాజకుమారి, బాలమణి, భాషమ్మ, పూజ, మత్స్య సంఘం నాయకులు యాదగిరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



- సంఘం నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్షులుగా గిరిపల్లి స్వామి,
- ప్రధాన కార్యదర్శిగా వెంకగళ్ల బాల్ నర్సింహ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలంలోని కొల్తూరు గ్రామంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గిరిపల్లి స్వామి, ఉపాధ్యక్షులుగా దండు రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకగళ్ల బాలనర్సింహ కోశాధికారిగా నల్ల నాగేష్, సలహాదారులుగా వి. కిష్టయ్య, ఎన్. పోచయ్య, వి. ఆంజనేయులు, గురువయ్య, వి. ఎల్లేష్, కార్యవర్గ సభ్యులుగా జి. రమేష్, బి. మహేష్, బి. సురేష్, డి. నరేందర్, జి. అశోక్, జి. ప్రేమ్ రాజ్, ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గిరిపల్లి స్వామి మాట్లాడుతూ.. అందరి సహకారంతో అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా తపై నమ్మకంతో అంబేద్కర్ యువజన సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా కొల్తూరు గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు అమీరిశెట్టి శ్రీనివాస్ గుప్తా, అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు గిరిపల్లి స్వామిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్ మున్సిపాలిటీకి 'క్లీనెస్ట్ సిటీ' అవార్డు



నవతెలంగాణ-మేడ్చల్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా దక్షిణ భారతదేశంలో 25 వేల నుంచి 50 వేల జనాభా ఉన్న పట్టణాలలో మేడ్చల్ మున్సిపాలిటీకి "క్లీనెస్ట్ సిటీ"గా రెండోస్థానం లభించిందని మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి, కమిషనర్ టీఎస్‌వీఎన్ త్రిల్లేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందుకు సహకరించిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు, పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛ మేడ్చల్‌కు కృషి చేసిన మున్సిపల్ సిబ్బందిని అభినందించారు. అనంతరం పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

రెయిన్‌బో హెూమ్‌లోని అనాథ పిల్లలకు గాలి పటాల పంపిణీ



నవతెలంగాణ-చాంద్రయాన్‌గుట్ట

రాజన్నబావి ఫలుక్‌నామా సమీపంలోని రెయిన్‌బో హెూమ్‌లోని అనాథ బాలికలకు బీఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతి కుమార్, ఎస్.శైలజ దంపతులు ఆదివారం గాలిపటాలు, నువ్వుల లడ్డులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అనాథ బాలికలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రణీత్, రితేష్ శ్రీవాస్తవ్, రెయిన్‌బో హెూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

సీఐకు శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ మోహన్‌కు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీరామోజు శివకుమార్, కూకట్‌పల్లి డివిజన్ నాయకులతో కలిసి, ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, తిమ్మప్ప, సాయిరాం, సందీప్, సిరాజ్, శివ, తదితరులు పాల్గున్నారు.

చికెన్ షాప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ సతీమణి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, పీజేఆర్ నగర్‌లో మషల్లాహ్, అల్లాహ్ చికెన్, మటన్ మార్కెట్ షాప్‌ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సతీమణి దొడ్ల సౌందర్య గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, షాప్ యాజమాన్యం ఎండి. వాజిద్, రషీద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు షౌకత్ అలీ మున్నా, ముజీబ్, బాలస్వామి, యాదగిరి, ఖాజా మియా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ,సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు



- టీపీసీసీ రాష్ట్ర నాయకులు బండి శ్యామ్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలుగు ప్రజల సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా రంగుల రంగుల ముగ్గుల పోటీలు నిలుస్తాయని మల్కాజిగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, టీపీసీసీ రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ బండి శ్యామ్ గౌడ్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధి చింతల్‌లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. మహిళలు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు పొందుతారన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, చింతల్ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంటు నరేష్, లక్ష్మణ్ యాదవ్, బసంత్ రెడ్డి, శ్రీనివాస్, రఘు యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మాంజా వద్దు.. మామూలు దారాలే ముద్దు



- ప్రమాదాలో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-బాలానగర్

పిల్లల నుంచి పెద్దల వరకు తారతమ్యాలు లేకుండా కేరింతలతో నిర్వహించుకునే పండుగలో సంక్రాంతి పండగ ఓ ప్రత్యేకమైనది. సాధారణ పర్వదినాల నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ పండుగల వరకు ఎంతో సంబురంగా నిర్వహించుకుంటాం. ఇక సంక్రాంతి లాంటి పండుగ వస్తే గ్రామాలతోపాటు పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటిపై పతంగి ఎగరాల్సిందే. కైట్ ఫెస్టివల్ సందర్భంగా మనుషులు, పక్షులు, జంతువులతోపాటు భూమిపై ఉన్న సమస్త జీవరాశులకు ఎలాంటి అవరోధం, అపాయం కలగకుండా నడుచుకోవడమే మానవ ధర్మంగా పలువురు ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ, ఆధ్యాత్మిక వేత్తలు, జంతు ప్రేమికులు సూచిస్తున్నారు. వివిధ రకాల గాలిపటాలు ఎగురవేసే సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు తమ పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చైనా మాంజాలతో పొంచివున్న ప్రమాదం

అందరూ కలిసి గాలిపటాలు ఎగురవేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారు. కాగా పతంగులను ఎగురవేయడానికి ఉపయోగించే చైనా మాంజాతో పెద్ద ప్రమాదం పొంచి ఉందనే చెప్పాలి. గతంలో ఈ మాంజా వల్ల నగరంలో ఉన్న పక్షులకు ప్రమాదం వాటిల్లింది. కానీ ప్రస్తుతం ఈ చైనా మాంజాలు చాలా గట్టిగా ఉండటంతో, మూగజీవాలకే కాదు రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు ప్రాణహాని నెలకొందని, గాల్లోకి ఎగిరిన పతంగులు తెగి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో అవి వాహనదారుల మెడలకు, కన్నులకు తగిలి తీవ్ర గాయాలవుతున్నాయి. ఈ సంవత్సరం చైనా మాంజాల ప్రమాదాల సంఖ్య తగ్గింది. ఈ చైనా మాంజా నుంచి ప్రజల ప్రణాలు కాపాడేందుకు జీహెచ్ఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకొవాలని ద్విచక్రవాహణ దారులు కోరుకుంటున్నారు. సంక్రాంతి పండుగ తరుణంలో పతంగులు ఎగుర వేసేందుకు చైనా మాంజాను వాడొద్దని, సాధారణ దారాన్నే వాడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గాలిపటాలు ఎగురవేసేటప్పుడు విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలి



సంక్రాంతి పండుగా సందర్భంగా గాలిపటాలు ఎగరవేసే ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని బాలానగర్ సీఐ కె. భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా చిన్న పిల్లలు విద్యుత్ తీగలకు వేలాడే గాలిపటాలను తీసుకోవాడానికి ఇనుప రాడ్లను, తడిగా ఉన్న కర్రలను ఉపాయోగించ కూడదన్నారు. అదేవిధంగా గాలి పటాల దారాలు విద్యుత్ తీగలలో పడినప్పుడు గట్టిగ లాగడం చేస్తే తీగలు ఒక దానికొకటి తగిలి తెగిపోయే ప్రమాదం ఉంటుందని చెప్పారు. కావున విద్యుత్ తీగలకు దూరంగా గాలిపటాలను ఎగరవేయాలని ఆయన సూచించారు. ఇంటిపై ఉండే విద్యుత్ తీగలతో చాలా జాగ్రత్తగా ఉండాలని చిన్న పిల్లలు గాలిపటాలు ఎగరవేసేటప్పుడు తప్పకుండా పక్కన పెద్దలు తప్పని సరిగా ఉండాలని ఆయన సూచించారు.

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణ



- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నవతెలంగాణ తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో తయారు చేసిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు ఎల్లవేళలా వారధిగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలు వెలికి తీయ డంలో నవ తెలంగాణ దినపత్రిక ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నవతెలంగాణ చురుకుగా పని చేస్తుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విలేకరి సదానందచారి, నాయకులు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, జీఎస్ వీ సతీష్, ఆనంద్, వెంకటేశ్వర్ చారి, ధనరాజ్, తమిళ్ కన్న, తదితరులు పాల్గొన్నారు.

మీకు అండగా మేముంటాం



- హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మీకు అండగా మేము ఉంటామని తమ వంతు చేయూత నిరంతరం అందజేస్తామని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ వికలాంగులకు, పేదలకు భరోసా ఇచ్చారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని అశోక చక్ర వికలాంగుల, వితంతుల, వయోవృద్ధుల సంఘం కార్యాలయం ప్రాంగణంలో సామాజికవేత్త శామ్యూల్ జాన్ తన తండ్రి పదవ వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు వికలాంగులకు మందుల కిట్లను హెల్పింగ్ హార్ట్ సొసైటీ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు టి.విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదల కోసం ఇటువంటి ఆదరణ చూపించిన సామ్యూల్ జాన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, దేవి, సాత్విక, అర్చన, సయ్యద్ సాజిద్, నరేందర్, అరుణ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ



- డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మన సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోరాదని కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని, మన పండగల వెనుక భౌతిక, మానసికం, ఆధ్యాత్మికం అనే మూడు ప్రయోజనాలు ఇమిడి ఉంటాయని కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ ఐద్వా, సీఐటీయూ, ఆధ్వర్యంలో సూరారం కాలనీలోని తెలుగు తల్లి నగరంలో మహిళలకు నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు ఆదివారం విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో మహిళలు ఉల్లాసంగా... ఉత్సాహంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పాల్గొని ముగ్గులు వేసి జయప్రదం చేశారు. అనంతరం న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి సుగుణ, రెండవ బహుమతి విజయలక్ష్మి, మూడవ బహుమతి సవిత సాధించారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులే కాకుండా పోటీలో పాల్గొన్న మహిళలందరిని ప్రోత్సహించే విధంగా కాన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్, ఐద్వా మహిళా సంఘం మండల సెక్రెటరీ జమున, డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, ఈ పోటీలలో ఈ ప్రాంతంలో ఉన్న యువతి, యువకులు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా సంఘం డివైఎఫ్ఐ, సీఐటీయూ ఆటల పోటీలు మాత్రమే కాకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు భ్రూణహత్యల పై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేస్తూ మహిళల్ని, యువకుల్ని, కార్మికుల్ని ఐక్యత పోరాటం అనే నినాదంతో భగత్ సింగ్ ఆశయలాను ముందుకు తీసుకెళ్లాలన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానీయం అనే నినాదంతో ముందుకు కెళ్లారు. ప్రజాసంఘాలు చేసే పోరాటానికి యువతి యువకులు మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కొమరమ్మ డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు, పాషా, జయరాజ్, లక్ష్మణ్ సీఐటీయూ నాయకులు కరుణాకర్, నర్సింలు పాల్గొన్నారు.



ఎన్.పి.ఆర్.డి. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో వికలాంగుల సేవా సమితి ఎన్.పి.ఆర్.డి (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) ఆధ్వర్యంలో రూపొందించిన(2024) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ జగన్ డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్‌లోని ఆయన నివాసం వద్ద వికలాంగులు, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, పిసత్తిరెడ్డి, బాలు, ధోపతి సంపత్ రెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షులు జంగిటి మల్లేష్, అంజు రాణి, అనంతరెడ్డి, రాజు, ఆదర్శ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు



- కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సంక్రాంతి సంబరాలు ఆదివారం నుంచి మొదలైయ్యాయని 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్‌లో మొదటి రోజు భోగి వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. వేకువ జామున భగ్గుమన్న భోగి మంటల చుట్టూ చేరి, ఆడిపాడి ప్రజలు ఆనంద లోకంలో విహరించారు. సాధారణ ప్రజల నుంచి ప్రముఖుల వరకు భోగి వేడుకల్లో ఉత్సహంగా పాల్గొన్నారు. ఇక భోగి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత తన ఇంటికి వద్ద భోగి వేడుకలను ఘనంగా జరిపారు. కుటుంబ సమేతంగా భోగి మంటలు వేసి సందడిగా గడుపుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ..తెలుగు వారి సంప్రదాయాల సంరక్షిస్తున్నటువంటి పండుగ సంక్రాంతి అని.. ఇక మనసులోని మలినాలను కడిగేసుకోమని భోగి పండుగ సూచిస్తుందని తెలిపారు. ఇక దూర ప్రాంతాలకు వెళ్లిన, పుట్టిన ఊరిని, అయినవాళ్లని మరిచిపోకుండా కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా కలుసుకోమని సంక్రాంతి చెప్తుందని అయన పేర్కొన్నారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. గమ్యాన్ని త్వరగా చేరుకోవాలని అతివేగంతో వాహనాలు నడపవద్దని సూచించారు. డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

అల్వాల్‌లో అంగరంగ వైభవంగా 'గోదాదేవి కళ్యాణం'



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం' గోదాదేవి కళ్యాణం' అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి హాజరైనారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆమె పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వంశ పారం పర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్ దంపతులు, ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరేశం దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తదనంతరం ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ గావించారు. వెంకటరామిరెడ్డి, రాజ నరసింహ రెడ్డి, శివరామ కృష్ణ, సురేందర్ రెడ్డి, రాము, నాగేష్, పాల్గొన్నారు.

మేయర్‌కు ప్రశంసలు వెల్లువ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 అవార్డు పొందిన నేపథ్యంలో 10వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్ కలిశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ బీఆర్ఎస్ జెనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, 10వ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ బైన్ల నగేశ్, సీనియర్ నాయకులు, నిజాంపేట్ గ్రామస్థులు,పెద్దలు, ఇతరులు మేయర్ దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ.. భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

దళిత సంఘాలు,కమ్యూనిస్టులు ఏకం కావాలి



- దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కత్తుల దుర్గయ్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దళిత సంఘాలు, కమ్యూనిస్టులు ఏకం కావాలని దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కత్తుల దుర్గయ్య అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూంనగర్ సీపీఐ కార్యాలయం ఆరుట్ల రామచంద్రారెడ్డి భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలెండర్‌ను డి.హెచ్.పి.ఎస్, సీపీఐ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఈ. ఉమామహేష్, మాల బ్యాగరి కాటి కాపరుల సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఎత్తెపు కేశవులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు హాజరయ్యారు. కత్తుల దుర్గయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం వుందని కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు దళితులకు, కమ్యూనిస్టులకు వ్యతిరేకమని అన్నారు. మణిపూర్ రాష్ట్రం రావణ కాష్టంలా కాలుతున్న ప్రజలకు ఏలాంటి సమస్యలు లేవన్నట్టుగా ప్రధాని మోదీ టూర్లు తిరగడం ఇందుకు నిదర్శనమని విమర్శించారు. రాముడి గుడిని కూడా వదలకుండా రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో అన్ని దళిత సంఘాలు, కమ్యూనిస్టులు ఏకమై ఈ దురహంకార ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి. హెచ్.పి.యస్ కార్యదర్శి కొమ్ము వెంకటేష్, యువజన నాయకులు సంతోష్ గోధా వెంకటేష్, సి.నర్సయ్య, ప్రభాకర్, మల్లేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

సోమవారం | జనవరి 15 2024 | www.navatelangana.com

యాచారంలో ఇంటింటికి రామ మందిర ప్రారంభోత్సవ అక్షింతలు అందజేత



నవతెలంగాణ-యాచారం

మండల కేంద్రంలోని యాచారం గ్రామంలో అయోధ్య రామ మందిరం క్షేత్ర ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవ అక్షింతలు ఆదివారం ఇంటింటికి తిరిగి అందజేశారు. సభ్యులు రామ మందిర ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను ఇంటింటికి అందించారు. అనంతరం వారు రామ మందిరం ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేశారు. 22వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా రామ మందిరం ప్రారంభం కానొందని వారు వివరించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాలానా ఉర్సే ఉత్సవాలకు దాతల సహకారం



నవతెలంగాణ-కేశంపేట

మండల పరిధిలోని లింగంధన గ్రామంలో ఆదివారం సాలానా ఉర్సే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉర్సే నిర్వహణ కోసం దాతలు తమ వంతు సహకారాన్ని అందించారు. కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి 4వేలు, కాంగ్రెస్ మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బండె రాజేందర్ రెడ్డి 2వేలు, 50కిలోల రైస్ ఉర్సే నిర్వాహకులు మహ్మద్ మౌలాన, సయ్యద్ హుసేన్‌లకు అందజేశారు. ఉర్సు ఉత్సవాలు విజయవంతం కావాలని దాతలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్,లింగంధన గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లికంటి బాలయ్య, పురుషోత్తం, గోపాల్, వినయ్, గుమ్మాడయ్య, రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలు ఆదివారం రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో మకర సం క్రాంతి పండుగ సుఖసంతోషాలు నింపాలని కోరుకుం టూ మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారం భమయ్యే ఉత్తరా యణం పుణ్యకాల మన్నారు. ఈ సంక్రాంతి ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు, సరికొత్త విజయాలు కల గాలని, ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యా లతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని డిప్యూటీ మేయర్ కోరారు.

ట్రావెల్స్ బస్సులపై కొనసాగుతున్న ఆర్టీఏ దాడులు

- రెండు రోజులుగా మరో 39 బస్సులపై కేసులు నమోదు
- ఫెనాల్టీ, పన్నులు కలిపి రూ.92వేల జరిమానా వసూలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. గడి చిన నాలుగైదు రోజులుగా గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా రవాణా శాఖకు చెందిన ప్రత్యేక అధికార బృందాలు పలు ప్రాంతాల్లో నిఘా వేసి వాహనాల తనిఖీ చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వందలాది బస్సులను చెక్ చేసిన ఆర్టీఏ అధికారులు రూల్స్‌కు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై పలు కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా శని, ఆదివారాల్లో చేపట్టిన తనిఖీల్లో మరో 39 బస్సులపై కేసులు నమోదు చేయగా.. ఇందులో సెంట్రల్ జోన్-8, ఈస్ట్‌జోన్-9, వెస్ట్‌జోన్-7, నార్త్ జోన్-6, సౌత్ జోన్-3, డీటీటీ నాగోలు-6 బస్సులపై కేసులు నమోదయ్యాయి. కాగా ఇప్పటివరకు మొత్తం 156 బస్సులపై కేసులు నమోదు చేసి..కాపౌండింగ్ ఫీజు, ఫెనాల్టీ, పన్నుల రూపంలో రూ.7.59 లక్షలు జరిమానా వసూలు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..

ప్రజా రవాణాకు ఆటంకం కలిగించే విధంగా ప్రయివేట్ ట్రావెల్స్ నిర్వహకులు వ్యవహరిస్తే సహించబోమంటూ హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ హెచ్చరించారు. ప్రజలకు ప్రయాణం భారం కాకుండా సౌకర్యవంతమైన రవాణాను అందించాలన్న ప్రభుత్వ సూచనల మేరకు ఆర్టీఏ అధికారులతో కూడిన బృందాలు పక్కాగా దాడులు కొనసాగి స్తున్నాయి.రవాణాశాఖ ఇప్పటికే స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తోందని, నిబంధనలను గాలికొదిలేసిన 156 ప్రయివేట్ బస్సులపై చర్యలు తీసుకోగా..18 వరకు నగర శివారు ప్రాంతాలు, ప్రధాన కూడళ్లతో పాటు, జాతీయ రహదారులపై విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నారు. ప్రయివేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలు ప్రకారం నడుచుకుని రవాణాశాఖకు సహకరించాలని జేటీసీ కోరారు.

ఆరోగ్యలను సంరక్షించేది క్రీడాలే : విజయరెడ్డి



- పి విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆరోగ్యలను సంరక్షించేది క్రీడాలేనని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని దివంగత మాజీ మంత్రి (సీఎల్పీ నాయకులు పి.జనార్దన్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్(శాఖ గ్రౌండ్) పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4వ పీజేఆర్ మెమోరియల్ కప్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జంట నగరాల నుంచి 60 టీములు పాల్గొన్నారు. విన్నర్‌గా శాఖ (స్ట్రైకర్స్ (ఖైరతాబాద్) టీం నిలువగా వారికి పీజేఆర్ ఫౌండేషన్ తరఫున రూ.25 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ, రన్నరప్‌గా ఇమ్రాన్ సిసి (ఫస్లాన్ సెర్) టీం నిలవగా వారికి పదివేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పి.విజయ రెడ్డి వివిధ విభాగాలలో ఇతర క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

ఘనంగా శోభన్ బాబు జయంతి



నవతెలంగాణ-ఓయూ

సినీ నటుడు దివంగత శోభన్ బాబు జయంతి వేడుకలను శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి తెలంగాణ అధ్యక్షులు పద్మారావు, ప్రధాన కార్యదర్శి బి.లాల్ బహుదూర్ శాస్త్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్సార్ వర్మ ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్.ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలు శోభన్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి అన్నం ప్యాకెట్లను పలువురికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శోభన్ బాబు సేవా సమితి కమిటీ సభ్యులు మరియు శోభన్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు





- పార్టీ మారి వచ్చిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి అజారుద్దీన్ పతంగులు పంపిణీ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయిన అజారుద్దీన్‌కు 30 సంవత్సరా లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకులు, కార్య కర్తలు గెలుపు కోసం అన్ని ప్రయత్నాలు చేశారని, అయినా కూడా ఓడిపోయారని సీనియర్ కాంగ్రెస్ జ్ఞానే శ్వర్,శివ,నాగరాజు, యాదగిరి ,మేఘన పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పీఆర్ హిల్స్ రెండు బొమ్మల వద్ద ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు మాట్లాడారు. బీఆర్ఎస్ నుం ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీలోనికి రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కొంతమంది తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీ మారిన అనంతరం వారి అత్యు త్సాహం వలన జూబ్లీహిల్స్‌లో నూరు శాతం గెలుస్తాడు అనుకున్న అజాహరుద్దీన్ ఓడిపోయినట్లు తెలి పారు. అజా రుద్దీన్ స్థానికుడు కాదని, ఆయనకు కాంగ్రెస్ నాయ కుల పై పూర్తి అవగాహన లేక, ఆయన బలహీ నతలను ఇటీ వల కాంగ్రెస్‌లోకి వచ్చిన వారు ఆసరాగా చేసుకొని స్థా నికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులను దూరం చేస్తున్నారని ఆవేదన వెలి బుచ్చారు. సంక్రాంతి సందర్భంగా రహమత్ నగర్ డివిజన్ ప్రతిభానగర్ పీజేఆర్ గుడి వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు లేకుండా, కేవలం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారితో కలిసి అజా రుద్దీన్ పతంగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. పలువురు సీనియర్ మన స్థాపానికి గురై తమ ఆవేదనను వెలిబుచ్చినట్లు తెలిపారు. అజారుద్దీన్ ఎందుకు మమ్మల్ని దూరం పెట్టాడో అర్థం కావట్లేదన్నారు. ఇది మాకు చాలా అవమానకరంగా ఉందని, ఈ బాధను మీడి యా సమ ఖంగా ప్రజలకు నాయ కులకు తెలియజేస్తు న్నామన్నారు. పీజేఆర్‌కు కంచుకోట అయిన రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని బల పరచాలంటే మరో కసారి అజారుద్దీన్ ఈ విధమైన సమావేశాలు పెట్ట కూడదని అందర్నీ కలు పుకొని పోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరాలకు తెలపాలి



- పల్లవి గ్రూప్ విద్యా సంస్థల చైర్మెన్ ముల్క కొమురయ్య

నవతెలంగాణ-బేగంపేట్

భారతీయసంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని పల్లవి గ్రూప్ విద్యా సంస్థల చైర్మెన్ ముల్క కొమురయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం అంజలీ థియేటర్‌లో విద్యార్థులకు కొమురయ్య ఆధ్వ ర్యంలో హనుమాన్ సినిమా ప్రత్యేక షోను ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి సినిమాను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్టతో 500 సం వత్సరాల కల నెరవేరుతుందని, హనుమాన్ సినిమా సైతం ప్రజలను ఆకట్టుకుంటుందని ఆయ న అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లోని ఔన్నత్యాన్ని, అయోధ్య రామమందిర చరిత్ర చాటి చెప్పేలా తమవంతు కృషి చేయడం జరుగుతుంద న్నారు. ఉడుతా భక్తిగా విద్యార్థులకు హనుమాన్ సిని మాను తిలకించేలా ఉచితంగా టికెట్లు అందించి విద్యా ర్థుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రాశ్చాత్య దోరణులతో మన సాం ప్రదాయాలను, ఆధ్యాత్మిక విలువలను మరచిపోతున్న తరుణంలో హనుమాన్ లాంటి చిత్రాలు మరిన్ని రావా లని వాటిని ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా థియేటర్ ప్రాంతంలో రామనామస్మరణలతో మారు మ్రోగాయి. జైహనుమాన్, జైశ్రీరామ్ అంటూ నినాదాలతో పాటు హనుమాన్ చాలీసాల పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీగణేష్ తో పాటు స్కూలు విద్యార్థులతో కలిసి కొమురయ్య చిత్రాన్ని తిలకించారు. ప్రతి హిందువు ఈ చిత్రాన్ని చూడాలని ఆయన కోరారు.

ఘనంగా భోగి, సంక్రాంతి సంబరాలు





నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లిలో భోగి సంబురాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోర్డ్ మాజీ ఉపా ధ్యక్షుడు జంపన్న ప్రతాప్ కుటుంభం సభ్యులతో ఈ వేడుకలలో పాల్గొన్నారు. కాలనీలో మహిళలు భోగి మంటలు వెలిగించి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం బోయినపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-ఓయూ

మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపణి ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్‌మండి డివిజన్‌లో ముగ్గుల పోటీ, గాలిపటం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హిందూ సాంప్రదాయాలు గౌరవిస్తూ పండు గలను ఎంతో ఉత్సాహంగా ప్రజలందరూ జరుపుకోవాలని కుల మతాలకతీతంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు.అందరికీ సంక్రాంతి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చే అధ్యక్షుడు కన్నాబిరామ్, ఆకుల నాగభూషణం, దేవుడు కుమార్, ఈఎల్ ప్రతాప్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కళ్యాణ మహొత్సవం




నవతెలంగాణ-కంటోన్మెంట్

పలు వైష్ణవ ఆలయాలలో ఆదివారం ఘనంగా గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు. మోండా మార్కెట్ చెన్నకేశవ స్వామిఆలయం, బోయినపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, కోనేరు వీధిలోని శ్రీ పెరమాల వెంకటేశ్వర స్వామి, శివాజీ నగర్ లోని రంగనాథ స్వామి ఇలా పలు ఆలయాల్లో ఘనంగా గోదాదేవి కల్యాణానికి ఘనంగా నిర్వహించారు. చెన్నకే శవ స్వామి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహొత్సవానికి కార్పొరేటర్ దీపిక నరేష్‌లు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. కల్యాణ మహొత్సవాన్ని చూడటానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలను మారావొద్దు



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బంజారా హిల్స్

మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే పండుగలను గొప్పగా జరుపుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎంఎల్‌ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నెక్లెస్‌రోడ్ లోని పీపుల్స్‌ప్లాజాలో పతంగులను ఎగురవేసి సందడి చేశారు. చిన్నారులకు పతంగులను పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మనకు ఉన్నన్ని పండుగలు మరెవరికి లేవన్నారు. ఈ పండుగలు మన సంస్కృతి ని మరింత పెంపొందిస్తాయన్నారు. వివిధ రకాల వంటకాలు, గంగిరెద్దుల విన్యాసాలు, ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామని అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబురాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పండుగల విశిష్టత లను తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని సైలాబ్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, శైలేందర్, నాగులు, బాబూరావు, ఆనంద్ పాటిల్, అరుణ్ భట్, మహేందర్, ఆరీఫ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ అబ్దుల్ రకాక్‌ను సన్మానించిన వైఎస్సాఆర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది నినాదం కాదు.. తమ పార్టీ విధానం అని బీజేపీ పై ఉన్న ప్రత్యర్థి పార్టీల విమర్శలు, అపోహలు మాత్రమే అని నిరూపిస్తూ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత స్థానిక సంస్థల్లో మొట్టమొదటి మండల పరిషత్ అధ్యక్షులుగా ముస్లిం వర్గాలకు అవకాశం కల్పిస్తూ నిర్మల్ జిల్లా భైంసా మండల ఎంపీపీగా అబ్దుల్ రజాక్ ఎన్నికవ్వడంలో కీలక పాత్ర పోషించిన ముదోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్‌కి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం భైంసా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామారావు పాటిల్, నూ తన భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్‌ని కలిసి సన్మానించారు. అధికార వికేంద్రీకరణ ద్వారా అట్టడుగు స్థాయిలో అభివృద్ధికి కారణమైన స్థానిక సంస్థలను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ నేతత్వంలోని ప్రభుత్వమైనా రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను విడుదల చేసి బలమైన స్థానిక ప్రభుత్వాల ద్వారా ప్రజలకు అభివద్ధి సంక్షేమ పలాలు అందేలా పని చేయాలి కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, నరేష్, అశోక్, వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుభా కాంక్షలు తెలి పారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలం దరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని కలెక్టర్ కోరుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా ఉప్పల వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు



నవతెలంగాణ-తలకొండపల్లి

ఉప్పట చారిటబుల్ ట్రస్టు, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెకంటేశ్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ లలిత జ్యోతయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య , వార్డు మెంబర్స్ శ్రీను, సరూప, వెంక టయ్య, కోఆప్షన్ మెంబర్ యాదయ్య, రవికుమార్, దశరథ, మెకానిక్ వెంక టేష్ యాదవ్, నరసింహ, మల్లేష్, జంగయ్య, సజు పాష, నవీన్ గుప్తా, యాదయ్య, జంగయ్యకుమార్, రమేష్, కృష్ణయ్య,పద్మ రామచంద్రయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
11
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

కేంద్రంలో కాంగ్రెస్ రావడం ఖాయం

- మోకిల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గౌండ్ర సత్యం

నవతెలంగాణ-శంకరపల్లి

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని మోకిల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గౌండ్ర సత్యం అన్నారు. ఆదివారం మోకిలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపటినుండి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కావాలని కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలోని తౌబాల్ జిల్లా నుంచి యాత్రకు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. ఈ యాత్ర 67 రోజులపాటు 6713 కిలోమీటర్లు కొనసాగుతుందని తెలిపారు. ఈ యాత్ర వల్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం, ఉత్సాహం పెరుగుతుందని అన్నారు. జోడో యాత్రను కాంగ్రెస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వృద్ధులకు చేయూతనందించడం అభినందనీయం

- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

స్వచ్ఛందంగా వృద్ధులకు, వితంతువులకు చేయూతనందించడం ఎంతో అభినందనీయమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోశమోని పార్వతమ్మ జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యులు వై అంజయ్య యాదవ్ హాజరై వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాతి పండుగ సంబురాలలో భాగంగా గ్రామ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్య యాదవ్ శీతకాలంలో చలితో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లను అందించడం పట్ల అభినందించారు. అనంతరం హనుమాన్, శివాలయం దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువతకు క్రికెట్ కిట్టును అందచేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు గిరిజ, సంజీవ్, ప్రవీణ్ నాయకులు రమేష్ యాదవ్, జంగయ్య యాదవ్, మహేందర్, శ్రీశైలం, యాదయ్య, మల్లేష్, తులసిరాం, వెంకటయ్య, కొండల్‌రెడ్డి ఉన్నారు.

పల్లె జీవితాన్ని ప్రతిబింబించేదే..
సంక్రాంతి పండుగ



నవతెలంగాణ-నాగోల్

పల్లె జీవితాన్ని ప్రతిబింబించేదే సంక్రాంతి పండగ. పల్లె ప్రజల ఆనందోత్సవాలతో మూడు రోజులపాటు జరుపుకునే తెలుగు పండగే మకర సంక్రాంతి. అన్ని పండుగలు తితుల ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి పండుగను మాత్రం సూర్యగ్రహణం ఆధారంగా జరుపుకుంటాం అంటూ పూర్వీకులు చెప్పిన చరిత్ర ప్రకారం సంక్రాంతి రోజు సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకుని ఉత్తరాయణం ప్రవేశించినప్పుడు ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిసింది. మూడు రోజులపాటు జరుపుకునే ఈ పండుగను మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమ, పేర్లతో ఘనంగా జరుపుకుంటారు. భోగి పండుగతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతాయి భోగి అంటే భోగభాగ్యాలను అనుభవించే రోజులని అర్థం. పాడిపంటలు సమృద్ధిగా ఇండ్లకు వచ్చే కాల సమయం భోగి రోజు ప్రతి ఒక్కరూ సూర్యోదయం కంటే ముందే నిద్రలేచి అభ్యంగన స్నానాలు ఆచరించి ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని ఇంట్లో ఉన్న పాతకు స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ పనికిరాని వస్తువులను, వస్త్రాలను వేసి భోగి మంటలను కాపు కుంటూ పీడలను ,అరిష్టాలను తొలగించుకుంటారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి చేరవేసే శుభదినాలే ఈ సంక్రాంతి పండుగ. పల్లె ప్రజలు కల్లాల నుంచి ధాన్యాన్ని తమ ఇళ్లలో చేర్చుకొని పశుపక్షాదులను ఈ పండగ లో భాగం చేస్తారు. ఆధ్యాత్మికం ,చారిత్రాత్మకం, ఆరోగ్యం ,అన్ని ఈ పండగ లో అంతర్లీనమై ఉంటాయి. సంక్రాంతి పండుగ వేళ ఇంటిముందు గంగిరెద్దుల ఆటలు హరిదాసుల పాటలు ఎంతో ఆకట్టుకుంటూ వీటితోపాటు ఆడపడుచులు వేసిన రంగుల ముగ్గులు ఇంటి ముంగిలలో ఎంతో ఆకర్షిస్తాయి. ఈ మూడు రోజులు పండుగ లో బొమ్మలు ,ముగ్గులు, ,గొబ్బిళ్ళు, పంటలు, పశువులు, పతంగులు, కోడిపందాలు ప్రధానంగా చోటు చేసుకుంటాయి. గ్రామీణ ప్రాంతాలలో జరిగినంత సంక్రాంతి సంబరాలు పట్టణాలలో అంతగా జరగవనే చెప్పవచ్చు. పూర్వం పండగ వేల ఊరు ఊరంతా కలుసుకొని పండగ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించుకుంటూ ఉండేవారు. కానీ కాలానుగుణంగా ఈ ఆధునికంలో ఎవరి ఇంట్లో వారే బిజీగా ఉంటూ రోజురోజుకు పండుగ వాతావరణాన్ని మరిచిపోతున్నారనే చెప్పవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ప్రధాన గాలి పటాలను ఎగురువేయడమే ఈ సంక్రాంతి పండుగలు కనిపిస్తుంది .

ముగ్గుల పోటీలు నిర్వహణ..
బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-శంకరపల్లి

మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని మిర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని మిర్జాగూడ, ఇంద్ర రెడ్డి నగర్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2,లో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి వార్డు సభ్యులు వై. ప్రవీణ్ కుమార్, చిట్టమ్మ, శారద, కమలమ్మ, సురేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, ఒగ్గు అంజయ్య ల తో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5 వేలు, రెండవ బహుమతి రూ. 3 వేలు , మూడో బహుమతి రూ. 2 వేల చొప్పున మహిళలకు నగదు 200 మందికి ఇవ్వడం జరిగింది. డప్పు శీను, భాస్కర్, గణేష్ నాయక్, ద్రోణాచారి, కొండల్, శంకర్, గఫార్, రాజు కిరణ్ గౌడ్, ఆర్ అంజి, తదితరులు ఉన్నారు.

యువత ఐక్యతకు క్రీడలు దోహదం



- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్
- తులేకలాన్‌లో సంక్రాంతి క్రీడోత్సవాలు
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్, నవచైతన్య యుజన సంఘం ఆధ్వర్యంలోక్రికెట్ టోర్నమెంట్
- తూలేకలాన్ గ్రామంలో గ్రామస్థాయి క్రీడ ఉత్సవాలు
- టోర్నమెంట్‌ను ప్రారంభించిన వెంకటేష్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

యువత ఐక్యతకు క్రీడలు దోహదం చేస్తాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగం ఇ వెంకటేష్ అన్నారు. తులేకలాన్‌లో సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురష్కరించుకుని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాల సామూహిక ఐక్యతకు, సమాజ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని చెప్పారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమన్నారు. క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడాల విజయవంతం కోసం ముందుకు వచ్చిన దాతలు, ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కడిగాళ్ల భాస్కర్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి,ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శులు కిషన్, జగదీష్, డీవైఎఫ్ఐ సీనియర్ నాయకులు సామెల్, జంగయ్య, మహేష్, వంశీ, గణేష్, యాదగిరి, కుమార్, పవన్, కుమార్, అనిల్, ఉమేష్, ఉదయ్‌కిరణ్, చంటి, సందీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

- కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుధాకర్

నవతెలంగాణ-యాచారం

ప్రజలందరూ సంక్రాంతి పండుగ పర్వదినాన్ని సుఖశాంతులతో జరుపుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు వరికుప్పల సుధాకర్ కోరారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

Notice to Show Cause (General Form)
IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE ; CITY CIVIL COURT ; HYDERABAD
I.A.No. 60 OF 2020 IN O.S.No. 781 OF 2020

Between :
Sri S. Jagan Mohan Rao .....Petitioner/Plaintiff
AND
Sri Koride Chidambara Sharma & others .....Respondents/Defendants

To
1. Sri Koride Chidambara Sharma S/o. late Sri Seetarama Sastry R/o.3-29, Saroornagar, Hyderabad, T.S.
2. Sri T. Satyanarayana, S/o. Sri T. Govindaiah, R/o.14-11-333, Jhinsi Chowraha, Hyderabad, T.S.
3. Sri Mohammed Arif, S/o. Sri Mohammed Khasim, R/o.8-13-61/3 Shastripuram, Raghavendra Colony, R.R.district. .....Respondents No.1 to 3

WHEREAS the above named petitioner Sri Jagan Mohan Rao, has made an application to this Court for temporary injunction. YOU are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the **02nd day of February, 2024** at 10-30 'O' Clock in the forenoon to Show Cause against the application, failing which said application will be heard and determined exparte.

(BY ORDER OF THE COURT)
M/s. SHYAM S. AGRAWAL, Babita Agrawal, L. Praveen Kumar, L. Pradhan Kumar advocates
Office at 101, R.K. Residency, Opp. CPI office3-6-237/1, lane beside Minerva Coffee Shop Street No.15, Himayatnagar, Hyderabad -29.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mrs. RAFEEQA BEGUM W/O ABDUL RAFEEQ KHAN,** aged about 49 Years Occ:- BUSSINESS R/o. H.NO.12-2-386/125,SYEED ALI GUDA, ASIF NAGAR,HYDERABAD, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Attapur Branch, Hyderabad for depositing his title deeds Doct. No. 6508/2019 dated 15-10-2019 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **Mrs. RAFEEQA BEGUM W/O ABDUL RAFEEQ KHAN,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
All that The HOUSE bearing Municipal no.12-2-386/125, admeasuring 64 Sq.Yds, or 53.51 Sq.Mtrs., consisting of Ground, First & Second Floors, Situated at SYED ALI GUDA, Asif Nagar, Hyderabad, T.S.(PTI NO. 1071205827), and Bounded by:
North : Neighbours
South : ROAD
East : H.NO.12-2-386/126.
West : LANE

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29. Mob:- 9849091266

PUBLIC NOTICE

The general public are hereby informed that **SRI. VANGURI ILESH S/O SRI. LATE. VANGURI YADAIAH**, aged about 26 Years Occ:- BUSSINESS R/o.H.NO.4-6-46, S.C. COLONY, Pratapsingaram Village, Ghatkesar Mandal, Malkajgiri Dist, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Attapur Branch, Hyderabad for depositing his title deeds Doct. No. 5767/2018 dated 25-05-2018 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to SRI. VANGURI ILESH S/O SRI. LATE. VANGURI YADAIAH, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
All that The Piece and Parcel of Open Plot , in Survey No. 124/D, admeasuring 308 Sq.Yds, or 257 Sq.Mtrs., Situated at Pratapsingaram Village and Gramapanchayath, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District., Under S.R.O. Narapally and Bounded by:
North : Land of Pochampally Narayana Reddy.
South : House of Vanguri Laxmamma 7 7-6" Road.
East : House of M. Ramulu.
West : Land of Vanguri Laxmamma.

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29. Mob:- 9849091266

PUBLIC NOTICE

The general public are hereby informed that **SMT. KUDIKALA PADMA W/O KUDIKALA VENKATESH,** aged about 46 Years Occ:- BUSSINESS R/o. H.NO.18-1-292/47/A, Bhagath Singh Nagar, Uppuguda, Kandikal Gate,HYDERABAD, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Attapur Branch, Hyderabad for depositing his title deeds Doct. No. 1387/2021 dated 1-1-2021 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to SMT. KUDIKALA PADMA W/O KUDIKALA VENKATESH, , and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
All that The R.C.C. & A.C.C. HOUSE With Two Shops Bearing GHMC No.18-1-292/65, (GHMC PTIN NO.1081849944), ON Part of Plot No. 65, admeasuring 89 Sq.Yds, equivqlent to 74.41 Square Meters Situated at Shivaji Nagar, Uppuguda, Hyderabad, T.S. and Bounded by the following boundaries:-
North : 25'-0" FT. WIDE ROAD.
South : NEIGHBOUR'S HOUSE ON PLOT NO.64
East : PORTION OF HOUSE NO.18-1-292/65 ON PART OF PLOT NO.65
West : ROAD

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29. Mob:- 9849091266

IN THE COURT OF THE HON'BLE XXVII ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD
M.V.O.P.No. 252 OF 2020

Between:-
Sakharam Dewasi .....Petitioner
And
Mohd. Abdul Jaleel and others .....Respondents

To
Mohd. Abdul Jaleel Slo not known to the Petitioner, H.No.8-3-234/30/B, Laxminarsimha Nagar, Yousufguda, Hyderabad-500 045.203 (Respondent No.1)

Please take notice that, in the above matter, the Petitioner filed the Claim Petition under the provisions of Motor Vehicle Act claiming compensation for the injuries sustained by him in a road accident occurred on 4-9-2019, and the above matter is coming up for your appearance and posted on 06-02-2024 at 10-30 A.M. Hence you are hereby directed to be present either in person or through an Advocate before the above court on **06-02-2024 at 10-30 a.m.**, otherwise the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF THE HON'BLE COURT)
M. MADHAVA REDDY Advocate
Flat No. 301, Indra Mansion, Street No. 20, Ramnagar, Hyderabad-500 020 Ph.No. 9848912694

IN COURT OF XII ADDITIONAL CHIEF JUDGE ; CITY CIVIL COURT ; SECUNDERABAD
O.S.No. 93 OF 2023

Between :
Sri Rajesh Chugani and another .....Plaintiffs
AND
M/s. Arihant Innovations .....Defendant

To
M/s. Arihant Innovations represented by proprietor Sri Naveen Kumar Surana R/o. 507, Sadar Bazaar, Bolaram Bazaar, Secunderabad.
Shop at 1-2-74/A/3, # 7259, Opp. Taruni Park Lane, M.G. Road, Secunderabad. ...Defendant

Whereas the plaintiffs have instituted above suit against you for recovery of possession, arrears of rent, etc. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on **05 th day of February, 2024 at 10.30 a.m.** in the forenoon to answer claim and you are directed to file on that day a written statement of your defence and produce on said day all documents in your possession or power upon which you base defence.
Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
M/s. SHYAM S. AGRAWAL, Babita Agrawal, L. Praveen Kumar, L. Pradhan Kumar advocates
Office at 101, R.K. Residency, Opp. CPI office3-6-237/1, lane beside Minerva Coffee Shop Street No.15, Himayatnagar, Hyderabad -29.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT COURT AT L.B. NAGAR
O.S.No.149 of 2021

Between:
Ch. Ram Prasad. ...Plaintiff.
and
G. Srikanth Reddy and others. ...Defendants.

To,
D1). G. Srikanth Reddy S/o. G. Pandu Ranga Reddy, Age: about 37 years, Occ: Business, R/o. Plot No.520, H.No.8-7-93/SR/520, Sri Ramana Colony, Hasthinapuram, Hyderabad. C/o. Shobha Hospital, Nagarkurnool District, Telangana. (Mobile: 9963183338)

Whereas the above named Plaintiff presented a suit in OS.No.149 of 2021, before the said Hon'ble Court for Specific Performance of Agreement of Sale, dated 12-08-2017 in respect of the Suit Schedule Property and other reliefs.
You the above said Defendant no.l take Summons that the above case is posted to **23-1-2024 at 10.30 am** before the said Hon'ble Court for your appearance and for filing of Written Statement if any, and if you failed to appear before the above said Hon'ble Court at the above said date and time, either in person or through advocate, otherwise the matter will be decided inyour absence.

BY THE ORDER OF THE COURT
T. KAMALAKAR ADVOCATE
107, V-2, TNR Shakunthala Apartments, L.B. Nagar, Hyderabad - 500074. Cell: 9440847399
Counsel for the Plaintiff

PUBLIC NOTICE

It is to inform that my client has intended to purchase the building ground plus 3 plus pent house of House bearing NO. 4- 19 with PTIN No. 1177008630 on Plot No. 81,, admeasuring 300 sq yards or 250.83 sq. mtrs., in Survey No. 140, situated at ALMASGUDA VILLAGE, BALAPUR REVENUE MANDAL, (earlier Saroornagar Mandal), RANGA REDDY DISTRICT under Bandangpet Municipal Corporation and bounded by **North** : 25' wide road, **South**: Plot No. 84, **East** : Plot No. 82 and **West** : 25' wide road from Sri SABENEKAR SANTOSH S/o. BABU RAO, aged 42 years, Occupation: Business, R/o. ? No: 4-7-918, Easmiya Bazar, Ramdev Baba temple, Komati Basthi, Himayathnagar, Hyderabad.
All persons claiming any interest or right in the said plot or any part thereof by way of sale, gift, lease, inheritance, exchange, mortgage, charge lien, trust, possession, easement, attachment or otherwise however are hereby required to make the same known to the undersigned, with supporting documents, within 7 days (seven) from the date hereof, failing which the sale transaction will be completed, without any reference to such claim, and the same if any shall be considered to be as waived.

(V ROHAN)
ADVOCATE
2-2-1144/11/3/1, NEW NALLAKUNTA HYDERABAD-44
PHONE NO: 9502553835

IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE ; CITY CIVIL COURT ; HYDERABAD
O.S.No. 781 OF 2020

Between :
Sri S. Jagan Mohan Rao ...Plaintiff
AND
Sri Koride Chidambara Sharma & others ...Defendants

To
1. Sri Koride Chidambara Sharma S/o. late Sri Seetarama Sastry R/o.3-29, Saroornagar, Hyderabad, T.S.
2. Sri T. Satyanarayana, S/o. Sri T. Govindaiah, R/o.14-11-333, Jhinsi Chowraha, Hyderabad, T.S.
3. Sri Mohammed Arif, S/o. Sri Mohammed Khasim, R/o.8-13-61/3 Shastripuram, Raghavendra Colony, R.R.district. ....Defendants No.1 to 3

Whereas the plaintiff Sri S. Jagan Mohan Rao, has instituted the above suit against you for perpetual injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 02 nd day of February, 2024 at 10.30 a.m. in the forenoon to answer the claim and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.
Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
M/s. SHYAM S. AGRAWAL, Babita Agrawal, L. Praveen Kumar, L. Pradhan Kumar advocates
Office at 101, R.K. Residency, Opp. CPI office3-6-237/1, lane beside Minerva Coffee Shop Street No.15, Himayatnagar, Hyderabad -29.

BEFORE THE CHAIRMAN, DISTRICT CONSUMER REDRESSAL COMMISSION AT SANGAREDDY
C.C.No. 42 of 2023

Between:-
Mohammad Younus ...Complainant
A N D
M/s. Aster Prime Hospital, Hyderabad and others ...Opposite Parties

N O T I C E

To,
Dr. Aruna W/o. Not Known, aged about 35 years,Occ: ICU Co-ordinator, working at Aster PrimeHospital, R/o. Plot Nos.2 & 4, Opp. Passport SevaKendra, Mythrivanam, Ameerpet, Hyderabad - 038 ...Opposite Party No.5

Whereas, I filed the C.C.No.42 of 2023 on the file of the Hon'ble Chairman, District Consumer Redressal Commissionat Sangareddy for compensation of Rs.50,00,000/- on account of negligence, improper care, physical damage and loss of elder of the family, against you and others and the said C.C.is now stands posted on02-02-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'bleChairman, District Consumer Redressal Commission at Sangareddyon02-02-2024at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(MOHAMMAD YOUNUS)
Party-in-Person

PUBLIC NOTICE

The general public hereby informed that **DASALA BHAVANI W/o. DASALA PANDU RANGA RAO,** aged about 43 years, Occ: House Wife, R/o. H.No.9-1-220, Ramdas Pura, Langar House, Hyderabad., has approached the Shriram Finance Ltd., Kukatpally Branch, Hyderabad., by put her document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **DASALA BHAVANI W/o. DASALA PANDU RANGA RAO**, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY
A1l that the Property bearing H.No.9-1-220, admeasuring 120 Sq.Yds, Situated at Ramdaspura, Langer House, Hyderabad., and bounded by:
NORTH : Lane.
SOUTH : Lane.
EAST : Road.
WEST : Community Hall

By
R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No. 575 of 2022

Between:
Singanaboina Shivakumar .....Plaintiff
And
K.Manoj Reddy & another .....Defendants

To,
D-1. K.Manoj Reddy, S/o. K.Sai Reddy, R/o. Plot No.160, Dwarakapuram Colony, Near High Court Colony, Vanasthalipuram, Ranga Reddy District

Take notice that the Plaintiff herein filed a suit for Perpetual Injunction. The above suit is posted on **01-02-2024 at 10:30 A.M.** for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

SCHEDULE OF PROPERTY
All that the Open Plot bearing Nos.142 and 143, (each Plot admeasuring 200 Sq. yards), total admeasuring 400 Sq. Yards or its equivalent to 334.44 Sq. Mtrs., in Sy.No.570, situated at Rajampeta Colony, in Pedda Amberpet Village, Abdullapurmet Rev. Mandal, under Pedda Amberpet Municipality, Ranga Reddy District, and bounded by: **North** : 30' wide Road others, **South** : Plot Nos.152 and 153, **East** : Plot No.144, **West** : Plot No.141

// BY ORDER OF THE COURT //
AKKINEPALLY RAM GOPAL RAO Advocate,
H.No.11-8-92/11, Kranthinagar, Saroornagar, Hyderabad-500 035.
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No. 575 of 2022

Between:
Singanaboina Shivakumar .....Plaintiff
And
K.Manoj Reddy & another .....Defendants

To,
D-1. K.Manoj Reddy, S/o. K.Sai Reddy, R/o. Plot No.160, Dwarakapuram Colony, Near High Court Colony, Vanasthalipuram, Ranga Reddy District

Take notice that the Plaintiff herein filed a suit for Perpetual Injunction. The above suit is posted on **01-02-2024 at 10:30 A.M.** for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

SCHEDULE OF PROPERTY
All that the Open Plot bearing Nos.142 and 143, (each Plot admeasuring 200 Sq. yards), total admeasuring 400 Sq. Yards or its equivalent to 334.44 Sq. Mtrs., in Sy.No.570, situated at Rajampeta Colony, in Pedda Amberpet Village, Abdullapurmet Rev. Mandal, under Pedda Amberpet Municipality, Ranga Reddy District, and bounded by: **North** : 30' wide Road others, **South** : Plot Nos.152 and 153, **East** : Plot No.144, **West** : Plot No.141

// BY ORDER OF THE COURT //
AKKINEPALLY RAM GOPAL RAO Advocate,
H.No.11-8-92/11, Kranthinagar, Saroornagar, Hyderabad-500 035.
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD
I.A.No. 24 of 2024 IN O.S.No. 1235 of 2021

Between:
K. Bhanu Priya & another ...Petitioners/Plaintiffs
AND
Smt. G Vijay Lakshmi & others ...Respondents/Defendants

To,
2. Smt. K. Jaya Lakshmi, D/o K. Balaiah, Aged about 55 years, Occ: Private Service, C/o H.No.12-1-1375/2/7Q, MCH Colony, Behind Vidyamandir High School,, Lalapet, Secunderabad
4. Smt. K. Lavanya, D/o K. Balaiah, Aged about 50 years, Occ: Private Service, C/o H.No.12-1-1375/2/7Q, MCH Colony, Behind Vidyamandir High School, Lalapet, Secunderabad.
5. Smt. K. Jyothi, D/o K. Balalah, Aged about 48 years, occ: Housewife C/o R/o H.No.12-1-1375/7/Q, MCH Colony, Lalapet, Secunderabad.

Please take notice that the Plaintiffs/Petitioners herein have filed the above suit for partition and other reliefs. Along with the above sult, the Plaintiffs / Petitioners filed I.A. No. 24 of 2023 against you and others, and you are arrayed as Defendants / Respondent Nos 2, 4 & 5.
Notices taken out against you all remained in-served. Hence, Honourable Court has ordered substitute service, and posted the meter to **19-01-2023** for your appearance. If you fail to appear in person or through your counsel on the above said date at 10.30 A.M., the matter will be decided as per law in your absence by setting you Ex-parte.

// BY ORDERS OF THE COURT //
Sd/-
WASIM AHMED KHAN
B.S.c. M.A. (Litt), M.A.(PP.M), LL.B., ADVOCATE 11-1-777/A, "Aziz Enclave" Chilkalguda, Secunderabad -061. Mobile: 9246362748

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No. 575 of 2022

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO. 5826 OF 2023 IN A.S.Sr. 24314 OF 2023

BETWEEN:
National Insurance Co. Ltd., & Another ...Petitioners/Appellants
AND
M/s Rajadhani Roadways ....Respondents/Respondents

To,
M/s Rajadhani Roadways, rep. by it M.D, 3-5-112/113, B-Block, Flat No. 403, Rajmohella, Narayanaguda, Hyderabad – 27.

Take notice that in I.A. 5826/2023 filed under Sec. 5 of Limitation Act, The Hon'ble Court was pleased to ordered notice through substitute service against You (Respondent) and posted the matter for your appearance on 01/02/2024.
Therefore, make it convenient to appear before the Hon'ble Chief Judge, City Civil Court, Hyderabad on **01/02/2024 at 10.30 am** either in person or through advocate, failing which the interim application I.A. 5826/2023 in AS.Sr. 24314/2023 will be heard and decided in your absence.

//By order of the Hon'ble Court//
KOTHA KRISHNA REDDY ADVOCATE
8-41/26/202, II Floor,Neeraja Apartment, West Balaji Hills, Boduppal, Hyderabad -39.
Cell : 9885804955 E - mail: kkreddyadvocate@gmail.com

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
EP NO. 230 OF 2022 IN ARB. NO. 247 0F 2018

Between :
M/s. SHRIRAM CHITS PVT LTD. (MEHDIPATNAM) Branch .....DECREE HOLDER
AND
Mohammed Ghouse & OTHERS .....JUDGMENT DEBTORS

TO
2. A. Laxman, S/o A. Ramaiah, A/a 58 yrs, R/o H. No.: 2-1-5/129, Shiam Colony, Yellamma Banda, Kukatpally, Hyd. Occ: GPE(W/S), O&M Division, O/o. H.M.W.S.S&B, Goshamahal, Hyd. Present address. Occ. SPE(M/B), O/o. H.M.W.S.S&B, O&M Division No. I, Navodaya Colony, Kakatiya Nagar, Gudimalkapur, Mehdipatnam, Hyd. JDR. NO, 2
3. Asad Bin Yousuf, S/o Yousuf Bin Nasar, A/a 58 yrs, R/o H. No. 10-1-1008, AC Guards, Khairatabad, Hyd. Occ. SPE(W/S), O&M Division-IV, O/o. H. M.W. S. S&B, Red Hills, Hyd. Present Address Occ. SPE(M/B) O/o.H. M. W. S. S&B, O&M Division-IV, Allahbanda Section, Red Hills, Hyd. DR. NO, 3

Please take notice that the above E.P. filed for you for recovery of Rs. 9,89,731- (Rupees Nine Lakhs Eighty Nine Thousand Seven Hundred Thirty One Only) and the same posted to **02-02-2024** for your appearance in the Court at 10.30 A.M. if you fail to

(BY ORDER OF THE COURT)
S. RAVIK NTH Advocate
Hyderabad.
COUNSEL FOR THE DECREE HOLDER

నల్సార్ కాలేజీ ఆఫ్ లా లో విజయ్ అమృత్‌కు సీటు



నవతెలంగాణ - ధూల్‌పేట్

అఖిల భారత స్థాయిలో నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్ బి2024 పి.జీ) లో జాతీయ స్థాయిలో 66 వ ర్యాంకు సాధించి..నల్సార్ కాలేజీ ఆఫ్ లా లో ఎస్. విజయ్ అమృత్ సీటును సాధించారు. ఎంపీసీ చదివిన వారికి ఐఐటీ జేఈఈ మెయిన్స్, బైపీసీ చదివిన వారికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎయిమ్స్) ఏ విధంగా ఉంటుందో లా చదివే వారికి నల్సార్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించే (క్లాట్- 2024) ఎక్సామినేషన్ ఆ విధంగా ఉంటుంది. కొన్ని వేలమంది లా పూర్తి చేసుకున్న విద్యార్థులు పోటీ పడే ఎల్ఎల్ఎం (పీజీ) కోర్సులో సీటు రావడంతో అనేక మంది ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల అధ్యాపకులు, మహాత్మా గాంధీ లా కళాశాల అధ్యాపకులు, హైకోర్టు ఆఫ్ తెలంగాణ న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన సైబర్ క్రైమ్ డిప్లొమా కోర్సులో యూనివర్సిటీ ప్రథముడిగా (ఫస్ట్ ర్యాంక్) సాధించిన విజయ్ అమృత్ ను ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల అధ్యాపకులు అభినందించారు.

'ఎస్ఆర్‌కేపురం' అసోసియేషన్ అధ్యక్షుడిగా సాయి కుమార్



నవతెలంగాణ - చైతన్యపురి

ఎస్ఆర్‌కేపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.సాయి కుమార్, కార్యదర్శిగా శ్యాం సుందర రావులను నియమిం చారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యవర్గ సభ్యుల పదవీ బాధ్యతల కేటాయింపులు తదుపరి సమావేశంలో ప్రకటిస్తాం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గట్టు హరీష్, హేమాద్రి, రాజేంద్రప్రసాద్, గోపాలరెడ్డి, సాంబశివరావు, శ్రీనివాసరావు, విద్యారెడ్డి పాల్గొన్నారు.

'ఓ వృద్ధురాలికి అరుదైన శస్త్ర చికిత్స'



నవతెలంగాణ - ధూల్ పేట్

శ్వాసకోశ సమస్యతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలికి కేర్ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి, ప్రాణాలను కాపాడారు. ఈ మేరకు ఆదివారం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చీఫ్ కార్డియాథొరాసిక్ హార్ట్, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ కేవీ రాజశేఖర్ వివరాలను వెల్లడించారు. ఇటీవల రంగు సుబ్బమ్మ(65)కు చాతి నొప్పి, శ్వాస తీసుకోవడం కష్టతరం కావడంతో ఆమె కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రిలో చూపించినట్లు తెలిపారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి పెద్దాస్పత్రికి తీసుకెళ్లాలని సూచించినట్లు పేర్కొన్నారు.పలు ఆస్పత్రులలో చూపించినా ఫలితం లేకపోవడంతో ఇటీవల కేర్ ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో రంగు సుబ్బమ్మకు దాదాపు 3 గంటలు శ్రమించి, శస్త్ర చికిత్స చేసి ఆమె ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. వైద్య పరిభాషలో ఈ శస్త్ర చికిత్సను వాల్వ్ స్పేరింగ్ ఆమోమెటిక్ రూట్ రీప్లేస్మెంట్ (డేవిడ్ ప్రొజి సర్) అంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్.స్వామి, డాక్టర్ సమీ వైద్య బృందం పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా
గుర్రంగూడ రహదారి



- రూ.3కోట్ల నిధులు మంజూరు
- ఏండ్లు గడుస్తున్నా ప్రారంభం కాని రోడ్డు నిర్మాణ పనులు
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు



నవతెలంగాణ- బడంగ్ పేట్

ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తామనే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత.. సమస్యలను పరిష్కారం చేయకుండా, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ ధనార్జనే ధ్యేయంగా మారిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే..మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో ఉన్న గుర్రం గూడ గ్రామంలోని ప్రధాన రహదారిపై ఎంతో కాలంగా గుంతలు ఉన్నాయి. ప్రజలు, వాహనదారుల రాకపో కలకు ఇబ్బందులు తలెత్తు తున్నాయి. ఆ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్మాస్ గూడ శివాలయం నుండి గుర్రంగూడ ప్రభుత్వ పాఠశాల వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు 2021 సంత్సరంలో హెచ్ఎండీఏ నుండి నిధులు మంజూరయ్యాయి. కానీ సంబంధిత కాంట్రాక్టర్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులను ప్రారంభించి అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని గతంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి, సంబంధిత అధికారులకు వినతి పత్రాలను అందజేయడం జరిగిందని స్థానికులు వాపోతున్నారు.

పైపులైన్ వలన పనులు ఆపేశాం

అల్మాస్ గూడ శివాలయం నుండి గుర్రంగూడ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభిస్తాం. ఆ రోడ్డును ఆనుకొని పైపు లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందుకే రోడ్డు నిర్మాణ పనులను ఆపేశాం. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులను త్వరలోనే పూర్తిచేస్తాం.

- డీఈఈ యాదయ్య

త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలి

అల్మాస్ గూడ శివాలయం నుండి గుర్రంగూడ ప్రభుత్వ పాఠశాల వరకు చేపట్టిన ప్రధాన రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ఎంతో కాలంగా నిర్మాణ పనులకు నోచుకోక గుంతల మయంగా, అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలి.

- కార్పొరేటర్ దడిగ శంకర్

జోడో న్యాయ యాత్ర విజయవంతం కావాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న కాశీ బుగ్గ దేవాలయంలో రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి..1116 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ..ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జోడో న్యాయ యాత్రకు మద్దతు తెలుపుతూ తమ వాహనానికి పోస్టర్ అతికించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, గజ్జెల రామ్ చందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, కొవ్వూరు రాకేష్, ఐఎన్టీయు జిల్లా అధ్యక్షుడు సామ భాస్కర్ రెడ్డి, దాసరి కిరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరి పిల్లలతో తల్లి అదృశ్యం







నవతెలంగాణ- బడంగ్‌పేట్

భర్త చేస్తున్న చిత్ర హింసలు భరించలేక భార్య ఇద్దరు పిల్లలతో అదృశ్యమైంది. ఈ ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట్ మండలం రంగనాథపురం గ్రామానికి చెందిన హుసేని అలియాస్ రేణుకతో మంఖాల్ గ్రామానికి చెందిన యాసిన్‌తో గత కొంత కాలం కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కూతురు అఫ్రిన్(14), కుమారుడు హుసేన్(8)లు ఉన్నారు. అయితే భార్య భర్తలకు తరచూ గొడవలు జరుగుతుండేవి. గత నెల 18న ఇద్దరు గొడవ పడ్డ విషయాన్ని తల్లికి ఫోన్ చేసి చెప్పింది. అదే రోజు ఇద్దరు పిల్లలతో ఇంటి నుండి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద వారి ఆచూకీ కోసం ఆరా తీశారు. కానీ ఫలితం లేదు. దీంతో కుటుంబ సభ్యులు పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దుప్పట్లను పంపిణీ చేసిన ఉప్పల



నవతెలంగాణ- నాగోల్

రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో చింతల రజనీకాంత్ అధ్యక్షతన వనస్థలిపురంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్త, వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, బీఎస్‌రెడ్డి మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకురాలు ముత్తాని లక్ష్మీ ప్రసన్నలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు కట్ట రవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్ర భాగ్యలక్ష్మి, మణిమాల, మిడిదొడ్డి శైలజ, ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విజయ్ గుప్తా, కన్యకా పరమేశ్వరి టెంపుల్ చైర్మన్ జయరాములు, రామ్మోహన్, జగదీశ్వర్ గుప్తా , ఐవివిపిఆర్ఓ సరిత, ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, నియోజకవర్గ అధ్యక్షుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేసిన 'గేమ్ చేంజర్' చిత్ర యూనిట్



నవతెలంగాణ - చైతన్యపురి

శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాతగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న గేమ్ చేంజర్ సినిమా షూటింగ్‌లో చిత్ర యూనిట్ ఆదివారం రెండు లక్షల రూపాయలను 'రెడీ టు సర్వ్ ఫౌండేషన్', 'ఆలేటి ఆటం ఫౌండేషన్'కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సినిమా ప్రొడక్షన్ కంట్రోలర్ వాసు మాట్లాడుతూ అనాథలు, వృద్ధుల కష్టాలు చూసి చలించి, విరాళాలు స్వీకరించి ఆ సంస్థలకు అందజేసినట్లు తెలిపారు. అనంతరం రెడీ టు సర్వ్ ఫౌండేషన్ నిర్వాహకుడు పెద్ది శంకర్ చిత్ర యూనిట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ ప్రతాప్, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్ల, ప్రవీణ్ ,నరసింహరావు, జబ్బీర్, రషీద్, రవిశంకర్, చిత్ర యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

'డీఆర్‌డీఎల్ కాలనీ' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని డీఆర్‌డీఎల్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో కాలనీలోని మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని..వివిధ రకాల రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కే.రాంప్రసాద్ రావు మాట్లాడుతూ అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి లావణ్య, ద్వితీయ బహుమతి జయశ్రీ, తృతీయ బహుమతి కుమారి శ్రావణిలు గెలుచుకున్నట్లు తెలిపారు. అనంతరం వారికి కాలనీ ప్రతినిధులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ ఎస్.కరుణాకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డి.రాజు రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల భోగి సంబురాలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్‌లోని శ్రీ రామకృష్ణాపురంలో మహిళా మండలి అధ్యక్షురాలు అన్నపూర్ణ, సెక్రటరీ రాధా ఆధ్వర్యంలో ఆదివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రాగానే తెలుగు ఇండ్లకు కొత్త శోభ వస్తుందన్నారు. ముగ్గులు, భోగి మంటలు, కోడి పందేలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటలతో తెలుగు రాష్ట్రాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది అని అన్నారు. మూడు రోజుల పాటు కోలాహలంగా జరిగే సంక్రాంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగను జరుపుకుంటామన్నారు. కాలనీవాసులు అందరం కలిసి ఎంతో ఉత్సాహంగా పండుగలను నిర్వహించుకుంటామని తెలిపారు.

నవతెలంగాణ- చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ప్రజలకు భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కృషి ఫలించి, పంటలు ఇండ్లకు చేరే సంతోష సమయంలో ఈ పండుగను జరుపుకుంటున్నామని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తేనే అన్నదాతలకు అసలైన సంక్రాంతి పండుగ అని అన్నారు. ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ ఏడాది అంత రైతులకు శుభం జరగాలని ఆకాంక్షించారు.



సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సబితమ్మ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజక వర్గం ప్రజలందరికీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదివారం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పండుగ పల్లెల, రైతుల పండుగ.. మొత్తంగా మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగని పేర్కొన్నారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకు వస్తాయని వివరించారు. ఈ పండుగను ప్రతీ కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

నవతెలంగాణ- నాగోల్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాగోలు డివిజన్‌లో ప్రజలు సంబరాలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. డివిజన్‌లోని జయపూర్ కాలనీ, బ్లైండ్ కాలనీ, కృష్ణానగర్, అరుణోదయ నగర్ కాలనీ, కోఆపరేటివ్ బ్యాంకు కాలనీ, బండ్లగూడ, ఆనంద్ నగర్‌లలో మహిళలు, యువకులు, పిల్లలు భోగి మంటలు పెట్టి, ఆటపాటలతో చలిమంటలు కాపుకున్నారు. భోగిమంటలతో ప్రారంభమైన ఈ సంక్రాంతి సంబరాలతో డివిజన్‌లో పండగ వాతావరణం నెలకొంది.




వైభవంగా శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ - చైతన్యపురి

కొత్తపేటలోని శ్వేత గార్డెన్‌లో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం శ్రీ లక్ష్మీ నారాయణ సేవా సమితి ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ నిర్వాహకురాలు గురుమాత దివ్యశ్రీ రమణ చక్రవర్తుల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులు దేవత రూపంలో పలు సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి త్రిదండి శ్రీనివాస వ్రతధర జీయర్ స్వామి హాజరై ఆశీస్సులు అందించారు. అనంతరం మాజీ ఎంపీ వేణుగోపాల చారి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి డైరెక్టర్ వెంకటరమణాచార్యులు, కొండల్ రెడ్డి, గోపి, చంద్రశేఖర రావు, బండారు అశోక్, భాస్కర్, రాజేష్, పావని, శారద, గండి భాస్కర్, ఎం.వెంకటాచార్య, అనిత, మౌనిక, లావణ్య, నక్క రాంబాబు పాల్గొన్నారు.

పంటల పండుగ సంక్రాంతి





ఏ పండుగ వచ్చినా సందడంతా మహిళలు, పిల్లలదే. ఇక తెలుగు ప్రజలు ఆనందోత్సవంతో మూడు రోజులపాటు జరుపుకునే పండుగ సంక్రాంతి. ఇది ధనుర్మాసంలో వస్తుంది. అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటారట. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పుడు ఈ పండుగను జరుపుకుంటారట. ఈ పండుగ నువ్వుల మిఠాయిలకు, గాలిపటాలు ఎగురవేయటానికి ప్రసిద్ధి. అలాగే పండుగను 'పంటల' పండుగ అని కూడా అంటారు. దీనికి కారణం ఏమిటో, ఈ పండుగ ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకుందాం...

మకర సంక్రాంతిని 'పంటకోతల లేదా పంట నూర్పిడుల' పండుగగా కూడా పిలుస్తుంటారు. ఎందుకంటే ఈ సమయానికల్లా పంట నూర్పిడులు అయిపోయి ప్రజలు పెద్ద ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ రోజున పంటలలో వారికి సహాయపడిన వారికి కృతజ్ఞత తెలుపుతారు. పంటలలో పశువులు చాలా ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందువల్ల పండుగ తర్వాతి రోజు వాటి కోసమే 'కనుమ' పండుగ అని జరుపుకుంటారు. మొదటి రోజు భూమికి, రెండవ రోజు మనకు, మూడవ రోజు పాడి పశువులకు. ఇవి మనకంటే ఉన్నత స్థాయిలో ఉంచబడ్డాయి. ఎందుకంటే పశువల వల్లనే మనం జీవిస్తూ ఉన్నాం. మన వల్ల అవి జీవించడం లేవు. మనం లేకపోతే అవన్నీ స్వతంత్రంగా, సంతోషంగా ఉంటాయి. కానీ అవి లేకపోతే మనం కచ్చితంగా జీవించలేం.

అనుకున్నది సాధించేందుకు

ఈ పండుగలనేవి మన వర్తమాన, భవిష్యత్తులను స్పృహతో మలచుకోవాలి అనే దాన్ని గుర్తుచేస్తాయి. ఇప్పుడు మనం గత ఏడాది పంటను కోసుకున్నాం. తర్వాత పంటను పండించడానికి కావలిసిన ప్రణాళికను స్పృహతో, జంతువులను కూడా పరిగణనలోకి తీసుకుని సిద్ధం చేసుకోవాలి. అందువల్ల ఈ మకర సంక్రాంతి పండుగ 'పంటల పండుగ' అయ్యింది. కానీ దీనికి ఖగోళ పరమైన, ఆధ్యాత్మిక పరమైన అర్థాలు కూడా ఉన్నాయి. ఒక నిర్దిష్ట యోగ ప్రక్రియ నుంచి ఈ పండగ ఆవిర్భవించింది. కానీ సాధారణ ప్రజలు వారికి అనువైన పద్ధతుల్లో దీనిని జరుపుకుంటున్నారు. అలాగే అందరూ తాము అనుకున్నవి సాధించడానికి ఒక సరికొత్త ప్రయత్నం కూడా ఈ సందర్భంగా మొదలుపెడతారు.

పెద్ద పండుగ

సంక్రాంతి సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యంతో గాదెలతో పాటూ రైతులు మనసు నిండుగా ఉంటుంది. ఇంటికి చేరిన కొత్త బియ్యంతో అన్నం వండుకుని తినరు.. ఎందుకంటే... కొత్త బియ్యం అరగదు. అందుకే వాటికి బెల్లం జోడించి పరమాన్నం, అప్పాలు, అరిసెలు, సకినాలు చేస్తారు. ఇలా చేస్తే పిండి వంటలు చేసుకున్నట్టు ఉంటుంది. జీర్ణ సమస్యలు తలెత్తవు. తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేసి నైవేద్యం ఉంటుంది. జీర్ణ సమస్యలు తలెత్తవు. తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేసి నైవేద్యం పెడతారు. అందుకే పొంగల్ అని పిలుస్తారు. మరోవైపు పంటని చేతికందించిన కృతజ్ఞతగా ప్రకృతిని, పశువులను పూజిస్తారు.

నువ్వుల ప్రత్యేకం

సంక్రాంతి రోజు చేసే పిండి వంట లన్నింటిలో నువ్వులు ఎక్కువగా వాడతారు. చాలా రాష్ట్రాల్లో నువ్వులతోనే పిండి వంటలు చేసి పంచుకుంటారు. ఈ కాలంలో నువ్వుల వాడకం వెనక ఆరోగ్యరహస్యాలెన్నో ఉన్నాయి. వీటిలో ఉండే అధిక పోషకాల వల్ల ఒంటికి బాగా వేడి చేస్తుంది. అందుకే ఆహారంలో నువ్వులు పెద్దగా వాడరు కానీ సంక్రాంతి సమయంలో సూర్యుని దిశ మారి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ సమయంలో నువ్వులని తినడం వల్ల మారుతున్న వాతావరణానికి శరీరాన్ని అలవాటు చేసినట్టవుతుంది.

ప్రతి పద్ధతి అద్భుతమే

సృజనాత్మకతని వెలికి తీసే ముగ్గులు, బొమ్మల కొలువులు, గాలిపటాలు, గొబ్బిళ్లు... ఇలా సంక్రాంతి సందర్భంగా పాటించే ప్రతి పద్ధతి అద్భుతంగా అనిపిస్తుంది. అందుకే ఈ మూడు రోజులు మాత్రమే కాదు నెల రోజుల ముందు నుండే సందడి మొదలైపోతుంది.

పెద్దల పండుగ

సంక్రాంతి రోజు పెద్దలకు తర్పణం విడవటం తరతరాలుగా ఆచారంగా వస్తోంది. ఈ కాలంలో పెద్దలను గుర్తు చేసుకుంటూ తర్పణాలను విడుస్తారు. అందుకే సంక్రాంతి పెద్ద పండుగగా మాత్రమే కాదు పెద్దల పండుగ కూడా పిలవబడుతుంది.

నలుగురిలో మనంగా...

ఎప్పుడూ నేనే అనే భావన కన్నా.... నలుగురిలో మనం అనే భావన అంతులేని ఆనందాన్నిస్తుంది. సంక్రాంతి అర్థం కూడా అదే. మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన పండుగ. పంటలు పండి ధాన్యం ఇళ్లకి చేరుకునే సంక్రాంతి సమయంలో దానం చేయడం చాలా మంచిదని చెబుతారు. హరిదాసులు, బుడబుక్కలవారు, గంగిరెద్దులనాడించే వారు... ఇలా పండుగ శోభను పెంచే వారెందరో. వీళ్లందరికీ తోచిన సహాయం చేసి తృప్తిని పొందుతారు.



డార్క్ చాక్లెట్ తింటే...

చలికాలం వచ్చిందంటే చాలు అనేక సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. అందువల్ల ఈ కాలంలో పోషకాలు ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలని డాక్టర్లు సలహాలిస్తుంటారు. అయితే చలికాలంలో చాక్లెట్లు తింటే జలుబు చేస్తుందని పిల్లలను చాక్లెట్ తినవద్దని తల్లిదండ్రులు చెబుతుంటారు. కానీ వాస్తవానికి డార్క్ చాక్లెట్ తింటే చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఎందుకంటే డార్క్ చాక్లెట్ తయారీలో వాడే కోకో పొడర్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల శరీరంలో రోగనిరోధక వ్యవస్థ బలపడి ఎటువంటి ఇన్ఫెక్షన్లు ధరిచేరవు. శరీరంలో వేడిని పెంచి చలిని తట్టుకునే శక్తిని ఇస్తుంది.ఈ డార్క్ చాక్లెట్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం.

రక్తపోటు : డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ తినడం వల్ల మీ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. నైట్రిక్ ఆక్సైడ్ మీ శరీరంలో సహజంగా సంభవించే పదార్థం. ఇది రక్త నాళాలలో చిన్న గ్రాహకాలపై పనిచేసి వాటిని విడదీయడానికి సహాయపడుతుంది, తద్వారా రక్తపోటు తగ్గుతుంది.

కొవ్వు : డార్క్ చాక్లెట్ తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. అదేవిధంగా మంచి కొలెస్ట్రాల్ అయిన హెచ్‌డిఎల్‌ను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది హృదయ సంబంధ వ్యాధులు, హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

మెదడు పనితీరు : జ్ఞాపకశక్తిని పెంచడానికి, మెదడును ఉత్తేజం చేయడానికి డార్క్ చాక్లెట్ సహాయపడుతుంది. 2012లో నాటింగామ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు డార్క్ చాక్లెట్ తినడం వల్ల మెదడులోని కొన్ని ముఖ్య ప్రాంతాలకు రక్త ప్రవాహం పెరుగుతుందని కనుగొన్నారు. ఇది మెదడు పనితీరును, అప్రమత్తతను మెరుగుపరుస్తుంది. 2013లో న్యూరాలజీ జర్నల్‌లో ప్రచురించబడిన మరో అధ్యయనంలో ప్రతిరోజూ డార్క్ చాక్లెట్ తినడం ద్వారా మీ జ్ఞాపకశక్తి దాదాపు 30 శాతం పెరుగుతుందని, మీ సమస్య పరిష్కార నైపుణ్యాలు కూడా మెరుగవుతాయని తేలింది.



గుండె ఆరోగ్యం : డార్క్ చాక్లెట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని 2015లో జరిగిన ఒక అధ్యయనంలో తేలింది. 2014లో అమెరికన్ కెమికల్ సొసైటీ (ఎసిఎస్) సమర్పించిన మరొక అధ్యయనంలో డార్క్ చాక్లెట్ తినేటప్పుడు కడుపులోని గట్ బ్యాక్టీరియాను బయటికి పంపిస్తుందని పేర్కొంది. దీంతో ప్రతిరోజూ చాక్లెట్ తినడం వలన గణనీయమైన మొత్తంలో హృదయ సంబంధ వ్యాధులు, హార్ట్ స్ట్రోక్ ప్రమాదాలు తగ్గుతాయని తేలింది.

బరువు అదుపు : కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం 1000 మంది అమెరిన్లపై అధ్యయనం నిర్వహించింది. ఈ అధ్యయనంలో అప్పుడప్పుడు చాక్లెట్ తిన్న వారి కంటే ఎక్కువగా తిన్నవారే సన్నగా ఉన్నారని తేలింది. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ, బరువు తగ్గడానికి అనుకూలంగా ఉండే పదార్థాలు ఇందులో ఉన్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. భోజనం చేసిన తర్వాత డార్క్ చాక్లెట్‌ను తింటే బరువు పెరగడాన్ని అరికట్టే అవకాశం ఉందని మరో అధ్యయనం తెలిపింది.

ప్రాణాలు తీసిన పతంగులు

(మొదటిపేజీ తరువాయి)

మాంజా చుట్టుకుంది. దీంతో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలకు గురైన ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. కోటేశ్వరరావు విశాఖపట్నంకు చెందినవాడు.యువకుడు బిల్డింగ్‌పై నుంచి కిందపడి తీవ్ర గాయాలతో రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటన అల్వాల్‌లో చోటు చేసుకుంది. చనిపోయిన యువకుడు పేట్ బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్ ఏఎస్‌ఐ కుమారుడు ఆకాశ్‌గా గుర్తించారు. ఈ సంఘటనపైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పతంగుల కారణంగా గత రెండురోజుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. పండుగ వేళ మృతుల కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. మాంజాదారంపై నిషేధం ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా పలువురు విక్రయిస్తున్నారు. పతంగులను ఎగురవేస్తూ ఇష్టారాజ్యంగా వదిలివేస్తుండడంతో మాంజాదారంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే, పక్షులు సైతం బలవుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు.

హై టెన్షన్ వైర్లకు చిక్కుకున్న గాలిపటాన్ని తీస్తూ ..

జోగిపేట : హైటెన్షన్ వైర్లకు చిక్కుకున్న గాలిపటాన్ని తీసే ప్రయత్నంలో విద్యుద్ఘాతానికి గునై ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని జోగిపేట పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ ప్రాంతంలో గల ఓ పార్మా కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం(35) సంక్రాంతి పండుగ సందర్భంగా భార్య, పిల్లలతో కలిసి జోగిపేటలో నివాసముంటున్న మామ ప్రసాద్ ఇంటికి వచ్చారు. ఆదివారం ఉదయాన్నే బిల్డింగ్‌పై పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేసి అందరూ ఆనందంగా గడిపారు. పిల్లలు ఎగురవేస్తున్న గాలిపటం బిల్డింగ్‌కు సమీపంలో ఉన్న హై టెన్షన్ వైర్లకు తగిలింది. ఈ క్రమంలో ఆ వైర్ల నుంచి గాలిపటాన్ని తీయడానికి సుబ్రహ్మణ్యం ప్రయత్నించగా.. ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలింది. దాంతో అతడు రెండంతస్తుల భవనం పైనుంచి కిందపడిపోగా.. తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను ముందుగా స్థానిక జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడినుంచి సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. కాగా భర్తను కాపాడబోయే క్రమంలో మృతుని భార్య చాముండేశ్వరికి గాయాలయ్యాయి. అలాగే వారి ఓ కుమారుడికి కూడా గాయాలు అయ్యాయి. మృతుడి స్వస్థలం కృష్ణాజిల్లా గుడివాడ ప్రాంతం.

నారావారిపల్లెలో సంక్రాంతి శోభ

- హాజరైన చంద్రబాబు, లోకేష్‌కు ఘన స్వాగతం
- సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి

రామచంద్రపురం :తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. సంక్రాంతి పండగను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కుటుంబసభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లెలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం గుంటూరు జిల్లా ఉండవల్లి నుంచి ప్రత్యే క హెలికాప్టర్‌లో ఆయన, నారా లోకేష్ ఏ.రంగంపేటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు, లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, నారా దేవాన్ష్ రెండు రోజుల క్రితమే నారావారిపల్లెకు చేరుకున్నారు. చిత్తూరు జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షులు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని పరామర్శించి, ఆరోగ్యం గురించి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ జీఓలు దహనం

నారావారిపల్లెలో భోగి మంటల్లో ప్రభుత్వ జీఓలు దహనం చేశారు. జీఓ నంబర్ 1, ఎస్మా, ఇన్నర్‌రింగ్ రోడ్డు, లికర్స్, శాండ్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎఫ్‌ఐఆర్ కాపీలను నందమూరి వసుంధర, రామకృష్ణ, పులివర్తి సుధారెడ్డి, చంద్రబాబు సోదరి హైమావతి దహనం చేసి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరిదాసు కీర్తనలు, ముగ్గుల పోటీలు, ఆటపాటలతో సందడి వాతావరణం నెలకొంది.

భారీ పెట్టుబడులే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అనుకూలతలు, బలాబలాలు, తమ ప్రాధాన్యతలను వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక ద్వారా చాటి చెబుతామని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు స్విట్జర్‌లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం పర్యటనకు సంబందించిన వివరాలను ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో వెల్లడించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో పాల్గొనాల్సిందిగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఆహ్వానం అందిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృందానికి సీఎం నేతృత్వం వహించడం ఇది తొలిసారని పేర్కొన్నారు. ఈ బృందంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కూడా ఉంటారని తెలిపారు. విదేశీ, భారతీయ పారిశ్రామికవేత్తలను కలుసుకుని కొత్త ప్రభుత్వ విజన్, ప్రాధాన్యతలను వివరించడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం అవకాశం ఇస్తుందని అభిప్రాయపడ్డారు. ఐటీ రంగంలో అగ్రగామిగా, లైఫ్ సైన్సెస్ రంగానికి హబ్‌గా ఉన్న తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది చక్కటి వేదిక అని పేర్కొన్నారు. మూడు రోజుల దావోస్ పర్యటనలో తాను, సీఎం కలిసి 70 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలను కలవబోతున్నామని వెల్లడించారు. తాము సమావేశం కాబోతున్న వారిలో నొవర్తీస్, మెడ్ ట్రానిక్స్, ఆస్ట్రాజనిక, గూగుల్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్జీసీ, యూపీఎల్ తదితర అంతర్జాతీయ కంపెనీల సీఈఓలు, సీఎక్స్ఓలు ఉన్నారని తెలిపారు. భారత్‌కు చెందిన టాటా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ గోద్రెజ్, ఎయిర్‌టెల్, బజాజ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీ అవ్వడమే కాకుండా సీఐఐ, నాస్కం వంటి వ్యాపార ఛాంబర్స్ ప్రతినిధులతో సమావేశం అవుతామని వివరించారు. దావోస్ పర్యటన విజయవంతం కావటానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టడం లేదనీ, ఫార్మా ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. తొలిసారి దావోస్ పర్యటనలోనే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక గౌరవం దక్కిందనీ, ఆయనను వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో మాట్లాడవలసిందిగా ఆహ్వానించారని వెల్లడించారు. అక్కడ జరగబోయే చర్చాగోష్టిలో పురోగమిస్తున్న వైద్యరంగంపై అభిప్రాయాలను పంచుకుంటారని తెలిపారు.

"ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్" అనే అంశంపై జరగనున్న అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొని ఆగ్రి - ఎకానమీపై వాతావరణ మార్పుల ప్రభావం, రైతుల జీవనోపాధిని పరిరక్షించడానికి వాతావరణం ప్రకారం సాగే వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఏఐ పరిశ్రమ వర్గాలు ఏర్పాటు చేస్తున్న చర్చా వేదికలో "డెవలపింగ్ స్కిల్స్ ఫర్ ఏఐ" అనే అంశంపై తాను మాట్లాడటమే కాకుండా టెక్ కంపెనీలు, వర్తక సంస్థలు, ప్రవాసీ భారతీయ పారిశ్రామికవేత్తలను కూడా కలుసుకుంటానని చెప్పారు. ఈ పర్యటనలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు బ్రెండే బోర్జ్‌తో సమావేశం అవుతామని ప్రకటించారు. రాష్ట్రంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి బలమైన వ్యవస్థీకృత సంబంధాలున్నాయనీ, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి సంబంధించిన సెంటర్ ఫర్ 4త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సీ4ఐఆర్) సదస్సు హైదరాబాదులో జరగబోతున్న విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయం ఆహార శుద్ధి రంగాల్లో సాంకేతిక ఉపక్రమణలకు ఆ సంస్థ క్రియాశీలకంగా మద్దతిస్తోందని పేర్కొన్నారు.

ఆర్టీసీకి ప్రయాణీకులు బ్రహ్మరథం

- 6261 ప్రత్యేక బస్సులు
- ఒక్కరోజులోనే 52.78 లక్షల మంది ప్రయాణం
- 'మహాలక్ష్మి'తో ఓఆర్ ఫుల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)కి ప్రయాణీకులు బ్రహ్మరథం పట్టారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంస్థ నిర్దేశించుకున్న ప్రత్యేక బస్సులకంటే అదనంగా ఏర్పాట్లు చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 'మహాలక్ష్మి' మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అన్ని ప్రాంతాల మహిళలు వినియోగించుకున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు, సిబ్బంది పరస్పరం సహకరించుకొని, ముందస్తు ప్రణాళికకు మించి అదనపు బస్సుల్ని నడిపారు. సంక్రాంతి సందర్భంగా 4484 ప్రత్యేక బస్సుల్ని నడపాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మహాలక్ష్మి పథకం నేపథ్యంతో రద్దీ ఎక్కువగా ఉంటుందని ముందే అంచనా వేసి, గత ఏడాదికంటే అధిక బస్సులు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే ఆ అంచనాలకు మించి ప్రయాణీకుల నుంచి రద్దీ ఏర్పడింది. దీనితో 6,261 ప్రత్యేక బస్సుల్ని నడిపినట్టు టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఈనెల 13వ తేదీ ఒక్కరోజే 1,861 ప్రత్యేక బస్సులను వివిధ ప్రాంతాలకు నడిపామనీ, దానిలో 1,127 హైదరాబాద్ సిటీ బస్సులను ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న కరీంనగర్, వరంగల్, విజయవాడ, ఖమ్మం తదితర రూట్లలో తిప్పామని ఆయన వెల్లడించారు. ఈనెల 13వ తేదీ ఒక్క రోజే 52.78 లక్షల మందిని ఆర్టీసీ సిబ్బంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారనీ, దానిలో సగానికిపైగా మహిళా ప్రయాణీకులే ఉన్నారని ఎమ్‌డీ వివరించారు. ముందస్తు ప్రణాళిక, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల సంక్రాంతికి ప్రశాంతంగా ప్రయాణీకులను సొంతూళ్లకు సంస్థ చేర్చామన్నారు. తొలిసారిగా బస్‌భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది, అధికారులు, ప్రయాణీకులకు ఎమ్‌డీ సజ్జనార్ ప్రత్యేక కతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో నష్టపరిహారాన్ని పెంచే అంశాన్ని పరిశీలించండి



(మొదటిపేజీ తరువాయి)

వేసింది. మోటారు వాహనాల (ఎంవీ) చట్టం, 1988 ప్రకారం ఎవరైనా హిట్ అండ్ రన్ ప్రమాదంలో మరణిస్తే.. కేంద్రం సూచించిన విధంగా రూ. 2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పరిహారం చెల్లించాలనీ, తీవ్రమైన గాయమైతే అది రూ. 50వేలుగా చెల్లించాలన్న విషయాన్ని సుప్రీంకోర్టు గుర్తించింది. ఎంవీ యాక్ట్ కింద పరిహారం పథకం గురించి ఇలాంటి ప్రమాదాల బాధితుల కుటుంబ సభ్యులకు తెలియజేయాలని పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం 2016లో 55,942 హిట్ అండ్ రన్ ప్రమాదాలు నమోదు కాగా.. 2022లో ఈ సంఖ్య 67,387కి పెరిగిందని నమోదైందని జస్టిస్ ఎఎస్ ఓకా, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది.


హత్యా రాజకీయాలు మానుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో 20 రోజుల క్రితం భూ తగాదాల వల్ల రిటైర్డ్ ఆర్మీ జవాన్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మల్లేష్ హత్యకు గురి అయ్యాడు. ఈ విషయాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి ఆదివారం గంట్రావుపల్లి గ్రామంలోని మల్లేష్ ఇంటికి వెళ్లి మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మల్లేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఆయన వెంట మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గణేష్‌రావు, హర్షన్న నాయకులు రవి నాయక్, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు అట్ల రాజేందర్ గౌడ్, పెద్ద కార్ పాముల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, తదితరులు ఉన్నారు.

మా దేశంలో భారత సైన్యం వద్దు

- మార్చి 15లోగా ఉపసంహరించుకోవాలి : మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు



న్యూఢిల్లీ : మాల్దీవుల్లో మార్చి 15లోగా భారత సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు గడువు విధించారు. ఈ విషయాన్ని ఆ దేశ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రభుత్వ తాజా లెక్కల ప్రకారం మాల్దీవుల్లో 88 మంది భారత సైనిక సిబ్బంది ఉన్నారు. ప్రెసిడెంట్ ఆఫీసులోని పబ్లిక్ పాలసీ సెక్రెటరీ అబ్దుల్లా నజీమ్ ఇబ్రహీం మాట్లాడుతూ.. మార్చి 15 లోగా తన సైనిక సిబ్బందిని వెనక్కి తీసుకోవాలని ప్రెసిడెంట్ ముయిజ్జు అధికారికంగా భారతదేశాన్ని కోరారన్నారు. "భారత సైనిక సిబ్బంది మాల్దీవుల్లో ఉండలేరు. ఇది ప్రెసిడెంట్ డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జు పరిపాలన విధానం"అని ఆయన అన్నారు. దళాల ఉపసంహరణపై చర్చలు జరపటానికి మాల్దీవులు, భారత్ ఉన్నత స్థాయి కోర్ గ్రూప్‌ను ఏర్పాటు చేశాయి. ఈ బృందం ఆదివారం ఉదయం మాలేలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయంలో తన మొదటి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి భారత హైకమిషనర్ మును మహావార్ కూడా హాజరయ్యారని సమాచారం. నజీమ్ సమావేశాన్ని ధృవీకరించారు. మార్చి 15 లోపు దళాలను ఉపసంహరించుకోవాలని అభ్యర్థన సమావేశపు అజెండా అని ఆయన అన్నారు. కాగా, మీడియా నివేదికను భారత ప్రభుత్వం వెంటనే ధ్రువీకరించలేదు. దానిపై వ్యాఖ్యానించనూలేదు.

వైద్య కళాశాలల్లో సిబ్బంది కొరత తీవ్రం

(మొదటిపేజీ తరువాయి)

నోటీసులు పంపింది. తక్కువ వైద్య కళాశాలలు కలిగిన రాష్ట్రాలు కూడా అత్యధిక హాజరులేమిని కలిగి ఉండటం గమనార్హం. అపెక్స్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్‌లోని వర్గాలు ఆన్‌లైన్ ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్‌పై నివేదించిన హాజరులో కొరత చాలా ఎక్కువగా ఫ్యాకల్టీ కొరత కారణంగానే ఉన్నదని పేర్కొనటం గమనార్హం. "అధ్యాపకులు హాజరును ఆన్‌లైన్‌లో గుర్తించడం తప్పనిసరి చేయబడింది. 2020 నుంచి నిబంధనలు ఉండగా, గతేడాది నుంచి అమలు చేయడం ప్రారంభమయ్యాయి. కాలేజీల్లో ఫ్యాకల్టీ ఉంటే వారు ఎందుకు హాజరుకారు. కళాశాలలకు అవసరమైన అధ్యాపకులు లేకపోవటం కారణంగానే హాజరు తక్కువగా ఉన్నది"అని ఒక అధికారి తెలిపారు. అయితే, అధ్యాపకుల సంఖ్యలో కొరత వాస్తవంగా ఉంటే.. కళాశాలలు ఈ లోపాన్ని తీర్చడానికి కఠినమైన సమయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని నిపుణులు అంటున్నారు

కౌలాలంపూర్ కలల జోరుకు అనూహ్య కళ్లెం పడింది. పురుషుల డబుల్స్ టైటిల్ వేటలో వరల్డ్ నం.2 సాత్విక్, చిరాగ్‌లకు నిరాశ ఎదురైంది. ఆదివారం జరిగిన ఫైనల్లో వరల్డ్ నం.1 చైనా షట్లర్లు మనోళ్లపై ఉత్కంఠ పోరులో పైచేయి సాధించారు. బిడబ్ల్యూఎఫ్ 1000 టోర్నీలో సాత్విక్, చిరాగ్‌లు రన్నరప్‌తో సరిపెట్టుకున్నారు.

రన్నరప్‌తో సరి!

టైటిల్ పోరులో సాత్విక్ జోడీ ఓటమి | మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్



నవతెలంగాణ-కౌలాలంపూర్

మలేషియా ఓపెన్‌లో భారత డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి టైటిల్ వేటకు ఊహించని ముగింపు ఎదురైంది. ఒత్తిడిలో స్ఫూర్తిదాయక విజయాలు నమోదు చేస్తూ అంతిమ సమరానికి చేరుకున్న భారత బ్యాడ్మింటన్ స్టార్స్.. టైటిల్ పోరులో తడబడ్డారు. ఒత్తిడిని జయించటంలో ప్రత్యర్థిని అందుకోలేకపోయారు. మూడు గేముల పాటు రసవత్తరంగా సాగిన ఫైనల్స్‌లో 21-9, 18-21, 17-21తో మనోళ్లు పరాజయం చెందారు. వరల్డ్ నం.1 జోడీ, చైనా స్టార్స్ లియాంగ్ వీ కెంగ్, వాంగ్ చాంగ్‌లు పురుషుల డబుల్స్ చాంపియన్స్‌గా అవతరించారు. లియాంగ్, చాంగ్ జోడీ చేతిలో సాత్విక్, చిరాగ్‌లకు ఇది నాల్గో పరాజయం. గత ఏడాది కొరియా ఓపెన్ ఫైనల్లో చైనా జోడీని ఓడించిన సాత్విక్, చిరాగ్‌లు మళ్లీ ఆ ప్రదర్శన పునరావృతం చేయలేదు. 2013 ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్స్‌లోనూ సాత్విక్, చిరాగ్‌ల టైటిల్ వేటకు చైనా షట్లర్లే అడ్డునిలిచిన సంగతి తెలిసిందే.

గట్టిగా పోరాడినా..

వరల్డ్ నం.3, వరల్డ్ నం.9 జోడీలపై వరుస గేముల్లోనే విజయం. ఫైనల్స్ వరకు ప్రత్యర్థులకు ఒక్క గేమ్‌ను సైతం కోల్పోలేదు. సెమీఫైనల్లో ఏకంగా ఆరు గేమ్ పాయింట్లు కాచుకుని మరీ గెలుపొందిన అసమాన రికార్డు. దీంతో సహజంగానే టైటిల్ పోరులో తెలుగు తేజం సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీపై అంచనాలు భారీగా పెరిగాయి. కొత్త ఏడాది తొలి సూపర్ సిరీస్ సాధిస్తారనే నమ్మకం రెట్టింపు అయ్యింది. అంచనాలను నిజం చేస్తూ మనోళ్లు ఫైనల్లో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. 21-9తో ఏకపక్షంగా తొలి గేమ్‌ను గెల్చుకున్నారు. చైనా షట్లర్లు ఏ దశలోనూ సాత్విక్, చిరాగ్‌లకు పోటీ ఇవ్వలేకపోయారు. 4-0తో మొదలెట్టిన సాత్విక్, చిరాగ్‌లు విరామ సమయానికి 11-4తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచారు. ద్వితీయార్థంలోనూ మనోళ్ల జోరు తగ్గలేదు. కానీ రెండో గేమ్ భిన్నంగా సాగింది. 1-1, 2-2తో మొదలైన రెండో గేమ్‌లో చైనా జోడీ ముందంజ వేసింది. 8-2తో ఆరంభంలోనే భారీ ఆధిక్యం సాధించారు. 11-6తో విరామ సమయానికి ముందంజ వేశారు. సెకండ్‌హాఫ్‌లో సాత్విక్, చిరాగ్‌లు పుంజుకునే ప్రయత్నం చేసినా.. అవేవీ ఫలించలేదు. చైనా జోడీతో సమవుజ్జీగా నిలువలేదు. 21-18తో రెండో గేమ్ సాధించి.. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లారు. ఇక డిసైడింగ్ గేమ్ అందుకు తగినట్టుగానే సాగింది. అధిపత్యం చేతులు మారుతూ ఆద్యంతం ఉత్కంఠ రేపింది. సాత్విక్, చిరాగ్‌లు ఆరంభంలో మెప్పించారు. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి విరామ సమయానికి 11-8తో ఆధిక్యం సాధించారు. కానీ చైనా షట్లర్లు వేగంగా పుంజుకున్నారు. 12-12తో స్కోరు సమం చేశారు. 14-14 తర్వాత.. సాత్విక్, చిరాగ్‌లు ఒత్తిడిలో పడిపోయారు. 16-14, 18-16తో చైనా జోడీ ఆధిక్యం నిలుపుకుంది. ఆఖర్లో వరుస పాయింట్లతో 21-17తో మూడో గేమ్‌తో పాటు సూపర్ సిరీస్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. 58 నిమిషాల టైటిల్ పోరులో వరల్డ్ నం.2 సాత్విక్, చిరాగ్‌లు అద్భుత ప్రదర్శన చేశారు. కానీ టైటిల్ చేతికందే సమయంలో ఒత్తిడికి లోనై.. రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకున్నారు.

మలేషియా ఓపెన్ మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అన్ సీ యంగ్ విజేతగా నిలిచింది. ఫైనల్లో తైజుయింగ్ (చైనీస్ తైపీ)పై 10-21, 21-10, 21-18తో యంగ్ (దక్షిణ కొరియా) గెలుపొందింది. మెన్స్ సింగిల్స్ ఫైనల్లో చైనా షట్లర్ షి యు కిపై 21-14, 21-13తో డెన్మార్క్ షట్లర్ ఆండర్స్ ఆంటోన్సెన్ వరుస గేముల్లో గెలుపొంది టైటిల్ నెగ్గాడు. మహిళల డబుల్స్ విభాగంలో చైనా షట్లర్లు లి షెంగ్ షు, టాన్ నింగ్ జోడీ..మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో జపాన్ జోడీ యుట, అరిసాలు చాంపియన్లుగా నిలిచారు.

గతంలోనూ ఇలాగే..!

వరల్డ్ నం.1 చైనా జోడీ చేతిలో పరాజయానికి రానున్న టోర్నీల్లో లెక్క సరి చేస్తామని ఆసియా క్రీడల చాంపియన్స్ సాత్విక్, చిరాగ్‌లు అన్నారు. మలేషియా ఓపెన్ ఫైనల్స్ అనంతరం సాత్విక్ మాట్లాడాడు. 'మలేషియా ఓపెన్‌లో మా ఆట పట్ల ఎంతో సంతోషంగా ఉన్నాం. చివర్లో ఒత్తిడిని నియంత్రణలో నిలుపుకోలేదనే చిన్న అసంతృప్తి ఉంది. మూడో గేమ్ చివర్లో ఎదుర్కొన్న ఒత్తిడికి మించి ఒత్తిడిని మ్యాచ్‌లో ఎదుర్కొని ముందుకుసాగాం. కనీసం 4-5 పాయింట్ల ఆధిక్యంలో నిలవాలని అనుకున్నాం. కానీ అనుకున్నట్టు జరుగలేదు. 12-12తో స్కోరు సమమైంది. ఇక్కడే కాదు గతేడాది ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్స్‌లోనూ ఇలాగే జరిగింది. చైనా షట్లర్లు పుంజుకుంటారని అనుకున్నాం కానీ.. మేము ప్రశాంతంగా ఆడలేకపోయాం. ఈ ఓటమి నుంచి నేర్చుకుని.. వారితో రానున్న పోరులో సత్తా చాటుతామని' సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి అన్నాడు.



చితక్కొట్టారు

- దూబె, జైస్వాల్ ధనాధన్
- రెండో టీ20లో భారత్ గెలుపు

2-0తో టీ20 సిరీస్ కైవసం

నవతెలంగాణ-ఇండోర్

కుర్రాళ్లు కొట్టేశారు. యువ బ్యాటర్లు శివం దూబె (63 నాటౌట్, 32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), యశస్వి జైస్వాల్ (68, 34 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు) ధనాధన్ అర్థ సెంచరీలతో చెలరేగారు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఇద్దరూ విధ్వంసక ఇన్నింగ్స్‌లతో కదం తొక్కటంతో అఫ్గనిస్థాన్‌తో రెండో టీ20లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 173 పరుగుల లక్ష్యాన్ని టీమ్ ఇండియా 15.4 ఓవర్లలోనే ఆడుతూ పాడుతూ ఛేదించింది. విరాట్ కోహ్లి (29, 16 బంతుల్లో 5 ఫోర్లు) రాణించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ 20 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. గుల్బాదిన్ నయిబ్ (57, 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), నజీబుల్లా జద్రాన్ (23, 21 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు. ఈ విజయంతో మూడు మ్యాచుల టీ20 సిరీస్ 2-0తో భారత్ వశమైంది. నామమాత్రపు మూడో టీ20 బుధవారం బెంగళూర్‌లో జరుగనుంది.

దంచికొట్టారు : 173 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఊదేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (0) వరుసగా రెండో మ్యాచ్‌లో డకౌట్‌గా నిష్క్రమించినా.. ఛేదనపై ఎటువంటి ప్రభావం పడలేదు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ విశ్వరూపం చూపించాడు. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 27 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. మరో ఎండ్‌లో కోహ్లి ఆకట్టుకున్నాడు. తనదైన శైలిలో బౌండరీలు బాదాడు. నవీన్ ఉల్ హాక్‌కు కోహ్లి వికెట్ కోల్పోయినా.. శివం దూబె రాకతో ఇన్నింగ్స్ వేగం పుంజుకుంది. మహ్మద్ నబి ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లు సంధించిన దూబె.. స్కోరు బోర్డుకు రాకెట్ స్పీడ్ జోడించాడు. ఓ ఎండ్‌లో దూబె, మరో ఎండ్‌లో జైస్వాల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించగా అఫ్గాన్ బౌలర్లు బేజార్ అయ్యారు. శివం దూబె 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 22 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. దూబెకు ఇది వరుసగా రెండో అర్థ సెంచరీ ఇన్నింగ్స్ కావటం విశేషం. జితేశ్ శర్మ (0) నిరాశపరిచినా.. రింకూ సింగ్ (9 నాటౌట్) జతగా శివం దూబె లాంఛనం ముగించాడు. 15.4 ఓవర్లలోనే భారత్ లక్ష్యాన్ని ఊదేసింది.

స్కోరు వివరాలు :

అఫ్గనిస్థాన్ ఇన్నింగ్స్ : 172/10 (గుల్బాదిన్ నయిబ్ 57, నజీబుల్లా 23, అర్షదీప్ సింగ్ 3/32)

భారత్ ఇన్నింగ్స్ : 173/4 (యశస్వి జైస్వాల్ 68, శివం దూబె 63, కోహ్లి 29, కరీం జనత్ 2/3)

18 నుంచి టెస్టు మ్యాచ్ టికెట్లు

- 25 మంది స్కూల్ స్టూడెంట్స్‌కు ఫ్రీ ఎంట్రీ
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు



నవతెలంగాణ-హైదరాబాద్

జనవరి 25 నుంచి ఉప్పల్ స్టేడియంలో జరుగనున్న ప్రతిష్టాత్మక భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు మ్యాచ్ టికెట్లు ఈ నెల 18 నుంచి అభిమానులకు అందుబాటులోకి రానున్నాయి. పేటీఎం ఇన్‌సైడర్ యాప్, వెబ్‌సైట్ నుంచి టెస్టు మ్యాచ్ టికెట్లను కొనుగోలు చేయవచ్చని, ఈ నెల 22న జింఖాన గ్రౌండ్స్‌లో ఆఫ్‌లైన్‌లో సైతం టికెట్లు అందుబాటులో ఉంచుతామని హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ టెస్టు పోరు హైదరాబాద్‌లో జరుగనుంది. టెస్టు మ్యాచ్‌ను వీక్షించేందుకు స్కూల్ స్టూడెండ్స్‌కు ఇప్పటికే ఉచిత ప్రవేశం ప్రకటించిన హెచ్‌సీఏ.. రోజుకు ఐదు వేల చొప్పున 25 మంది స్కూల్ స్టూడెంట్స్‌కు ఉచిత పాసులు అందించనుంది. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల కుటుంబ సభ్యులకు స్టేడియంలో ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. స్కూల్ స్టూడెంట్స్‌తో పాటు సాయుధ దళాల కుటుంబాలకు మ్యాచ్ రోజు ఉచిత భోజనం, తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు జగన్‌మోహన్ రావు తెలిపారు.

టికెట్ల ధరలు ఇలా.. : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉప్పల్ టెస్టు మ్యాచ్ టికెట్ల ధరలను అందరికీ అందుబాటులో ఉండేలా నిర్ణయించారు. కనీసం టికెట్ ధర రూ.200, గరిష్ట టికెట్ ధర రూ.4000గా నిర్ణయించారు. ఇక ఐదు రోజుల పాటు మ్యాచ్‌ను వచ్చే అభిమానుల కోసం హెచ్‌సీఏ ప్రత్యేక ఆఫర్ సైతం ప్రకటించింది. రూ.200 టికెట్‌ను ఐదురోజులకు రూ.600కే అందించనుంది. రూ.4000 (కార్పోరేట్ బాక్స్) టికెట్‌ను ఐదు రోజులకు రూ.16000కు అందించనుంది. ఇతర స్టాండ్స్ టికెట్ల ధరలు రూ.499, రూ.1000, రూ.1250గా ఉన్నాయి.

చెమటోడ్చిన జకోవిచ్

సవాల్ విసిరిన క్రోయేషియా చిన్నోడు

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్




మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : వరల్డ్ నం.1, టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలి రౌండ్లో చెమటోడ్చాడు. క్రోయేషియా కుర్రాడు డినో ప్రిజ్‌మిక్ నాలుగు సెట్ల సమరంలో జకోవిచ్‌కు సవాల్ విసిరాడు. మెన్స్ సింగిల్స్‌లో 6-2, 6-7(5-7), 6-3, 6-4తో జకోవిచ్ తొలి రౌండ్లో చెమటోడ్చి విజయం సాధించాడు. జకోవిచ్ 11 ఏస్‌లు సంధించి, 8 బ్రేక్ పాయింట్లు సాధించాడు. ప్రిజ్‌మిక్ నాలుగు బ్రేక్ పాయింట్లతో ఆకట్టుకున్నాడు. పాయింట్ల పరంగా జకోవిచ్‌కు 139-113తో గట్టి పోటీ ఇచ్చాడు. జకోవిచ్ 24 గేములు గెల్చుకోగా.. ప్రిజ్‌మిక్ 16 గేములు నెగ్గాడు. నాల్గో సీడ్ జాన్ సిన్నర్ 6-4., 7-5, 6-3తో, అమెరికా ఆటగాడు ఫ్రాన్సెస్ టియఫె 6-3, 7-6(9-7), 2-6, 6-3తో విజయం సాధించారు.


మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ అర్యాన సబలెంక వరుస సెట్లలో గెలుపొందింది. 6-0, 6-1తో ఎల్లా సీడెల్ (జర్మనీ)పై అలవోక విజయం సాధించింది. కరోలినా వొజ్నియాకి 6-2, 6-0తో లినెట్టపై పైచేయి సాధించింది. ఎనిమిదో సీడ్ మరియ సక్కారి 6-4, 6-1తో జపాన్ అమ్మాయి నవో హిబినోపై గెలుపొందింది. అన్నీ ఫెర్నాండేజ్ 7-6(7-5), 6-2తో సారా బెజ్లెక్‌పై వరుస సెట్లలో విజయం సాధించింది.


ప్రేక్షకుల తీర్పు..

ఇండస్ట్రీకి ఒక పెద్ద గుణపాఠం

నవచిత్రం









ఎన్నో సవాళ్ళని ఎదుర్కొని సంక్రాంతి బరిలోకి దిగిన 'హను-మాన్ సినిమాది మామూలు విజయం కాదు. అసాధారణ విజయం.. అంతకంటే మించి స్ఫూర్తిదాయక విజయం.. పరిశ్రమకు ఓ పెద్ద గుణపాఠం నేర్పిన విజయం కూడా.. పెద్ద హీరోల సినిమాలతో పోటీ పడుతూ సరైన థియేటర్లు దొరక్క, దొరికిన కొన్ని థియేటర్లలో కూడా కొన్ని చోట్ల సినిమాని ప్రదర్శించకపోయినప్పటికీ సంక్రాంతి బరిలోకి దిగిన 'హను-మాన్' కంటెంట్, విజువల్స్‌తో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మాట్లాడుకునేలా చేసింది. 'గుంటూరు కారం', 'సైంధవ్', 'నా సామిరంగ' .. ఈసారి సంక్రాంతి బరిలోకి దిగాయి. వీటితోపాటు 'హను-మాన్' కూడా అమీతుమీ తేల్చుకునేందుకు పోటీలోకి దిగి, విశేష ప్రేక్షకాదరణతో భారీ విజయాన్ని అందుకుంది.

సంక్రాంతి వంటి క్రేజీ కలెక్షన్ సీజన్‌ని ఏ నిర్మాత కూడా మిస్ చేసుకోడు. పైగా దీన్ని క్యాష్ చేసుకోవడానికి ఎంత రిస్క్ అయినా తీసుకుంటాడు. నిర్మాతలే కాదు హీరోలు సైతం సంక్రాంతి బరికి సై.. అనడంలో ఏమాత్రం వెనుకంజ వేయరు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా నాలుగు సినిమాలు తగ్గేదేలే.. అన్నట్టుగా సంక్రాంతి పోటీలోకి దిగాయి.

'గుంటూరు కారం'తో మహేష్‌బాబు, 'సైంధవ్'తో వెంకటేష్, 'నా సామిరంగ'తో నాగార్జున వంటి బడా హీరోలు ఈసారి రంగంలోకి దిగారు. మూడు బడా హీరోల సినిమాలు బరిలో ఉన్నప్పటికీ 'హను-మాన్' కూడా దీటుగా పోటీకి సై.. అంది.

పెద్ద హీరోల సినిమాలు కావడంతో 'గుంటూరుకారం', 'సైంధవ్', 'నా సామిరంగ' చిత్రాలకు కౌంట్ పరంగానే కాకుండా క్వాలిటీ థియేటర్లు దొరికాయి. వీటితో పోలిస్తే 'హను-మాన్' చిత్రానికి ఈ స్థాయి థియేటర్లు దొరకలేదు. ప్రేక్షకుల ముందుకు రాకముందు ఈ నాలుగు సినిమాల స్టేటస్ ఇది.

ఇక సంక్రాంతి బరికి తెర లేపుతూ ఈనెల 12న మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో హారిక అండ్ హాసిని బ్యానర్‌పై ఎస్.రాధాకృష్ణ నిర్మించిన 'గుంటూరుకారం' ప్రేక్షకుల ముందుకొచ్చింది. 'అతడు', 'ఖలేజా' తర్వాత మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మూడో సినిమా కావడం, విడి విడిగా వీరిద్దరికి మంచి సక్సెస్ ట్రాక్ ఉండటంతో భారీ అంచనాలతో థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులకు నిరాశే మిగిలింది. వన్‌మ్యాన్ షోగా మహేష్‌బాబు మంచి మార్కులు సొంతం చేసుకున్నప్పటికీ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలం బలం ఈ సినిమాకి పనిచేయలేదు. త్రివిక్రమ్ సినిమాల్లో ఉండే మ్యాజిక్ ఏ కోశానా కనిపించకపోవడం ఈ చిత్రానికి బిగ్గెస్ట్ మైనస్‌గా నిలిచి, నిరుత్సాహపరిచింది.

'గుంటూరుకారం' వంటి పెద్ద సినిమాకి పోటీగా తేజా సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబోలో రూపొందిన 'హను-మాన్' సైతం ఇదే రోజు రిలీజ్ అయ్యింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా అందరికీ సుపరిచితుడైన తేజా సజ్జా హీరోగా పలు సినిమాల్లో నటించినప్పటికీ ఓ మంచి హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. అభిరుచిగల దర్శకుడిగా ప్రశాంత్ వర్మ ఇప్పటికే పేరు సొంతం చేసుకున్నారు. మనందరికీ బాగా తెలిసిన హనుమంతుడిని సూపర్‌హీరోగా చూపించాలనే లక్ష్యంతో తీసిన సినిమా ఇది. 1600 విజువల్ ఎఫెక్ట్స్ షాట్స్‌తో బరిలోకి దిగిన ఈ సినిమా కథాపరంగా అక్కడక్కడ ఎత్తుపల్లాలు ఉన్నప్పటికీ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. తేజా సజ్జా హీరో మాత్రమే కానీ అసలుసిసలైన హీరో హనుమంతుడే. అయితే ఆ హనుమంతుడి ధైర్య పరాక్రమాల్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరపై చూపించిన వైనానికి ప్రేక్షకులు ఆహా అంటూ ఫిదా అయిపోయారు. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాదు హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్ భాషల్లోనూ విడుదలై దేశవ్యాప్తంగానే కాదు ఓవర్సీస్‌లోనూ మంచి టాక్‌ని సొంతం చేసుకుంది. రిలీజ్‌కి ముందు వేసిన పెయిడ్ ప్రీమియర్ షోస్‌లోనే ఈ సినిమాకి వచ్చిన పాజిటివ్ టాక్ సినిమాని విజయపథంలోకి తీసుకెళ్ళింది.

> ఈ సినిమా ప్రదర్శన కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని థియేటర్లు అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. పెద్ద హీరోల సినిమాల ఒత్తిడి వల్లో ఇతరత్రా కారణాల వల్లో ఈ సినిమాని కొన్ని థియేటర్లలో ప్రదర్శించలేదు. దీంతో ఈ చిత్రాన్ని పంపిణీ చేసిన మైత్రీ డిస్ట్రిబ్యూషన్ అధినేతలు, చిత్ర నిర్మాత నిరంజన్ రెడ్డి నిర్మాతల మండలిలో ఫిర్యాదు చేశారు. సంక్రాంతి వంటి సీజన్‌లో అగ్రిమెంట్ ఖాతరు చేయకుండా, హనుమాన్ చిత్రానికి భారీ నష్టం వచ్చేలా చేసిన థియేటర్ల యాజమాన్యం తీరుని నిర్మాత మండలి తప్పు బడుతూ తీవ్రంగా ఖండించింది. అంతేకాదు భారీ నష్టాన్ని చవిచూసిన హనుమాన్ చిత్రానికి న్యాయం చేయకపోతే దానికి తగినట్టే చర్యలు తీసుకుంటామని నిర్మాతల మండలి హెచ్చరించింది. ఒకవేళ అగ్రిమెంట్ ప్రకారం థియేటర్లలో హనుమాన్‌ని ప్రదర్శించి ఉంటే కచ్చితంగా ఇంకా భారీ లాభాలు వచ్చేవి. వాటికి అడ్డుకట్ట పడింది.
> అయితే 'హను- మాన్' మేకర్స్ చేసిన తెలివైన పని ఏంటంటే.. సినిమాకి ముందే పెయిడ్ ప్రీమియర్ షోలు వేయడం. ఇలా ప్రదర్శించడం వల్ల మంచి కలెక్షన్లని సొంతం చేసుకున్నారు.

వీటి తర్వాత ఈనెల 13న 'సైంధవ్' రూపంలో వెంకటేష్ బరిలోకి దిగారు. వెంకటేష్ నటించిన 75వ సినిమా కావడం, 'హిట్' సిరీస్‌తో విజయాల్ని అందుకున్న శైలేష్ కొలను దర్శకత్వం వహించడంతో ఈ సినిమాపై కూడా మంచి అంచనాలే ఉన్నాయి. స్పైనల్ మజిల్ అట్రోఫీ వంటి అరుదైన వ్యాధి ఉన్న కూతురిని రక్షించుకోవాలంటే 17 కోట్ల రూపాయలు విలువ చేసే ఇంజెక్షన్‌ని ఇప్పించాలి. దీని కోసం ఓ సాధారణ కుటుంబానికి చెందిన తండ్రి చేసిన పోరాటమే ఈ సినిమా. తండ్రీ కూతుళ్ళ భావోద్వేగ భరిత ప్రయాణం ఇతివృత్తం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా సైతం ప్రేక్షకుల్ని డిసప్పాయింట్ చేసింది. ఎంచుకున్న పాయింట్ సరైందే అయినప్పటికీ దాన్ని ఓ కథగా తెరపై ఎగ్జిక్యూట్ చేసే విషయంలో దర్శకుడు శైలేష్ పనితీరు ప్రేక్షకుల్ని మెప్పించలేకపోయింది.

దీని తర్వాత 'నా సామిరంగ' అంటూ నాగార్జున ప్రేక్షకుల ముందుకొచ్చారు. స్నేహం, ప్రేమ ప్రధానాంశాలుగా ఓ మలయాళ చిత్రానికి రీమేక్‌గా వచ్చిన ఈ సినిమా సైతం ప్రేక్షకుల నిరాదరణకు గురైంది.

పెద్ద హీరోలు.. పైగా సంక్రాంతి సీజన్ కావడంతో సదరు సినిమాలకు భారీ కలెక్షన్లు రావడం పక్కా. అయితే ఒకేసారి ఇన్ని సినిమాలు రావడం వల్ల కూర్చున్న కొమ్మని నరుక్కున్నట్టు ఏ నిర్మాతకూ సరైన కలెక్షన్లు రావు. ఇది కచ్చితంగా నిర్మాతల స్వయంకృత అపరాధమే. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మారుతున్న కాలం కంటే వేగంగా మారుతున్న ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు సినిమాలు తీయకపోతే సినిమాలకు మనుగడ ఉండదు అని 'హను-మాన్' విజయం మరోసారి రుజువు చేసింది. ఇకనైనా కాంబినేషన్లు కాకుండా సత్తా ఉన్న కంటెంట్ కథలు, ఊహకి అందని మెస్మరైజ్ చేసే విజువల్స్‌తో ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేయాలి. అలా చేయకుండా మితి మీరిన విశ్వాసంతో మూసధోరణిలోనే ఎంత పెద్ద హీరోలతో సినిమాలు చేసినప్పటికీ 'హను-మాన్'లాంటి సినిమా ముందు ఓడిపోవడం ఖాయం.

- రెడ్డి హనుమంతరావు

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.